24-9Pg1exHMNWJQEBPRCKLT.qxdO/P:24-9Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:36 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

24-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 237 పేజీలు: 12 వెల: 6.50


## మిస్ ఇండియా-యూనివర్స్‌గా రియా సింఘా

జైపూర్‌లో జరిగిన పోటీల్లో జయకేతనం

2లో





# సమష్టి శక్తిలోనే మానవాళి విజయం

### ఐరాస 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'సదస్సులో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్23:** మానవాళి విజయం యుద్ధభూమిలో లేదు... సమిష్టి శక్తిలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ శాంతి,అభివృద్ధికిగాను, అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమన్నారు. న్యూయార్క్‌లని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'ను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు.ప్రపంచ భవిష్యత్తు గురించి అంతర్జాతీయ సమాజం చర్చిస్తున్న వేళ... మానవ కేంద్రీకృత విధానాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో తన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మొత్తం ప్రపంచంతో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే మానవ సంక్షేమం,ఆహారం,ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారు. భారత దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చినట్లు తెలిపారు. తద్వారా సుస్థిరాభివృద్ధి విజయం సాధిం చవచ్చని నిరూపించామన్నారు. ఈ విజయ అనుభవాలను గ్లోబల్ సౌత్‌తో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

## త్వరలోనే నామినేటేడ్ పదవులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళికి మహిళలకు ఇంటింటికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.స్త్రీలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తామన్నారు.ఆడబిడ్డ భరణం కార్యక్రమాన్ని వెంటనే అమలులోకి తెస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే బలమని, వారి త్యాగాలను మర్చిపోలేమని అన్నారు.త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేపడతామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు,గ్రామస్దాయి పార్టీ నేతలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని నేతలకు సూచించారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేయనున్నట్లు వెల్లండించారు.గత ప్రభుత్వం తిరుమల లడ్డూప్రసాదంతో జంతు కొవ్వు

>>2

### విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టులో

## ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

ఎ-2గా పిఎస్ఆర్, ఎ-3గా క్రాంతి రాణా, ఎ-4గా విశాల్ గున్నీలు

ఎ-4, ఎ-5లుగా ఎసిపి హనుమంత రావు, సిఐ ముత్యాల సత్యన్నారాయణ



కుక్కల విద్యాసాగర్, పిఎస్ఆర్, క్రాంతిరాణా, విశాల్ గున్నీ(ఫైల్)

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** కాదంబరి జత్వానీ కేసులోఎట్టకేలకు తీగ లాగితే డొంక కదిలింది.ముంబయి సినీ నటి జత్వానీని వేధించి,ఆమె ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును 'పెద్ద తలకాయల' హుకుంతో ఉపసంహరించుకునేలా చేసిన ఐపిఎస్ అధికారులలో తొలుత 2వ నింది

>>2

# మైనార్టీ పథకాలకు కొత్తరూపు

### ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజంలకు రూ. 5 వేలు గౌరవ వేతనం

### కడప హజ్ హౌస్, గుంటూరులో క్రైస్తవభవనం, నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు

### సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పనథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని వీటి కోసం పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని సీఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లు కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీకానాలు, ఒతర నిర్మాణాలు పూర్తి చేయ్యాలని సీఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పున సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.24 కోట్లు మంజూరి చేసి అందులో రూ.15కోట్లు ఖర్చుచేసిందని 80 శాతం నిర్మానం పూర్తి అయ్యిందని అధికారులు తెలిపారు. ఈ హజ్ హౌస్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్‌భవన్‌కు నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగా ఆ పనులు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్‌ను రీస్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇకపోతే వక్ఫ్ బోర్డు ల్యాండ్ అభివృద్ధికి అధికారులు ప్రతిపాదించగా సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్‌బోర్డు ల్యాండ్స్‌ను అభివృద్ధి చేయాలని అందులో ఆవర్గానికి చెందిన వారే భాగస్వాములుగా

>>2

### అమరావతిలో అంతర్జాతీయ

## న్యాయ కళాశాల

100 ఎకరాల్లో ఏర్పాటు: సిఎం చంద్రబాబు

2లో

### శివారెడ్డి హత్య కేసు

## ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం


2లో





MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and Conditions apply. Terms & Conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offer valid on select variants and in select states only. Accessories and features shown may not be part of the standard fitment. For more details contact your nearest ARENA dealership. Offers/ Savings shown above may change without prior notice. Images used are for illustration purposes only. Appearance of black glass shade on glass is due to lighting effect. *Ex- showroom price of standard L variant with waltz Edition Kit. ***Mileage is as per the test result of Rule 115 of CMVR, 1989.



సోమవారం న్యూయార్క్‌లో ఇంజనీరింగ్ సిఇఒల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ

## విద్యాసాగర్ రిమాండ్ రిపోర్ట్‌లో ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

>> తునిగా పిఎస్ఆర్ ఆంజనేయులు, 3వ నిందితునిగా క్రాంతి రాణా తాతా, 4వ నిందితునిగా వెస్ట్ జోన్ ఏసిపి హనుమంతరావు, 5వ నిందితునిగా అప్పటి ఇబ్రహీంపట్నం మాజీ సిఐ ముత్యాల సత్యన్నారాయణ, 6వ నిందితునిగా మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలను చేరుస్తూ పోలీసులు సోమవారం విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసిన రిమాండు రిపోర్టులో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కుక్కల విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో అరెస్ట్ చేసి అతనిని ఆదివారం న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా వచ్చే నెల 4 వరకు రిమాండును విధించారు. అతనిని విజయవాడకు తీసుకురాగనే ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలను నిర్వహింపచేసారు. అనంతరం 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇంటి వద్ద హాజరుపర్చారు. విద్యాసాగర్‌తో అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణా తాతా, పిఎస్ఆర్ ఆంజనేయులు, మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలు కుమ్మక్కయ్యారని, దానిలో భాగంగానే జత్వానీని అక్రమంగా అరెస్ట్ చేసారని, కుట్రలో భాగంగా జత్వానీపై తప్పుడు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడానికి ముందే విమానం టిక్కెట్లు ముంబాయికి రిజర్వ్ చేశారని, దీని ప్రకారం ముందస్తు ప్రణాళిక ప్రకారమే నటి కాదంబరిపై కేసు నమోదు చేసినట్లు స్పష్టమవుతోందని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. అనంతరం ఫిబ్రవరి 3న జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారని కూడ అందులో పేర్కొన్నారు. కీలక నిందితుడైన విద్యాసాగర్ నకిలీ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించాడని, దానిపై జత్వానీ సంతకం లేదని, ఆమెకు తెలియకుండానే ఆమె బ్యాగులో డాక్యుమెంట్లను ఉంచారని, దీనితో ఆమెపై అక్రమంగా కేసు బనాయించారని స్పష్టమవుతోందని పేర్కొన్నట్లు తెలియవచ్చింది. ఏది ఏమైనప్పటికి ఈ కేసులో మరి కొంత మంది పోలీసు అధికారులు కూడ సదరు ఐపిఎస్ అధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించి ఇందులో ఇరుకున్నట్లు తెలియవస్తోంది. ఇక తదుపరి తమ వంతేనేమోనని ఆందోళనలో ఒక ఎస్ఐతో పాటు జత్వానీపై విచారణలో ఆమెపై దాడికి పాల్పడ్డ మరో మహిళా ఎస్ఐ కూడ ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం. మరి కొద్ది రోజులలో ఇప్పటికే రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఐపిఎస్ అధికారులందరిపై ఏ విధంగా అరెస్ట్‌కు పావులు కదపాలా అనే విషయంపై సీనియర్ పోలీసు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇక తదుపరి ఆ ముగ్గురు ఐపిఎస్ అధికారుల అరెస్టేనా అని వీరి ఆదేశాల మేరకు వీరికి సహకరించిన పోలీసుల లోనే చర్యలు నడుస్తున్నట్లు సమాచారం.

# శివారెడ్డి హత్య కేసు: ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం

**శిక్షపడిన వారిలో ఐదుగురు స్వయాన అన్నదమ్ములు.. అందరూ రౌడీషీటర్లు..**

**అందులో సాకే బాలకృష్ణ, సాకే రమేష్ గతంలో 4 హత్య కేసులు, నాలుగు మానభంగం, బాంబుల కేసులలో నిందితులు, సాకే అశోక్ ఫోక్సో కేసులో నిందితుడు**

**ప్రాసిక్యూషన్ తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి**

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులోని ముద్దాయిలు తెలుగుదేశం పార్టీ వారు కావడం వలన జిల్లాలో ఈ కేసుకు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, అనంతపురం రూరల్ మండలం కంబదూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి (హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్ర ఇంకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం చేస్తూ, వార్డు మెంబర్‌గా గెలిచి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నాడు. శివారెడ్డి హత్య జరగకముందు 5 నెలల క్రితం అనగా 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలాయ్ (సావిసోన్) త్రొక్కుతున్నారు. అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా, బాలకృష్ణ అతని, తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డితో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలైనాయి. ఆ గలాటా సందర్భంలో బాలకృష్ణ పంచ ఊడిపోయింది. డ్రాయర్ లేని క ఆరణంగా అతనికి గ్రామంలో అవమానం జరిగింది. ఆ తర్వాత ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. తదనంతరం ఇరు వర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున తనకు జరిగిన అవమానాన్ని మనసులో పెట్టుకుని, కక్ష పెంచుకుని, శివారెడ్డిని చంపుతానని బాలకృష్ణ ప్రచారం చేసుకుంటూ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. 30-03-2018 తేది సాయంత్రం 5:30 గంటల సమయంలో శివారెడ్డి అనతి క ఉమారుడు భాను ప్రకాష్‌రెడ్డి వారి పొలంలో గడ్డి కోసుకొని దానిని మోటారు సైకిల్‌పై వేసుకొని, భాను ప్రకాష్‌రెడ్డి మోటారు సైకిల్ నడుపుతుండగా శజవారెడ్డి మ ద్యలో గడ్డి మోపు వేసుకొని ఇంటికి పోతుండగా, దారిలో అంకె భృముడు పొలం వద్ద బోయ సాకే బాలకృష్ణ అతని చిన్నతమ్ముడు విక్రం ఎదురుగా మోటారు సైకిల్‌లో వచ్చి ఆపగా, భాను ప్రకాష్‌రెడ్డి ఆపకుండా ముందుకు పోతుండగా, బాలకృష్ణ తమ్ముళ్లు రమేష్, అశోక్, సూర్యనారాయణ అను వారు మరొక మోటారు సైకిల్‌పై వచ్చి భాను ప్రకాష్‌రెడ్డి మోటార్ సైకిల్‌ను గుద్దినారు. అప్పుడు భాను ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి కింద పడగా, బాలకృష్ణ, విక్రం, సూర్యనారాయణలు తమ వద్ద ఉన్న వేట కొడవళ్లు తీసుకొని విచక్షణా రహితంగా నరికినారు. మా నాన్నను చంపొద్దని భాను ప్రకాష్‌రెడ్డి వేడుకొనగా, అతనిని కూడా చంపేందుకు బాలకృష్ణ తమ్ముళ్లు బోయ సాకే భాస్కర్, సాకే విజయ్, బాలకృష్ణ కొడుకు సాకే హరిలు వేట కొడవళ్లతో వెంటపడినారు. భాను ప్రకాష్‌రెడ్డి అరుపులు విని పక్క పొలంలో ఉన్న, భాను ప్రకాష్ చిన్నాన్న నరసింహారెడ్డి, నాగిరెడ్డి, సతీష్‌రెడ్డిలు అక్కడికి రాగానే సదరు వ్యక్తులు కేకలు వేసుకుంటూ మిమ్మల్ని కూడా చంపుతాం నా కొడకల్లారా అని అరుచుకుంటూ వేట కొడవళ్లతోపాటు మూడు మోటార్ సైకిళ్లలో పారిపోయినారు. శివారెడ్డి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే చనిపోయాడు. భానుప్రకాష్ రెడ్డి ఇటుకలపల్లి పోలీస్‌స్టేసన్‌లో ఫజర్యాదు చేయగా, అది క్రైం నెంబర్ 26/2018గా ఐపిఎస్ సెక్షన్ 147, 148, 307, 302 ఆర్/డబ్ల్యూ, 149గా నమోదైంది. ఆ తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి, చంపిన వారిపైన, వారికి ఆర్థికంగా సహాయం చేసి, ఆశ్రయం కల్పించిన వారిపైన మొత్తం 12 మందిపై ఐపిసి సెక్షన్ 147, 148, 120(బి), 307, 302, 109 ఆర్/డబ్ల్యూ, 149, ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ 25(1బి) (స్మాల్ బి) కింద చార్జ్ షీటు దాఖలు చేసినారు. అందులో సాకే విక్రం, సాకే హరిలు మైనర్లు కావడం వల్ల వారిపై జువైనల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన 10 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజ యేకుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9, బోయ సాకే ఓబులమ్మ/ఎ10, బుక్కే ప్రభాకర్‌నాయక్/ఎ11, బొగ్గు ప్రసాద్/ఎ12 అను వారిపై అనంతపురం జిల్లా సెషన్స్ కోర్టులో ఎస్‌సి, 74/2022గా కేసు నమోదై, ప్రాసిక్యూషన్ తరుపున 12 మంది సాక్షులను విచారించగా, పై వారిలో 7 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్ కుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9 అను వారిపై నేరు రుజువు కావడంతో వారికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శజక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి 10వేలు రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు.


సోమవారం ఢిల్లీ సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న అతిశీ

## పక్కన ఖాళీ కుర్చీతో.. సిఎంగా బాధ్యతలు చేపట్టిన అతిశీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఢిల్లీ నూతన సిఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చుని బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఆప్ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆతిశీ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావిస్తూ రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సిఎం అదిశీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు. ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్‌దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్‌కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనాబాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరిం చారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి సిఎంవోకు వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని ఏపి సిఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన న్యాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచి ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రి వర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటు పైనా సిఎం సమీక్ష నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా 100 ఎకరాల్లో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియను ఏ మాత్రం ఆలస్యం కాకుండా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. అంతకు ముందు మైనార్టీ సంక్షేమ శాఖపై ఎపీ సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వవస్థీకరణపై చర్చించారు. కడప హాజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్‌ను పూర్తి ఏయాలని అధికారులను సిఎం ఆదేశించారు. నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

# వరదబాధితులకు పరిహారం పెంపు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సంభవించిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన వారికి రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ(ఎస్‌డీఆర్ఎఫ్) నిర్దేశించిన మొత్తం కంటే ఆర్థిక సాయాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన మొత్తం కంటే అదనంగా ఆర్థిక సాయం అందించేందుకు వీలుగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను మార్చుతూ రెవెన్యూశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ నెల 17న సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనకు అనుగుణంగా వరద ముంపు బాధితులకు సాయం చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా ఈ ఉత్తర్వులు జారీ చేసారు. 179 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఇళ్ళు పూర్తిగా నీట మునిగిన బాధితులకు ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన రూ.11వేలకు బదులుగా రూ.25వేలు ఇర్థిక సామం చేయనున్నారు.

మొదటి ఫ్లోర్‌లో ఉన్న ముంపు బాధితులకు రూ.10వేలు, వరదలకు ధ్వంసమైన దుకాణాలకు రూ.25వేలు, వ్యవసాయ పంటలకు హెకార్టుకు రూ.25వేలు చొప్పున ఆర్థిక సాయం చేయనున్నారు. వరదలు, వర్షాలు కారణంగా ఇళ్ళు ధ్వంసమైన వారికి కుడా గృహనిర్మాణ పథకాల కింద ఇంటిని నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# మైనారిటీ పథకాలకు కొత్తరూపు

>> ఉండేలా చూడాలని అన్నారు. వక్ఫ్ బోర్డుకు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి పలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు మత కార్యక్రమాల్లో అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం సూచించారు. ఇమామ్‌లకు మౌజంలకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10వేలు, 5 వేలు ఆర్థిక సాయం హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.1లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారు. క్రిస్టియన్లకు స్మశాన వాటికలు కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు చెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే నామినేటెడ్ పదవులు: సిఎం చంద్రబాబు

>> వినియోగించారు. ప్రజల మనో భావాలు దెబ్బతీసిందని, దోషులను వదలిపెట్టమని హెచ్చరించారు. గత ప్రభత్వం తప్పుతు సరిదిద్దుతూ వ్యవస్థలు చక్కబెడుతున్నట్లు చంద్రబాబు చెప్పా రు. ప్రజల సెంటిమెంట్‌తోను ఆడుకునే స్థాయికి వైకాంగ్రెస్ పార్టీ దిగజారింది. నేరం చేయడం, తప్పించుకోవడానికి ఎదురుదాడి చేయడం వారికి అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్దా లను పదేపదే చెప్పి ప్రజలను మోస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాం, తిరుమల గోవింద నామస్మరణే వినపడాలన్నారు. తిరుమల ఏ నినాదాలు వినపడకూడదని ఆదేశించామన్నారే. 2029 నాటికి తెలుగుదేశం పార్టీను తిరుగలేని శక్తిగా మారుస్తాం అన్నారు. నామినేటేడ్ పోస్టుల భర్తీ కసరత్తు చేస్తున్నాం, పార్టీ కోసం కష్టపడిన వారికి నామిననేటేడ్ పదవులు, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం, కార్యకర్తలకు ప్రమదా బీమాను రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచామ న్నారు. కార్యకర్తలు స్వతహగా ఎదిగేలా వారికి ఎంపవర్ మెంట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమం తరువాత సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నీచ రాజకీయాలను గమనించి ప్రజలు అసహ్యపడుతన్నారన్నారు.

## మిస్ ఇండియా యూనివర్స్‌గా రియాసింఘా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఈ యేడాది మిస్ యూనివర్స్ ఇండియా 2024 కిరీటాన్ని గుజరాత్‌కి చెందిన రియా సింఘా దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో రియా సింఘా విజయకేతనం ఎగురవేశారు. ఫైనల్లో మొత్తం 51 మందితో పోటీ పడి ఈ కిరీటాన్ని సొంతం చేసుకుంది రియా. 2015లో మిస్ యూనివర్స్ ఇండియాగా కిరీటాన్ని దక్కించుకున్న ఊర్వశి రౌతేలా ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా వ్యవహరించడం విశేషం. ఊర్వశి చేతుల మీదుగానే 'తాజ్‌మహల్ కిరీటం' పొందింది రియా.

# నిబంధనల మేరకే బదలీలు: డి.సిఎం పవన్



**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బదిలీలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు తన పేషీ అధికారులతో సమీక్షించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షలో పంచాయితీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్స్, జిల్లా పంచాయితీ అధికారులు, జడ్పి సిఈఓ, డీఎల్‌డీఓ బదిలీల ప్రక్రియలో మాతృశాఖలో ఉన్న అధికారులకు పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు, నిబంధనలు పాటించడంతో ఇప్పటి వరకూ ప్రాధాన్యత లేని స్థానాల్లో ఉన్నవారికి ఇప్పుడు సరైన పోస్టింగ్ లభించినట్లు పవన్ తెలిపారు. దీనికోసం పారదర్శకంగా కసరత్తు చేసిన ఉన్నతాధికారులను ఆయన అభినందించారు. అదే విధంగా బదిలీల ప్రక్రియపై వచ్చిన ,కథనాలను., వాటిపై స్పందనను అధికారులు డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకువచ్చారు. అయితే వీటిని సమగ్రంగానే అధ్యయనం చేయాలన్నారు. నిబంధనలను అతిక్రమించి బదిలీలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి అంవాన్ని సీరియస్ తీసుకోవాలన్నారు. పొరపాట్లుకు అవకాశాలుండకూడదన్నారు. ఒక నిబంధనను నిర్దేశించిన తరువాత ఆ పరిధి దాటకూడదన్నారు. దీని వలన మన నిబద్దతను అనుమానించే పరిస్థితులు వస్తాయన్నారు. సమాచారం పబ్లిక్‌లోకి వెళ్ళేటప్పుడు కచ్చితంగా ఉండాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.39
మృగశిర రా.9.53
వర్జ్యం : లేదు
దు.ఉ.8.30-9.18,
(2) రా.11.01-11.49
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం** :రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**వృషభం** : ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి కీలక సమాచారం.

**మిథునం:** ఇతరుల విషయంలో జోక్యం తగదు. విద్యార్థులు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం** : కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరంచేస్తారు.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి పట్టింది బంగారంగా వుంటుంది.

**కన్య** : కాంట్రాక్టులు పొందుతారు. సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. సంతానం నూతన ప్రయత్నాలు పొందుతారు.

**తుల** : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధికమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధన లాభం పొందుతారు.

**మకరం:** చిరకాల సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం.

**కుంభం:** సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మీనం** : శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 766803
2nd Prize Rs.7000/- 53994
3rd Prize Rs.3500/-
25063 29218 55910 62800 68531
77559 79630 92092 94345 96365
4th Prize Rs.200/-
1105 1496 3007 3022 4563
5851 5980 7218 9304 9508
5th Prize Rs.100/-
0520 1634 1899 3525 3821
4611 4969 5008 7405 8707
6th Prize Rs.50/-
0023 2021 3247 4436 6429 8350
0065 2402 3291 4756 6611 8398
0558 2408 3298 4838 6764 8480
0650 2455 3337 4979 6852 8494
0683 2456 3340 5013 6875 8608
0738 2697 3443 5062 6888 8709
0852 2723 3531 5207 7019 8851
0998 2761 3640 5278 7068 8917
1030 2902 3683 5534 7133 9013
1101 2984 3763 5542 7530 9252
1103 3075 3886 5569 7587 9296
1253 3102 4027 5623 7748 9441
1342 3147 4151 5746 7928 9617
1369 3165 4191 5897 8016 9893
1423 3174 4271 6008 8098 9999
1884 3224 4278 6369 8257
1987 3240 4323 6385 8295

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 107020
2nd Prize Rs.7000/- 41344
3rd Prize Rs.3500/-
19129 20917 21274 35680 44480
47975 70018 71489 81641 87813
4th Prize Rs.200/-
1182 2657 2935 3772 3980
4380 6172 7076 7819 8913
5th Prize Rs.100/-
2617 3225 3429 6354 6359
7173 7182 7766 9880 9893
6th Prize Rs.50/-
0067 1175 3090 5135 6933 8792
0139 1220 3149 5224 7154 8806
0241 1241 3177 5309 7257 8863
0286 1595 3334 5326 7279 8993
0297 1670 3370 5568 7357 9032
0394 1893 3382 5730 7392 9171
0401 1901 3474 5738 7572 9260
0426 1913 3685 5910 7577 9303
0651 2086 3775 5963 7651 9446
0653 2102 4026 5999 7679 9579
0660 2121 4040 6041 7761 9720
0700 2357 4125 6171 7964 9917
0784 2664 4519 6259 8192 9924
0820 2665 4542 6374 8347 9945
0923 2694 4571 6718 8351 9961
1062 2776 4636 6743 8515
1131 2969 4942 6809 8595

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 532324
2nd Prize Rs.7000/- 89464
3rd Prize Rs.3500/-
02254 12438 31018 37407 49402
53128 74895 81913 82738 90180
4th Prize Rs.200/-
4023 4115 4469 5287 5308
5533 6817 8028 8559 9081
5th Prize Rs.100/-
1641 1850 2231 2860 2893
3234 4754 6142 9257 9793
6th Prize Rs.50/-
0114 1743 3353 4771 6475 8590
0185 1780 3389 4783 6501 8599
0188 1864 3748 4966 6663 8666
0256 2240 3753 5063 7007 8711
0527 2350 3901 5122 7151 8833
0625 2524 4014 5289 7216 8950
0863 2586 4070 5344 7248 9009
0888 2596 4278 5345 7382 9243
1032 2815 4294 5388 7441 9369
1074 2823 4319 5484 7476 9624
1090 2931 4388 5601 7570 9700
1092 2967 4496 5627 7863 9701
1295 2992 4612 5952 7949 9818
1324 3079 4685 5992 8043 9894
1369 3203 4713 6076 8106 9935
1551 3288 4736 6139 8385
1645 3345 4742 6389 8413

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 977976
2nd Prize Rs.7000/- 76531
3rd Prize Rs.3500/-
10723 17225 19250 24281 33295
36868 51048 57032 79682 90369
4th Prize Rs.200/-
0536 1956 3099 3188 3825
6518 7080 8118 8503 9620
5th Prize Rs.100/-
0847 2133 2283 2664 4712
6965 8213 9230 9480 9775
6th Prize Rs.50/-
0073 1639 4088 5300 7161 8509
0145 1652 4151 5394 7186 8516
0215 1665 4159 5472 7188 8771
0225 2244 4414 5656 7243 8920
0525 2358 4567 5708 7344 8929
0570 2457 4637 5746 7383 9103
0640 2528 4641 5973 7389 9125
0642 2684 4642 6235 7414 9160
0678 2763 4740 6414 7535 9328
0700 2890 4848 6444 7599 9409
0707 3092 4861 6491 7619 9428
1033 3123 4897 6546 7893 9445
1036 3294 4965 6867 8019 9584
1074 3303 5121 6885 8155 9861
1232 3660 5162 6947 8223 9888
1402 3726 5203 7117 8301
1472 3928 5281 7157 8333

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 559109
2nd Prize Rs.7000/- 59674
3rd Prize Rs.3500/-
00186 02195 03216 05376 26171
48591 51909 68241 75812 78337
4th Prize Rs.200/-
0021 0245 1067 1113 1212
1312 3037 3419 6977 9488
5th Prize Rs.100/-
0484 1210 1233 3042 3409
3814 4456 4572 4966 5939
6th Prize Rs.50/-
0034 2172 4205 5708 7060 8921
0067 2476 4212 5746 7106 9051
0124 2668 4615 5796 7131 9182
0318 2722 4653 5850 7233 9220
0428 2778 4759 5903 7250 9337
0802 2821 4791 5904 7496 9340
0811 2856 4808 5921 7682 9342
0841 2917 4906 6072 7772 9440
1158 3141 4908 6122 7842 9464
1444 3172 4982 6187 7871 9603
1616 3254 5128 6331 7899 9605
1640 3353 5146 6372 8054 9642
1752 3410 5219 6380 8078 9655
1768 3521 5318 6544 8514 9938
1914 3740 5488 6922 8672 9953
1963 3852 5632 7007 8675
1993 3999 5706 7038 8807

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 369340
2nd Prize Rs.7000/- 47825
3rd Prize Rs.3500/-
03921 24787 32509 46069 69673
78620 91438 92203 92916 96669
4th Prize Rs.200/-
0976 3113 4500 4670 5236
6346 7088 7797 7863 8381
5th Prize Rs.100/-
0427 1270 1346 1394 1983
6206 6619 7116 7446 9172
6th Prize Rs.50/-
0112 1478 2860 5190 6833 8355
0168 1570 3070 5199 6891 8369
0252 1643 3079 5313 6898 8478
0349 1722 3296 5477 7049 8652
0413 1761 3378 5694 7068 8880
0525 1774 3794 5698 7330 9063
0613 1841 3858 5855 7365 9138
0620 1891 3887 5868 7376 9308
0751 2198 3971 5932 7462 9342
0904 2265 4283 5995 7562 9486
0912 2279 4350 6005 7641 9708
0973 2317 4449 6415 7838 9887
1064 2359 4451 6418 7901 9916
1069 2535 4453 6474 7955 9958
1088 2622 4811 6482 8091 9982
1205 2724 4970 6590 8145
1396 2791 5007 6782 8302

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 432724
2nd Prize Rs.7000/- 07141
3rd Prize Rs.3500/-
11511 19341 22257 27260 31312
31670 37551 55525 70114 80040
4th Prize Rs.200/-
0011 0098 0629 0660 4044
4767 7130 7876 8182 8830
5th Prize Rs.100/-
2009 2644 4461 4745 5019
5641 5906 6714 8892 9295
6th Prize Rs.50/-
0001 2294 3989 5456 6734 8545
0227 2410 4173 5627 6958 8608
0272 2477 4177 5682 6970 8724
0548 2538 4268 5698 7096 8776
0611 2619 4321 5717 7135 9034
0667 2810 4528 5720 7182 9071
0838 2834 4534 5745 7320 9196
0898 2876 4596 5773 7344 9288
1000 2901 4626 5842 7544 9384
1010 3098 4662 5845 7553 9544
1110 3275 4712 5875 7731 9549
1504 3312 4758 5929 7765 9616
1515 3425 4769 6093 7844 9631
2012 3488 4946 6144 7942 9912
2015 3576 4955 6320 8097 9946
2034 3860 5240 6396 8112
2132 3952 5348 6598 8218

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 146350
2nd Prize Rs.7000/- 99887
3rd Prize Rs.3500/-
06590 08618 09046 09694 16853
28597 56134 66102 86412 92091
4th Prize Rs.200/-
0053 0237 1406 1473 1885
3072 3434 3759 5389 7266
5th Prize Rs.100/-
2017 2499 3040 5022 5196
5418 7624 8984 9607 9777
6th Prize Rs.50/-
0010 1198 2779 4837 6423 8526
0127 1274 3214 5360 6524 8640
0409 1307 3303 5361 6536 8655
0485 1318 3456 5531 6617 8704
0519 1333 3473 5554 6629 8721
0593 1804 3729 5589 6676 8763
0603 1852 3774 5649 6976 8782
0628 1856 3907 5760 7091 8862
0700 1879 4036 5872 7527 9108
0735 1928 4150 5895 7567 9192
0797 1970 4244 6020 7657 9499
0869 1993 4329 6048 7767 9518
0895 2015 4359 6054 8058 9781
0990 2065 4497 6115 8112 9812
1103 2275 4543 6163 8280 9913
1107 2283 4682 6283 8296
1191 2568 4702 6284 8470

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 382268
2nd Prize Rs.7000/- 13336
3rd Prize Rs.3500/-
05119 06084 09155 10209 31146
39737 79615 88663 92868 97824
4th Prize Rs.200/-
0315 1238 1985 2216 3190
3194 3241 5929 6155 7965
5th Prize Rs.100/-
2427 2880 3349 3432 3873
5232 7391 9181 9715 9920
6th Prize Rs.50/-
0069 2191 3943 5334 7622 8980
0070 2232 4043 5436 7632 9177
0109 2260 4189 5588 7734 9204
0771 2346 4215 5715 7737 9327
0797 2444 4577 5791 7749 9389
1247 2535 4686 5874 7908 9390
1253 2548 4740 6067 7956 9435
1304 2677 4833 6125 8065 9521
1374 2767 5018 6188 8161 9577
1377 2822 5026 6357 8168 9595
1486 2826 5109 6590 8255 9728
1770 2839 5152 6658 8271 9769
1793 2997 5280 6708 8426 9782
1980 3213 5283 6830 8501 9840
2010 3361 5296 7115 8591 9934
2155 3466 5311 7130 8681
2165 3767 5315 7591 8786

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 757246
2nd Prize Rs.7000/- 38637
3rd Prize Rs.3500/-
00570 03548 12721 15514 25260
35680 59338 62130 64747 94768
4th Prize Rs.200/-
0339 1189 1230 1913 3247
5182 8264 8364 8425 9894
5th Prize Rs.100/-
0756 0803 1122 2677 4322
5878 5993 6903 7973 9462
6th Prize Rs.50/-
0058 1765 3337 4895 6643 8419
0129 2169 3400 4897 6649 8667
0280 2266 3505 5392 6928 8679
0285 2347 3529 5405 6942 8725
0437 2381 3722 5496 6945 8765
0529 2389 3774 5544 7355 8805
0585 2606 3868 5652 7403 8853
0611 2627 4171 5694 7569 8878
0613 2688 4245 5748 7643 8973
0644 2821 4264 5799 7957 9344
0676 2842 4458 5948 7989 9383
0816 2889 4484 5983 8036 9495
0917 2908 4528 6077 8122 9517
1066 2992 4538 6152 8167 9702
1126 3037 4607 6239 8236 9880
1198 3114 4751 6319 8274
1578 3237 4894 6501 8370

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 347955
2nd Prize Rs.7000/- 69242
3rd Prize Rs.3500/-
14568 25468 36502 47130 47542
69780 69939 71806 82804 93595
4th Prize Rs.200/-
0385 1351 2951 3544 3560
5709 6349 7310 9045 9558
5th Prize Rs.100/-
0018 0134 3938 4110 6348
8221 8371 8444 8529 8682
6th Prize Rs.50/-
0037 1826 3371 4940 6822 8125
0251 1930 3546 5097 6966 8183
0301 2081 3576 5226 7036 8201
0302 2119 3717 5286 7079 8414
0496 2350 3919 5292 7237 8507
0590 2416 4087 5390 7272 8535
0877 2459 4111 5403 7388 8595
1001 2497 4150 5666 7406 9147
1150 2521 4305 5790 7662 9231
1280 2604 4328 6009 7692 9347
1420 2620 4335 6038 7693 9465
1448 2641 4375 6226 7825 9538
1470 2867 4449 6293 7906 9641
1502 3025 4509 6333 8013 9657
1525 3125 4544 6357 8014 9826
1644 3315 4691 6658 8019
1710 3341 4700 6774 8116

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 824744
2nd Prize Rs.7000/- 68574
3rd Prize Rs.3500/-
13271 13600 24135 35288 35943
46555 57446 79224 81530 92451
4th Prize Rs.200/-
2535 2990 3253 3778 4036
5930 5997 7436 8079 8559
5th Prize Rs.100/-
0406 1539 2345 3887 4791
4807 5564 5771 5820 8409
6th Prize Rs.50/-
0021 1552 3089 4821 7162 8803
0157 1664 3262 4969 7188 8819
0286 1666 3569 5048 7489 8844
0522 2159 3611 5306 7585 8947
0612 2248 3866 5389 7594 9053
0675 2301 3965 5462 7679 9146
0826 2430 4021 5542 7737 9215
0830 2477 4082 6089 8229 9545
0883 2485 4083 6146 8325 9657
0983 2539 4132 6215 8371 9770
1137 2711 4183 6291 8394 9786
1268 2750 4247 6399 8570 9825
1277 2766 4285 6438 8612 9955
1382 2863 4305 6457 8675 9963
1406 2891 4332 6702 8734 9966
1531 2941 4565 6822 8759
1533 2980 4775 7144 8790

## తిరుమల లడ్డూ వివాదం.. సుప్రీంను ఆశ్రయించిన వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో పిల్స్ దాఖలయ్యాయి. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని స్వామి కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణలతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు తిరుమల లడ్డూపై వివాదం కొనసాగుతుండగా గత టీటీడీ పాలకమండలి నిర్ణయాలపై ఏపీ సర్కార్ విచరాణకు ఆదేశించింది. దీంతో చైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై వివరణ ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డిని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కోరారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి లేదని, టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉందని, అంతర్గత విషయాలపై విచారణ రద్దు చేయాలంటూ సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. కాగా తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రంలో ఇంత అపచారం జరిగిందా అంటూ మండి పడుతున్నారు. అలాగే లడ్డూ కల్తీపై అటు కేంద్రం ఇటు ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. జగన్, ధర్మారెడ్డిలను శిక్షించాల్సిందేనంటూ అమిత్ షా, సుప్రీం కోర్టు సీజేకు పలువురు లేఖలు రాశారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు జోక్యం కోరుతూ పలువురు పిటిషన్ దాఖలు చేశారు.

## మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గుజరాత్‌లో రాష్ట్ర బృందం పర్యటన

**సచివాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణం కొరకు గుజరాత్ లోని గిఫ్ట్ సిటిలోని రోడ్లను పరిశీలించనున్న రా ష్ట్ర హైలెవల్ కమిటీ బృందం వెళ్ళింది.రానున్న 6నెలల్లో ఆంధ్రలోని రహదారులను బాగుచేసే అవకాశం ఉందని ప్రభుత్వం ఇందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.రాష్ట్రంలో పిపిపి విధానం అమలు కు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయనున్న బృందం.గుజరాత్ పర్యటనలో మంత్రితోపాటు పాల్గొన్న ఆర్ అండ్ బి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే,ఆర్ అండ్ బి శాఖ ఈఎన్‌సి నయిముల్లా,ఏపి ఆర్డీసి చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి,ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్టోర్స్ రూంలో ఉన్న నెయ్యిడబ్బాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# నాణ్యతలో రాజీ లేదు

## రాబోవు రోజుల్లో లాబ్ ధృవీకరణతోనే అనుమతి

### ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి - వార్తకు స్పందన

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి కొనుగోలు చేస్తున్న సరకుల నాణ్యతకు సంబంధించి లాబ్ ధృవీకరణతోనే అనుమతిస్తామని,నాణ్యతలో రాజీ లేదని వార్త దినపత్రిక అందించిన సమాచారంతో రాబోవు రోజుల్లో అన్ని వస్తువుల్ని పరిశీలించిన తరువాతనే స్వీకరిస్తామని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన 'శివయ్యకు వాసన లేని నెయ్యి' శీర్షికకు స్పందించిన ఎంఎల్‌ఏ ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిశీలనలు జరిపించారు. సాయంత్రం ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ పలుమార్లు వార్తదినపత్రికను అభినందించారు.రాబోవు రోజుల్లో లడ్డులకు తయారు చేయు సరకులు శెనగపిండి, అన్నప్రసాదానికి వాడే బియ్యం, జీడిపప్పు, ద్రాక్ష, చక్కెర ప్రతి వస్తువును నాణ్యత పరిశీలించిన తరువాతనే స్టోర్స్‌కు అందించేటట్లు వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిని ఐదేళ్ళ పాటు పరిపాలించిన నాయకుని అవినీతి దాహంతో దేవస్థానం వ్యవస్థ కుప్పకూలిందన్నారు. లంచాల మయంగా మారిందన్నారు.దళారుల అడ్డాగా మారిందని ధ్వజమెత్తారు. ప్రతి ఒక్క చోట లంచాలు కాబట్టి నాణ్యత లేని సరకులను కాంట్రాక్టర్లు అందిస్తున్నారన్నారు.తాను అధికారం చేపట్టిన వంద రోజుల్లో అవినీతి పందికొక్కులను బయటకు పంపటంతో ఆలయ ఆదాయాలు నెలకు సుమారు రూ.2కోట్లు పెరిగిందన్నారు. వార్త సూచనలతో దిట్టం పెంచామన్నారు. అంతేకాక 'ప్రసాదా లంటే భక్తి భావం కలిగేటట్లు' బ్రాహ్మణులు మడిగట్టుకొని ఉండే వారి చేత మాత్రమే తయారు చేయిస్తామన్నారు.ఇక నెయ్యిని కాంట్రాక్టర్ ద్వారా కాకుండా సరాసరి కంపెనీల నుంచి కొనుగోలు చేయగలమన్నారు. వైష్ణవి కంపెనీకి సంబంధించి తాను ఆరా తీసానని ఈ కంపెనీ ఉత్తర భారత దేశంలో ఉందన్నారు.దాని పేరుతో కొందరు పబ్బం గడుపుకుంటున్నారని తనకు సమాచారం ఉందన్నారు. ఈ కంపెనీ పేరుతో ఖమ్మంలో బ్రాంచి ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు.అయితే శ్రీకాళహస్తి దేవస్థానంకు సరఫరా చేస్తున్న నెయ్యి శ్రీకాళహస్తికి సుమారు 13 కిలో మీటర్ల దూరంలో ఉన్నట్లు తెలుసుకున్న ఎంఎల్‌ఏ అవాక్కయ్యారు.అంతా ప్రక్షాళన చేస్తున్నామని శ్రీకాళహస్తీశ్వరాలయం అన్నా, ఇక్కడ లడ్డు, పులిహోర ప్రసాదాలంటే భక్తి భావం కలిగేటట్లు తయారు చేయిస్తామన్నారు.కాగా తిరుపతి లడ్డుల వివాదం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొందరు నాయకులు వ్యవహారించారన్నారు. ప్రభుత్వం వారిని వదిలపెట్టదన్నారు.

ఐయస్ఐ ముద్ర ఉంది:

శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌మాట్లాడుతూ వైష్ణవి కంపెనీ నెయ్యిని ద్వారకా తిరుమల, కాణిపాకం, తిరుమలలో కూడా ఉపయోగిస్తున్నట్లు వివరించారు.ఈ కంపెనీకి ఐయస్ఐ ముద్ర ఉందన్నారు.ఇక్కడ ప్రత్యేకంగా లాబ్ ఏర్పాటుకు రూ.15కోట్లు ఖర్చు అవుతుందని తరువాత దానిని నిర్వహణకు బోలెడు ఖర్చు ఉంటుందని కాబట్టి సాధ్యం కాదన్నారు.కాబట్టి లాబ్‌ల సర్టిఫికేట్లుతోనే తీసుకుంటామన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత ఐదేళ్ళ కాలంలో లంచావతారాలు తయారై భయం, భక్తి లేకుండా పోయిందని శాసనసభ్యుడు అన్నారు. ప్రస్తుతం భయం, ప్రక్షాళన దిశగా అడుగులేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు,ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి మాజీ సిఎం జగన్ లేఖ

### - సిఎం చంద్రబాబు వ్యవహారాలపై ఫిర్యాదు



**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపక్షాలను ఇబ్బంది పెట్టే రీతిలో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, తిరుపతి లడ్డూ కల్తీ అంశంతో సహా అనేక తప్పుడు కేసులు తమ కార్యకర్తలపై పెడుతున్నారని ఆరోపిస్తూ ప్రధాన మంత్రికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు విషప్రచారం చేస్తున్నారని లేఖ రాసారు.ప్రజలు మధ్య సున్నిత పరిస్థితులు సృష్టించే రీతిలో కథలు అల్లుతున్నారు.ఆయ ప్రభుత్వ హాయంలో జరిగిన తప్పిదాలను తమ పార్టీపై వచ్చేలాగా విష ప్రచారం చేస్తున్నారని ఈ లేఖలో రాసారు. అబద్దాలకు పక్కదోవపట్టించి,వాస్తవాలను కప్పేదుతున్నారు. నిజాన్ని నిలువునా తొక్కేస్తున్నా రన్నారు.తిరుమల,తిరుపతి దేవస్థానం ప్రాంగణాన్ని రాజకీయవేదికగా చేస్తున్నారన్నారు.కల్తీ నెయ్యి అంటూ చంద్రబాబు చెబుతున్న నెయ్యి ఆయన పదవి చేపట్టిన తరువాతనే జరిగిందన్నారు.రాష్ట్రం ప్రతి అంశాన్ని రాజకీయంశాలతో ముడిపెట్టి చంద్రబాబు కుట్రులు చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో భాగంగా ఎప్పుడో జరిగిన కేసుల్లో తమ పార్టీ కార్యకర్తలను 41 సీఆర్పీసీ ఇచ్చి అరెస్ట్‌చేసినా తప్పుడు కేసులు పెడుతున్నారు.తమ కార్యకర్తలపై జరుగుతున్న దాడు,అక్రమ కేసులు నమోదు, తిరుపతి లడ్డూ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలన్నారు.చంద్రబాబు అక్రమాలకు అడ్డకట్ట వేయాలన్నారు.ఈ వ్యవహారంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు.

## దేవాదాయ శాఖలో 14 మంది డిప్యూటీ కమిషనర్లు బదలీ

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదాయ శాఖలో ఉప కమీషనర్లు,అదే కేడర్,వివిధ ఆలయాల ఈవోలుగా పనిచేస్తున్న 14మందిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వివిధ ప్రధాన ఆలయాలకు చెందిన ఆరుగురు ఈఈలుచ ఇంకా కింద స్థాయి ఇంజినీర్లు,ఆలయ సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వుల జారీ అయ్యాయి,ఈ శాఖలో ఇతర క్యాడర్ అధికారులను బదిలీ చేస్తున్నారు,ఆ ప్రక్రియను పూర్తి చేసారు.బదిలీ అయిన వారంతా వెంటనే వారికి కేటాయించిన విధుల్లో చేరవలసి ఉంటుంది.

## 25న ఆరుద్ర నక్షత్రం: శాంతి హోమాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈ నెల 25న శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సన్నిధిలో హోమాలు, పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ, తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సోమవారం తెలిపారు. బుధవారం మహాశివుని జన్మనక్షత్రం ఆరుద్ర రోజున ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఆ రోజు ఉదయం 9 గంటలకు అచ్చుత రాయల మండపంలో లోక కళ్యాణార్థం శాంతి హోమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ



డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ.సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత రచయిత,విమర్శకుడు డాక్టర్ పైడిపాల మనస్సు కవి ఆత్రేయపై రచించిన అక్షర శిల్పి ఆత్రేయ పుస్తకావిష్కరణ విజయవాడ ఐలాపురం సభా ప్రాంగణంలో జరిగింది. పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చలనచిత్ర దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, పుస్తక స్వీకర్త డాక్టర్ యండ్లూరి రామసుబ్బారెడ్డి, రెంటాల జయదేవ్,కొల్లూరు పాల్గొని ఆత్రేయ రచన పటిమను శ్లాఘించారు.ఆత్రేయ సాహిత్యాన్ని విశ్లేషిస్తూ వ్యాససంపుటి రాసిన పైడిపాలను ప్రసంసించారు.ఆత్రేయ రచనల్లో ఆర్ద్రత,అభ్యుదయం,విరహం,ప్రేమతో పాటు అనేక నవ్యాంశాలుంటాయన్నారు.ఆయనపై పైడిపాల లోతైన పరిశీలన చేసారన్నారు.ఆయన రచనల్లో అభ్యుదయంశాలు అంతర్లీనంగా ఉంటుం దన్నారు.

ఆత్రేయ రచన లెన్నింటినో శ్రీశ్రీ రాసారనే అభిప్రాయపడిన సందర్భాలు న్నాయన్నారు. ఆత్రేయ కవిత్వం అజరా మరం అన్నారు. ఆత్రేయ రాసిన అనేక గీతాలు ఇప్పటికి పాటల పెదాలపై పల్లవిస్తుంటా యన్నారు.న ్వ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, కందికొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యను దర్శించుకున్న 25వేల మంది భక్తులు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి పెరటాసి నెల రద్దీ చోటు చేసుకుంది. నాలుగురోజులుగా ఆలయంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. సోమవారం భక్తుల సంఖ్య పెరిగింది. సాయంత్రం రాహుకాల సమయంలో పూజలకు భక్తులు కదలి వచ్చారు.దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు.సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 2638 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 134 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 37 జరిగాయి.అర్చనలు 129,గోపూజలకు 71 మంది దీపారాధన 13 హోమాలు 8 జరిగినట్లు అధికారులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు.వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు.

## రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టేసారు

### - మాజీ ఎంపి మోపిదేవి వెంకటరమణ - టిడిపిలో చేరతామని వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ సభ్యత్వంపై తనకు ఆసక్తి లేదని మాజీ ఏంపీ మోపిదేవి వెంకటరమణ స్పష్టం చేసారు.తనను మాజీ సీఎం జగన్ నాలుగేళ్ళు రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టెసారన్నారు.కనీసం నియోజకవర్గం ప్రజలకు కుడా అభివృద్ధి పనులు చేయలేకపోయా నన్నారరు. నలుగురికి సీట్లు ఇప్పించే స్థాయి నుంచి గత ఎన్నికల్లో సీటు తెచ్చుకోలేని స్థితికి వైకాంగ్రెస్ పార్టీలో దిగజార్చారన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు సభా ప్రాంగణంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మత్స్యకార సామాజిక వర్గ నేతలతో ఆత్మీయ సమావేశ: నిర్వహించారు.ఈ సమావేశంలో మోపిదేవి మాట్లాడుతూ ఇన్నేళ్ళు బాధ్యతగా రాజకీయాలు చేసానన్నారు.పార్టీ మారే నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని ఉహించలేదన్నారు.మాజీ సీఎం జగన్‌తో నా ప్రయాణం ఏలా సాగిందో అందరికి తెలుసు,కొన్ని సందర్భాల్లో అధికారంలో ఉన్నమా ? ప్రతిపక్షంలో ఉన్నామో అని ప్రశ్నించుకున్నాను. ఇంత వరకు ఒకరితో వేలెత్తి చూపించు కోవడంలేదు, ఎన్నికల్లో టికెట్ ఇవ్వ లేదన్నారు.రాజ్యసభ సభ్యత్వంపై నాకతం ఆసక్తి లేదు, ప్రజల్లో ఉండా ల నుకున్నాను. జగన్‌తో ఇంత దూరం ఏర్పడిన తరు వాత ఆయన నాయత్వంలో పని చేయడం సరికాదని ఎన్నికల ముందే పార్టీ మార దమను కున్నాను. పార్టీకి ద్రోహం చేసినట్లు అవుతుందని ఆగాను. పార్టీ నిల బెట్టిన అభ్యర్థి కోసం ఎన్నికల్లో కష్టపడ్డాను, కష్టపడి ఈ స్థాయికొచ్చాక రాజకీయాల్లోంచి వైదోలగడం సరికాదని ఆలోచించుకొని తెలుగుదేశం పార్టీలో చేరతానని ఢిల్లీలో చెప్పాను,మీ నిర్ణయం చెప్పాలనా ఈ సమా వేశం నిర్వహించా మన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లా డుతూ మత్స్యకారుల పిల్లల కోసం గురు కులాలు, 55 ఏళ్ళకు పింఛన్ ఇప్పించిన ఘనత సీఎం చంద్ర బాబుదేన న్నారు. మత్స్యకార సామా జిక వర్గాన్ని స్వర్ణయుగంలోని తీసుకెళ్తా మన్నారు. అమరావతిలో ఎకరం స్థలంలో మత్స్యకార భవనాన్ని నిర్మిస్తామన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో శాసనమండలి పదవి ఇచ్చినా సమస్యలు తీర్చే అవకాశం మాత్రం ఇవ్వలేదని మాజీ ఎంఎల్‌సీ కర్రి పద్మశ్రీ అన్నారు. ఈ సమావేశంలో మోపీదేవి వెంకటరమణను ఘనంగా సత్కరించారు.



మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణను సన్మానిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## మానవ అక్రమ రవాణాపై 26,27 తేదీలలో విజయవాడలో సదస్సు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణాపై ఈ నెల 26,27 తేదీలలో నేషనల్ కన్సల్టేషన్ ఆన్ సైబర్-ఎనేబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ సంయుక్త అథ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఈ నెల 26,27 తేదీలలో నిర్వహించే ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల ప్రతినిథులు హాజరుకాను న్నారు. మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలపై పోలీస్,ప్రాసిక్యూటర్స్, జ్యుడిషియల్,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వారి వారి అభిప్రాయాలను ఈ సదస్సులో తెలియచేసి,కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## సర్వదోషాల నివారణకు శాంతిహోమం

### - లడ్డూలు, నైవేద్యాలకు ఎలాంటి దోషం ఉండదు - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం, సర్వదోషాల నివారణకు దేవదేవుని ఆలయంలో ఆగమోక్తంగా శాంతి హోమం నిర్వహించామని టిటిడి ఇఒ జె. శ్యామలరావు తెలిపారు. ఇకనుండి లడ్డూప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని,భక్తులు సంతోషంగా స్వీకరించ వచ్చని చెప్పారు. ఇటీవల లడ్డూలకు కల్తీ నెయ్యిలో భాగంగా జంతువుల కొవ్వునూనె వాడారనే భక్తుల్లో అపోహలు నెలకొనడంతో ,భక్తుల్లో విశ్వాసం పెంచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో సోమవారం ఉదయం ఆలయంలో మహాశాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ చేపట్టామన్నారు. లడ్డూ ప్రసాదాలపై భక్తుల్లో ఉన్న అపోహలు పక్కన పెట్టాలని ఇఒ కోరారు. లడ్డూప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పున రుద్దరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని బంగారుబావిచెంత ఉన్న యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి,శాంతి హోమాలను టిటిడి నిర్వహించింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, 8మంది ఆగమపండితులు, రుత్వికులతో ఈ శాంతి హోమం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు చేపట్టారు. యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ఠ, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం కుంభప్రోక్షణ నిర్వహించి, విశేష నైవేద్యం సమర్పించారు. సాయంత్రం 6గంటలకు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమతమ ఇళ్ళల్లో దీపారాధనచేసి క్షమామంత్రాలైన "ఓంనమో నారాయణాయ, ఓంనమో భగవతే వాసుదేవాయ, ఓం నమో వేంకటేశాయ" అంటూ పఠించి శ్రీవారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకులు గోవింద రాజదీక్షితులు, కృష్ణశేషాచలదీక్షితులు, ఆగమ సలహాదారులు రామకృష్ణదీక్షితులు, సీతా రామదీక్షితులు,వేదపారాయణదారులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల బూందీపోటు, లడ్డూపోటు, లడ్డూవితరణశాల, నెయ్యినిల్వ ట్యాంకర్లు, ఉగ్రాణంలో పంచగవ్యప్రోక్షణ చేసి గత తప్పిదాలను దోషాలను పోగొట్టాలని వేడుకున్నారు.

## నేను తప్పుచేసి ఉంటే..

### దేవుని చెంత మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ప్రమాణం - అడ్డుకున్న పోలీసులు

**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ప్రియ భక్తుడిగా.... దైవచింత కలిగిన సేవకుడిగా టిటిడి బోర్డులో రెండు సార్లు ఛైర్మన్‌గా, మూడు సార్లుపాలకమండలి సభ్యుడుగా సేవలందిం చానని, తానుగానీ తప్పుచేసి ఉంటే నేను నాకుటుం బం సర్వనాశనం అయిపోవాలని మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉత్కంఠ నడుమ ప్రమాణం చేశారు. పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో తప్పు జరిగి ఉంటే సర్వనాశనం అయిపోతాం అని ఘాటుగా వ్యాఖ్యానించారు. స్వామిచెంత సేవకుడిగానే తాను సే వలందించానని, సామాన్యభక్తులకే అదిక ప్రాధాన్యతనిచ్చానన్నారు. ఇటీవల లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యికల్తీ జంతువుల కొవ్వునూనె వాడారనే వివాదంపై ఆయన సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. తన అనుచరులతో కలసి జోరువానలోనూ స్వామివారి పుష్కరిణిలోకి దిగి స్నానమాచరించారు. తడిబట్టలతోనే ఆలయం ముందు వచ్చి శ్రీవారికి నమ స్కరించారు. తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, కుమారుడు భూమన అభినయ్‌రెడ్డి, వైసిపి కార్యకర్తలతో కలసి వచ్చిన ఆయన అక్కడ నుండి అఖిలాండం వద్దకు చేరుకున్నారు. కొబ్బరికాయకొట్టి చేతిలో కర్పూరహారతితో స్వామివారి ఆలయం ఎదురుగా నిలబడి ప్రమాణం చేశారు. మహామూర్తి శరణాగతి తండ్రి... సర్వ జగద్రక్షకుడు అయిన వేంకటేశ్వరస్వామి లడూ ప్రసాదాలపై వస్తున్న ఆరోపణలపై కొద్ది రోజులుగా నా మనసు కలతచెందింది. ఇక్కడ క్షుద్రరాజకీయాలు మాట్లాడటం నిషేధం, అపచారం. అయితే ఆలయంలో అత్యంత పవిత్రమైన ప్రసాదాలు,లడ్డు విషయంలో కలంకితమైనది అని కలుషితరాజకీయ మను ష్యులు అత్యంత దారుణంగా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించడంతో అక్కడే ఉన్న తిరుమల పోలీసులు వెంటనే స్పందించారు, రాజకీయ వ్యాఖ్యలు చేసిన కరుణాకర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. తిరుమల డిఎస్పీ విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, పోలీసులు, టిటిడి విజిలెన్స్ అధికారులు కరుణాకర్‌రెడ్డిని అక్కడ నుండి పంపివేశారు. ఆయన గోవిందా...గోవిందా అంటూ అక్కడ నుండి అనుచరులతో కారులో వెళ్ళిపోయారు. చివరకు తిరుపతి అలిపిరి గరుడవిగ్రహం వద్ద మీడియాతో మాట్లాడటానికి పోలీసులు అనుమతించలేదు. తీరా ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈరోజు సాయంత్రం స్వామివారికి తప్పులు ఉంటే నాశ నం అయిపోవాలని వేడుకున్నానని, ఎలాంటి రాజకీయవ్యాఖ్యలు చేయలేదని అన్నారు. అయితే కల్తీనెయ్యి ఆరోపణలపై కరుణాకర్‌రెడ్డి సెంటిమెంట్‌గా ప్రమాణం చేశాడనేది భక్తుల్లో వ్యాఖ్యలు వినిపించాయి.



## స్వల్ప మార్పులతో తెలుగు రాష్ట్రాల రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల బదలీలు

### - పెండింగ్ కేసులతో సహా అప్పగించాలని..

### - తక్షణమే రిలీవ్ చేయాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** తెలుగురాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వేలో వివిధ డివిజన్లలో పని చేస్తున్న పలువురు చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ సంబంధిత జోనల్ ఉన్నతాధజకారులు ఉత్తర్వులు జారీ చేశారు. వారి ఆధీనంలో ఉన్న, పరిష్కారం అయిన, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, ఫైళ్లను సైతం స్వాధీనం చేసుకుని తక్షణం బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలని ఆదేశించారు. బదిలీలైన చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లు.. జోనల్ ప్రధాన కేంద్రంలో పిసిపిఒ కార్యాల యంలో చీఫ్ ఎస్‌డబ్ల్యూఐగా పని చేస్తున్న వి. సుబ్రహ్మణ్యంను సికింద్రాబాద్ డివిజన్‌కు, పని చేస్తున్న పి.నాగవర్ధనిని హైదరాబాద్ డివిజన్‌కు బదిలీ చేశారు. గుంతకల్లు సీనియర్ డిపిఒ కార్యాలయంలో పనిచేస్తున్న నాందేడ్ డివిజన్‌కు బదిలీ అయిన మీనాకుమారి, ఖాదర్ వలీలను ప్రస్తుతం విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసి సర్దుబాటు చేశారు. జోనల్ కేంద్రంలోని రైల్వే శిక్షణా సంస్థలో పని చేస్తున్న సిహెచ్ పద్మ రాజును సికింద్రాబాద్ డివిజన్‌కు,నాందేడ్ డివిజన్‌లో పని చేస్తున్న రవీంద్ర గైక్వాడ్‌ను గుంతకల్లు డివిజన్‌కు, సికింద్రాబాద్ డివిజన్‌లో పని చేస్తున్న పి.శ్రీనివాసులును జోనల్ రైల్వే శిక్షణా సంస్థకు, పద్మరాజు, రవీంద్ర గైక్వాడ్, పి.శ్రీనివాసులుల బదిలీని డిసెంబర్‌లో జరగ నున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల వరకు వీరిబదిలీని నిలుపుదల చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నిట్ నం.06/DB/EE/R&B/SKL/2024-25, తేది: 19.09.2024
రభ శాఖ, శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం పరిధిలో గల శ్రీకాకుళం ఉపకార్యాలయము పరిధిలో 'కోర్ట్ బిల్డింగ్‌లో రిపేరులు' చేయుటకు సుమారు రూ.2.50 లక్షల విలువ గల పనికి అర్హతగల సివిల్ కాంట్రాక్టర్స్ నుండి టెండర్లు tender.apeprocurement.gov.in ద్వారా కోరడమైనది. ఫోన్: 9440818048.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం
DIPR.No.14083/CL/Advt/1/1/2022-23, తేది: 23.09.2024

24-9Pg6exHMNWJQE.qxdO/P:24-9Pg6exHMNWJQE.qxd 1/1/02 7:40 AM Page 1



# కలెక్టర్ హామీతో చిత్తూరు.. తచ్చూరు సర్వీసు రోడ్డు ఉద్యమం విరమణ



తచ్చూర చిత్తూరు అధికారులతో చర్చలు జరుపుతున్న సిపిఐ నారాయణ

**నింద్ర, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** నింద్ర మండలంలో సోమవారం పాదిరి వద్ద జరిగిన చిత్తూరు తచ్చూర సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని గత రెండు రోజులు జరుగుతున్న ఉద్యమం చిత్తూరుజిల్లా కలెక్టర్ జోక్యంతో ఉద్యమం విరమిస్తున్నట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. తచ్చూరు చిత్తూరు హైరోడ్డుకి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు సర్వీసురోడ్డు ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా నిరసన తెలిపిన సంబందిత అధికారులు పట్టించుకొలేదని నారాయణ విమర్శించినారు. అధికారులు మొండివైఖరికి నిరసనగా హైవేపై వంట వార్పు కార్యక్రమం చేపట్టా మని అన్నారు. తచ్చూరు చిత్తూరు హైవేకి రైతుల నుంచి కారు చౌకగా భూములు కొట్టేయలని ప్రయత్నం చేస్తే సిపిఐ రైతు సంఘాల ఆద్వర్యంలో పోరాడిన ఫలితంగా ఎకారాకి 18లక్షల రుపాయిలు పొందగలిగారు అన్నారు.రోడ్డు పక్కన ఎత్తైన గోడలు నిర్మిస్తే రైతుల పంట పోలాలకి దున్నేందుకు, నాటడం,నూర్పిడి కోసం ఎలా వెళ్ళాలని ప్రశ్నించినారు.బ్రిడ్జికట్టాల్సి నటు వంటి అవసరం ఉన్నా దానిని విస్మరించడం కూలీల బతుకు కొట్టాడమేనని ఆరోపించారు.రోజూ అడవి వైపున వున్న భూమిలో సాగు చేసుకోవాలని కట్టేలు,పశువుల మేతకు వారికి దినదిన గండమవుతుందని తెలియజేసారు.సత్వరం కరూర్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేసారు.రైతాంగ సమస్యలు పరిష్కరం అయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని రహదారి బంద్ పాటిస్తామని హెచ్చరించినారు.

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నేషనల్ హైవే అథార్టీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్,తహాశీల్దారు,హైవే అధికారులు ఉద్యమం చేస్తున్న శిబిరం వద్దకు చేరుకొని నారాయణతో సుదీర్ఘం చర్చలు జరిపి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామానాయుడు,సిపిఐ చిత్తూరు కార్యదర్శి నాగరాజు,రైతు నాయకులు చిరంజీవినాయుడు, భాస్కర్‌రెడ్డి,సిపిఐ తిరుపతి జిల్లా సమితి సభ్యులు మహేష్,నగరి కౌన్సిల్ సభ్యులు విజయ్‌కుమార్ పాల్గోన్నారు.

# సడెన్‌గా గేర్ మార్చిన పవన్! - షాక్‌లో చంద్రబాబు?

**ఒంగోలు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:** ఏపీలో టీడీపీ కూటమిలో పవన్ ప్రాధాన్యం భాగానే ఉంది. అదే సమయంలో ఆయన కీలకమైన శాఖలనే చూస్తున్నారు. ఇదిలా ఉంటే కూటమిలో టీడీపీలో చేరికలు ఎక్కువగా సాగుతున్నాయి. వైసీపీ నుంచి వస్తున్న వలసలు అన్ని సైకిల్ ఎక్కేస్తున్నాయి. జనసేనలోకి పెద్దగా రావడం లేదు అన్న మాట. దీంతో ఇప్పుడు పవన్ గేర్ మార్చి స్పీడుపెంచారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. టీడీపీలో కూటమిలో ముఖ్య భాగస్వామిగా ఉంటూనే కీలకమైన జిల్లాలో బలం పెంచుకునే వ్యూహాన్ని పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నట్లు సమాచారం. గోదావరి జిల్లాలో ఇటీవల ఒక జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జనసేనలోకి వెళ్తామని చెప్పి ఆ తరువాత సైకిలెక్కేశారు. దీంతో పవన్ కూడా కొంత అలర్ట్ అయ్యారు. మిత్రులుగా ఎంత ఉన్నా సరే ఎవరి రాజకీయం వారిదే అని అంటున్నారు. వైసీపీ నుంచి వస్తున్న నాయకులను తాము ఎందుకు చేర్చుకోకూడదు అనే ఆలోచనలో పవన్ ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో జనసేనాని గేర్ మార్చి గేట్లు ఎత్తేశారు అంటున్నారు. దీని ఫలితంగానే ప్రకాశం జిల్లాలో బిగ్‌షాట్‌గా ఉనన బాలినేని శ్రీనివాసరెడ్డిని జనసేనలోకి వచ్చారని చెప్తున్నారు. పైగా ఆయన జగన్‌కు సమీప బంధువు. దీంతో వన్‌షాట్.. టూ బర్డ్స్ అన్నట్లు వైసీపీని వీక్ చేయడం మోరల్‌గా కూడా దెబ్బతీయడం జరిగిందంటున్నారు. దాంతో పాటు కృష్ణా జిల్లాలో కూడా మరో కీలక నేతను జనసేన తనవైపు తిప్పుకుంది. సామినేని ఉదయభానువైసీపీని వీడి జనసేన కండువా కప్పుకోనున్నారు. దీంతో ఆ జిల్లాలో జనసేన జోష్ పెరిగింది. జనసేన ఎందుకు ఇలా ఒక్క సారి తన స్ట్రాటజీని మార్చుకుంది అంటే ముందస్తువ్యూహామే అంటున్నారు విశ్లేషకులు. రేపటి రోజున ఎటు నుంచి ఎటు పోయినా తన బలాన్ని పెంచుకుంటే దానికి తగ్గట్లుగా రాజకీయ వాటా ఉంటుందనే ఆలోచనతో ఇదంతా చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ముందు పవన్ ఒక మాట చెప్తూ ఉండేవారు. మన బలం ఎంతో తెలిస్తే వచ్చే సరికి మరింత డిమాండ్ చేయగలుగుతామని, ఇప్పుడు 21 సీట్లు గెలుచుకునే సామర్థ్యం ఉందని చెప్పారు. అందుకు వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పవన్ పార్టీని సిద్ధం చేస్తున్నారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. అందుకోసం జిల్లాలో బలమైన నాయకులను వైసీపీని వీడి వస్తున్న వారిని పార్టీలో చేర్చుకునేందుకు సముఖత వ్యక్తం చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఏదీ ఏమైనా ప్రకాశం జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వంటి నాయకుడు జనసేనలోకి వెళ్ళడం ఆ పార్టీకి జిల్లాలో బలోపేతం కానున్నది అన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదు.

# స్వర్ణాంధ్ర 2047 మిషన్‌లో భాగస్వాములు కండి

## - క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆలోచనలు,సలహాలను పంచుకోండి
## - ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 దార్శనికత పత్రం,ఆర్థిక,సామాజిక అభివృద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దృష్టి సారిస్తూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వృద్ధ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని,నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందని,ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన ,సిపిఓ వై శ్రీలతతో కలిసి స్వర్ణాంధ్ర 2047 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాస్వామ్య పక్షాల నుండి సూచనలు,సలహాలు,స్పందనను తీసుకోవడం జరుగుతోందన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్ బ్యాకను అందించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక విపుల కల్గిన వ్యవసాయ,ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం,స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్త,సుస్థిర ప్రభుత్వం,డిజిటల్ సుపరిపాలన వాతావరణం ప్రాధాన్యతగా అభివృధజ్ఞ విధానం,సాంకేతికతో కూడిన అందుబాటులో వైద్యం,నై పుణ్యం,పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని వివరించారు. పాఠశాలలు,కళాశాలలు,యూనివర్సిటీలు,వ్యాపార ,వాణిజ్య అసోసియేషన్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు ఇలా వివిధ వర్గాలకు అవగాహన కల్పించి, అభిప్రాయాలు పంచుకొనేలా పోస్టర్లతో అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.



స్వర్ణాంధ్ర 2027 విజన్ ప్రచార పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

# పవిత్రమైన పుష్కరిణి అపవిత్రం

## - కరుణాకర్‌రెడ్డి ప్రమాణంపై టిడిపి నేతల ప్రతిస్పందన



**తిరుపతి,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా గతంలో చేసిన పాపాలన్నీ చేసేసి లడ్డూప్రసాదాల నెయ్యిలో జంతువుల కొవ్వునూనె వాడేలా చేయడంతో బాటు భక్తుల మనోభావాలు దెబ్బతీసిన మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి పవిత్రమైన పుష్కరిణిలో స్నానంచేసి అపవిత్రం చేశాడని టిడిపి నేతలు విమర్శించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి పుష్కరిణిని శుద్ధిచేసి స్వచ్ఛమైన పవిత్రతీర్థాలను నింపిన అందులో సోమవారం సాయంత్రం కరుణాకర్‌రెడ్డి స్నానం చేసి అపవిత్రం చేశాడన్నారు. గతంలో ఛైర్మన్‌గా ఉన్నపుడు స్వామివారి నిధులు పక్కదారిపట్టించి, దాని ద్వారా కమీషన్లు దండుకోవడం బడ్జెట్లో కేటాయించని కాంట్రాక్టు పనులను ఇష్టారాజ్యంగా దేవుని సొమ్ము ఖర్చుచేయడం పాపం కాదా అని టిడిపి నేతలు నరసింహాయాదవ్, సుగుణమ్మ, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, ఈతమాకుల హేమంత్‌యాదవ్, మధు తదితరులుతో కలసి అలిపిరి గరుడ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో లెక్కకు మించి పదవులను కేటాయించి ఎవరిష్టానుసారంగా దేవుని దర్శనాల టిక్కెట్లను అమ్ముకుని వ్యాపారకేంద్రంగా మార్చేశారన్నారు.

నిధులను పక్కదారిపట్టించి రాజకీయం చేయాలేదా అని ప్రశ్నించారు. స్వామివారికి పాపం చేస్తే ఏమవుతుందో చూస్తారని అన్నారు. అటు వైపిసి నేతలు ఇటు టిడిపి నేతలు గరుడవద్దకు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. చివరకు పోలీసులు ఇరువర్గాలను సంయమనంతో పంపేశారు.

# వాల్తేరు రైల్వే డివిజన్ కమిటీ సమావేశంలో కీలక అంశాలపై చర్చ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ కమిటీ సమావేశం సోమవారం నొవొటెల్ హోటల్ లో జరిగింది. డివిజనల్ కమిటీ సమావేశం లో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, డివిజన్ పరిధిలో ఎంపీలు పాల్గోని పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విజయనగరం, చీపురుపల్లిలో అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి పనుల పురోగతి, మన్యం జిల్లా పార్వతీపురం నుండి అంతర్ రాష్ట్ర రహదారిపై పార్వతీపురం కొమరాడ గ్రామం మద్యనాలుగు లెవెల్ క్రాసింగ్లు మూసివేతస్థితి, చీపురుపల్లి స్టేషన్ వద్ద కోణార్క్ ఎక్స ప్రస్ ఫలుక్‌నామా ఎక్స్‌ప్రెస్ , యశ్వంతపూర్ ఎక్ స్ప్రెస్ బి.బి.ఎస్, టిపిటీ, ఎకె స్ప్రెస్ కోసం స్టాపులు అవసరమని చరి ్చంచారు. జి.సిగడమ్ స్టేషన్లో బ్రహ్మాపూర్ ఇంటర్సిటి ఎక్ స్ప్రెస్ ను అపడం పై చర్చ ,తిరుమల, గోదావరి ఎక్ స్ప్రెస్ లు విజయగరం, వరకూ పొడిగింపు, చీపురుపల్లి ,రాజాం, పాలకొండ , పలాస, ప్రతిపాదిత లైన్ స్టేటస్ ఆఫ్ డిపిఆర్, విశాఖపట్నం నుండి విజయగరం వరకు ప్రస్తుతం నడుపుతున్న డియం పాసింజరు ట్రైన్ సాలూరు వరకు, పొడిగింపుపై చర్చించారు. వందేభారత్ (విశాఖపట్నం-రాయపూర్) బొబ్బిలి కూడలిలో హాల్ట్ పాత ట్రైమింగ్ పునరుద్ధరించాలని కోరారు. పాసింజర్ ట్రైన్ విజయగనరం నుండి రాయగడ వరకు 6 గంటలకు వేయాలని కోరారు ఈ సమావేశం వాల్తేరు డివిజన్ అ ధి కా ర ు ల ు పాల్గోన్నారు.

# 'కల్తీ'నెయ్యి వ్యవహారంలో ఏం జరగనుంది?

## - ఆరోపణలు, సవాళ్లతో వీడని ఉత్కంఠ
## -ఐజి స్థాయి అధికారితో విచారణకు 'సిట్'



**ప్ర భా త వా ర్త ప్ర తి ని ధి - తి ర ు మ ల:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు,చేపనూనె,పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన "కల్తీనెయ్యి" ఉపయోగించారనే వివాదంలో ప్రస్తుతం ఏం జరగబోతోందనే ఉత్కంఠ ప్రతిఒక్కరిలోనూ నెలకొంది. గత ఐదురోజులుగా ఈ వివాదంపై అటు టిటిడి అధికారులు, ప్రభుత్వం ఇటు గత ధర్మకర్తలమండలి పెద్దలు తీవ్రంగా ప్రతిస్పందిస్తున్నారు. స్వామివారి లడ్డూప్రసాదాలను పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని ప్రమాణం చేస్తున్నారు. మరీ ఏకంగా పూర్వధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించి సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలని పిటిషన్ దాఖలు చేశారు. తిరుమల పోటులో ప్రతిరోజూ 3లక్షల వరకు లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన నెయ్యిలో ఎలాంటి కల్తీ లేదని, పనిగట్టుకుని గత వైసిపి ప్రభుత్వంపై తప్పులు చెబుతున్నారనేది మాజీ ఛైర్మన్ల వాదనలు. మరీ దీనిపై ఇప్పటికే అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వం, టిటిడి అధికారులు లడ్డూలకు జంతువుల కొవ్వు, ఇతరత్రా నూనెలు కలసిన కల్తీ నెయ్యి వినియోగించారనేది ల్యాబ్ రిపోర్టుల ఆధారాలతో వెల్లడించడం విశేషం. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగానే గాక ప్రపంచంలోని శ్రీవారి భక్తులు తిరుమల వివాదంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం కూడా అంతే వేగంగా కల్తీనెయ్యితో లడ్డూల తయారీపై ఐజి స్థాయి అధికారితో "సిట్"ఏర్పాటుచేసి గత కొంతకాలంగా తిరుమలలో ,లడ్డూపోటులో ఏం జరిగిందనే కోణంలో విచారణ చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దేవుని లడ్డూప్రసాదాల వ్యవహారం గత టిటిడి అధికారులకు, పూర్వ టిటిడి బోర్డు ఛైర్మన్లు, కొనుగోళ్ళకమిటీలో సభ్యులకు చిక్కులు తప్పవనే చర్చ మొదలైంది. లడ్డూల నాణ్యతపై వెల్లువెత్తిన ఫిర్యాదులపై స్పందించకపోవడం, దానికితగ్గట్లు కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటంతో టిటిడిలో ఏం జరగనుందనేది మాత్రం ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో గత రెండురోజులుగా టిటిడి మాజీ ఛైర్మన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కూడా నెయ్యికల్తీపై తీవ్రంగానే స్పందించారు. తమ బోర్డు పాలనలో ఎలాంటి తప్పులు చేయలేదని, దేవుని ప్రసాదాల తయారీలో పవిత్రతకు భంగం కలిగించలేదని, తాము పొరబాట్లు చేయలేదని సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని స్వామివారి పుష్కరిణిలో స్నానంచేసి తడిబట్టలతో వెంకన్న ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయకొట్టి కర్పూరహారతినిచ్చి ప్రమాణం చేయడం మరింత సంచలనంగా మారింది. తాము తప్పుచేసి ఉంటే నేను నాకుటుంబం సర్వనాశనం అయిపోవాలని ,నెయ్యిలో తప్పు జరిగిఉంటే సర్వనాశనం అయిపోతాం అని వ్యాఖ్యానించారు. అంతేగాక దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే టిటిడి అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికల ఆధారంగా నెయ్యికల్తీ జరిగిందని, జంతువుల కొవ్వు కల్తీ చేశారనే పాపంలో నెయ్యిసరఫరాచేసి బ్లాక్‌లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లతో బాటు కల్తీనెయ్యిసరఫరా చేసిన సంస్థల కాంట్రాక్టర్లుతో బాటు ఇప్పుడు గత రెండు టిటిడి బోర్డుల్లో ఎంతమంది సమాధానాలు చెప్పాల్సి వస్తుందనేది మాత్రం అంతుబట్టడం లేదు. నిజంగా ఇంతటి దారుణాలకు పాల్పడటం, గత బోర్డులో కొందరు సభ్యులు కూడా స్వామివారికి అపచారం చేశారనేది భక్తుల్లో కొత్తచర్చ మొదలైంది. ఈ వివాదాలకు తాత్కాలికంగా సోమవారం ఆలయంలో టిటిడి ఆలయ అధికారులు, ఆగమశాస్త్ర పండితులు, అర్చకులు మహాశాంతి హోమం,పంచగవ్యప్రోక్షణ చేసి భక్తుల్లో విశ్వాసం పెంపొందింపజేశారు.

భక్తులు నిస్పందేహంగా స్వామివారి లడ్డూలు స్వీకరించచవ్చని, ఇప్పుడు నాణ్యతతో కూడిన ఆవునెయ్యితో లడ్డూప్రసాదాలు తయారుచేసి విక్రయిస్తున్నామని టిటిడి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంతేగాక ఇప్పటికే రోజువారీగా 3లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతుంటాయి. సుమారు 80వేలమంది భక్తులు దర్శనం చేసుకుంటే సరాసరి 3లక్షలు లడ్డూలు టిటిడి అందించినట్లు గణాంకాలు వెల్లడించారు.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## - రూ.5కే రుచికరమైన టిఫెన్, భోజనం - మంత్రి మండిపల్లి



**రాయచోటి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద వారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో అన్నా క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందన్నారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటటీన్ ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి విడతలో వంద క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 75 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబర్, మధ్యాహ్నం, రాత్రికి అన్నం, కూర, పపప్పు, సాంబర్, పెరుగు, పచ్చడి ఇస్తారన్నారు. ప్రతి క్యాంటీన్ వద్ద పూటకు 400 మందికి, రోజుకు 1200 మందికి టిఫిన్, భోజనం ఉంటుందన్నారు. సీఎం పేద ప్రజలు ఎవరూ ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేద వాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఇక నుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

## -ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలి - అఖిలపక్ష యూనియన్ ధర్నా

**గాజువాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న దని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు ఆరోపించాయి. ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద సోమవారం కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని అన్నారు కార్మిక చట్టాలను కే ంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు. విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాలకు కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలే అని ఆరోపించారు. ఉక్కు కార్మాగారాన్ని తక్షణమే సెయిల్ లో విలీనం చేయాలని అలాగే పూర్తి సామర్థ్యం తో ఉక్కును నడపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో స్టీల్ ఏ ఐ టి యూసి అధ్యక్షులు కెఎస్ఎన్‌రావు అధ్యక్షతన జరిగన ఈ ధర్నాలో కార్మిక సంఘాల నేతలు డి ఆదినారాయణ జె అయోధ్యారామ్, మసేన్ రావు, సె రామకృష్ణ నీరుకొండ రామచంద్రరావు కె రాజబాబు, నరేష్ కుమార్, జి ఆనంద్, డి దేముడు, వై టి దాస్, యు రామస్వామి, వరసాల శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు మహాలక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదు

**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో సోమవారం సాయంత్రం ఆలయం ఎదురుగా అఖిలాండం వద్ద టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణం చేయడం, భక్తులమనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని తిరుమలలో పోలీసు కేసు నమోదు చేశారు. ఐదు సెక్షన్‌ల క్రింద ఆయనపై కేసు నమోదైంది. లడ్డూలనెయ్యి కల్తీ వివాదంపై ఆయనపై వచ్చిన ఆరోపణలపై కరుణాకర్‌రెడ్డి మాజీ ఛైర్మన్ హోదాలో ఆలయం ముందు వచ్చారు. అక్కడ ప్రమాణంచేశారు. ఇదీ కాస్త ప్రభుత్వానికి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రమాణంసమయంలో భక్తుల మనోభావాలు దెబ్బతీశారని, కులమతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా సోమవారం సాయంత్రం ముందుగానే తిరుమల పోలీసులు కరుణాకర్‌రెడ్డి నుండి రాజకీయవ్యాఖ్యలు చేయబోనని అంగీకారపత్రం కూడా తీసుకున్నారు. అయితే నిబంధనలు ఉల్లంఘించారనే కోణంలో పోలీసులు ముందుకు కదిలారు.

# విజయవాడ ధర్నా చౌక్‌లో ఏపిపిహెచ్‌సి వైద్యుల నిరసన

**విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' :** వైద్య విద్య పిజి కోర్సుల్లో ఇన్సర్వీస్‌కోటా కుదింపుకు సంబంధించిన జీవో నెం.85ను వెంటనే రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి)ల వైద్యులు డిమాండ్‌చేశారు. విజయవాడ అలంకార్‌సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో డాక్టర్లు మాట్లాడుతూ గత శనివారం ప్రభుత్వానికి తమ సంఘం లేఖ రాసిందని, జూలై 23న వైద్య శాఖ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చామని, తరువాత సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌లకు తమ బాధను వెల్లడించామని తెలిపారు. ఇన్‌సర్వీస కోటాను కుదిస్తూ జిఓ 85ను ప్రభుత్వం జారీ చేసిందని, ఇప్పటివరకు తమకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రానందున ఆందోళన బాటపట్టామన్నారు.



# కాంతిరాణాపై తొందరపాటు చర్యలు వద్దు : హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబయి నటి కాదంబరి జత్వాని వేధించిన కేసులో ఏపీ హైకోర్టులో విజయవాడ మాజీ పోలీసు కమీషనర్ కాంఇరాణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై సోమవారం విచారణ జరిగింది.విచారణను ఈ నెల 24కు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.మంగళవారం వరకు కాంతి రాణా తాతపై ఎటువంటి తొందరపాటు చర్యలు వద్దని ఆదేశించింది.ఈ రోజు విచారణ సందర్భంలో ఈ కేసుల్లో పూర్తి వివరాలు సమర్పించేందుకు స్వల్ప సమయం కావాలని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాసరావు కోర్టును కోరారు.అలా చేయని పక్షంలో తక్షణమే పిటిషనర్‌ను అరెస్ట్ చేసే ప్రమాదం ఉందని మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీరామ్ కోరారు.ఇప్పటికే ఈ కేసులో కుక్కల విద్యాసాగర్‌ని అరెస్ట్ చేసారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.వాదనలు విన్న న్యాయమూర్తి విచారణను రేపటికి వాయిదా వేసారు.అప్పటి వరకు ఆయనపై ఎలాంటి తొంతరపాటు చర్యలు వద్దని ఆదేశించారు,.దర్యాప్తు కాంతి రాణా తాత సహకరించాలని ఆదేశించింది.

# దుర్గమ్మకు బంగారు కాసులపేరు కానుక



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారికి గుంటూరుకు చెందిన కె కిరణ్‌బాబు వారి కుటుంబసభ్యులు 53 గ్రాముల బరువైన బంగారు లక్ష్మి కాసుల పేరును సోమవారం దుర్గమ్మకు కానుకగా సమర్పించుకున్నారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు సోమవారం విజయవాడకు చెందిన డి మధు, వారి కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం శ్రీ నటరాజ నృత్యాలయంకు చెందిన నాట్యాచార్యులు రాయన శ్రీనివాసరావు నేతృత్వంలో వారి శిష్యబృందం శ్రావణి, దీత్య, భార్గవి, హన్విన్, నాగదుర్గ, వేదిత, హాసని తదితరులు దశావతారాలు, అలరింపు, జతి, థిల్లానా, వినాయక కౌతం, సంధ్యాప్రస్తుతి లకు అనుగుణంగా నృత్యరీతులను అభినయించి భక్తులను ఆకట్టుకున్నారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం కర్ణాటక సంగీత గాత్ర కచేరి భక్తజనాన్ని ఆనంద పరవశులను చేసింది. విశాఖపట్నానికి చెందిన ఎన్‌విఎల్ ప్రసన్న , నామ తీర్థాల కృష్ణ ప్రియ సోదరీమణులు అంబవాణి, శారదే కరుణానిదే, వల్లభ నాయకస్య, శివే పాహిమాం, సరస్వతి నమోస్తుతే, మాతే తదితర కీర్తనలను శ్రావ్యంగా ఆలపిస్తూ అమ్మవారికి నీరాజనాలందించారు వయోలిన్‌తో సుబ్రహ్మణ్యం రాజు, మృదంగంతో సిహెచ్ సూర్య వారి గాత్రానికి ముచ్చటైన సహకారమందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

# క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు



### మేం కోరుకునేది నియమాల ఆధారిత పాలన, సార్వభౌమ త్వాలను గౌరవిం చాల్సిందే: భారత్ పిఎం నరేంద్ర మోడీ

### జోబైడెన్, కిషిద సేవలకు కూటమి నేతల ప్రశంసలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని భారత ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. నియమాల ఆధారిత అంతర్జాతీయ పాలనకు, ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడానికి మాత్రం ఇది కట్టుబడి ఉంటుందని చెప్పారు. అమెరికాలోని విల్మింగ్టన్‌లో క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగిస్తూ పరోక్షంగా చైనాను ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన పరిస్థితిలో భాగస్వామ్య విలువల ఆధారంగా క్వాడ్‌తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యం. అన్ని అంశాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. ఆరోగ్య భద్రత, అధునాతన సాంకేతికతలు, వాతావరణ మార్పులు, సామర్థ్య పెంపు వంటి రంగాల్లో సమ్మిళిత చొరవలకు మేం అనేక సానుకూల చర్యలు చేపట్టాం' అని మోడీ వివరించారు.

**సహకారం.. తదుపరి అడుగులపై చర్చలు**

కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సముద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమయంలో పునరావాస చర్యల్లో సహకరించుకోవడం పైనా చర్చించుకున్నారు. ఉత్తర కొరియా పోకడపైనా ప్రస్తావనకు వచ్చింది. త్వరలో పదవీకాలాలు ముగియబోతున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిద ఈ కూటమికి అందించిన సేవలను నేతలు శ్లాఘించారు. 2025లో క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సంతోషకరంగా ఉందని మోడీ చెప్పారు. ఆయన విడివిడిగా జపాన్ ప్రధాని ఫిమియో కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ, హరిత ఇంధనం సహా మరిన్ని రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించారు. భారత్–జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంత శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.

**సంయుక్త ప్రకటన విడుదల**

సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మంచికి ఇదొక శక్తిగా నిలుస్తోందని, ఇండో–పసిఫిక్ ప్రాంతానికి సానుకూల ఫలితాలను అందిస్తుందని తెలిపింది. దాపరికం లేని అంతర్జాతీయ వ్యవస్థ, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. కేన్సర్‌పై మూకుమ్మడి పోరుకు సహకరించుకుంటామని తెలిపింది. ఇండో– పసిఫిక్ విద్యార్థుల కోసం 5లక్షల డాలర్ల ఉపకార వేతనాలు ఇస్తామని భారత్ ప్రకటించింది.

**సదస్సులో తడబడిన యుఎస్ ప్రెసిడెంట్ బైడెన్**

క్వాడ్ సదస్సులో మోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను..?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని గట్టిగా మరోసారి అడిగారు. ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటపడేందుకు వారు తంటాలు పడ్డారు. 'చైనా మనల్ని పరీక్షిస్తోంది' అంటూ మైక్ ఆన్‌లో ఉండగా ఆయన ఇతర నేతలతో చేసిన వ్యాఖ్య కూడా చర్చకు తావిచ్చింది.



# శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా దిసనాయకే ప్రమాణం

**కొలంబో, సెప్టెంబరు 23:** శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనురాకుమార్ దిసనాయకే ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి సచివాలయంలో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా శ్రీలంకకు అనురాకుమార్ దిసనాయకే తొమ్మిదో అధ్యక్షుడు. గత ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే సాధించిన ఆయన.. ఈ ఎన్నికల్లో మార్పు, అవినీతి వ్యతిరేక సమాజ నిర్మాణం వంటి నినాదాలతో విస్తృతంగా ప్రచారం చేసి అపూర్వ జనాదారణ పొందారు. ఎన్నికల ప్రసంగాల్లో గత పాలకుల అవినీతి, వైఫల్యాలను ఎత్తిచూపుతూనే జవాబుదారీతనం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

శ్రీలంక ఆర్థిక సంక్షోభం, రాజపక్సే రాజీనామా వంటి పరిణామాలతో ఏర్పడిన నాయకత్వ శూన్యత, ప్రజల్లో నిరుత్సాహం కమ్ముకొని ఉన్న పరిస్థితుల్లో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్న యువతను.. అవినీతి వ్యతిరేక వైఖరితో ఆకట్టుకున్నారు. ఆవిధంగా అవినీతిపై పోరాటమే ప్రచార అస్త్రంగా చేసుకొని 42.31 శాతం ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థి సాజిత్ ప్రేమదాస సమగి జనవేగయ (ఎస్‌జెబి)పై సంచలన విజయం సాధించారు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగగా ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలిప్రాధాన్య ఓట్లను లెక్కించినప్పటికీ అందులో విజయానికి అవసరమైన 50 శాతానికిపైగా ఓట్లు ఓ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధారించేందుకు రెండో రౌండ్‌కౌంటింగ్ చేపట్టారు. ఇందులో కుమార దిసనాయకే విజయం సాధించారు. మొత్తం 1.7 కోట్లమంది నమోదిత ఓటర్లలో 75 శాతానికిపైగా ప్రజలు ఓట్లు వేశారు. ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది.

**1987లో రాజకీయాల్లోకి..**

దిసనాయకే 1987లో మార్క్సిస్టు ప్రభావిత జనతా విముక్తి పెరమున (జెవిపి)లో చేరి, రాజకీయాల్లో ఆరంగేట్రం చేశారు. 1998 నాటికి పొలిట్‌బ్యూరోలో చోటు దక్కించుకున్నారు. 2000లో ఎంపిగా బాధ్యతలు చేపట్టారు. 2004లో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి జెఎన్‌పి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు.

# ప్రపంచ ఘర్షణల పరిష్కారంలో మీ కృషి ప్రశంసనీయం

### నరేంద్రమోడీ ఉక్రెయిన్ పర్యటనకు జోబైడెన్ కితాబు

## భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాలి: అమెరికా



### యుఎస్ ప్రెసిడెంట్ నివాసంలో ఇరువురు నేతల చర్చలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** యుద్ధ కల్లోలిత ఉక్రెయిన్‌సహా ప్రపంచవ్యాప్త సవాళ్లకు పరిష్కార విషయంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చూపిస్తున్న చొరవను అమెరికా అధ్యక్షుడు జో బైడెనన కొనియాడారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని సంస్కరించి భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం సహా అలాంటి సంస్థల్లో భారత్ అభిప్రాయం ప్రతిఫలించేలా మార్పులు చేసేందుకు అమెరికా అండగా నిలుస్తుందని ప్రకటించారు. అమెరికా పర్యటనకు వచ్చిన మోడీకి విల్మింగ్టన్‌లోని తన వ్యక్తిగత నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన బైడెన్ ఆయనతో జరిపిన చర్చల సారాంశాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ విలేకరులకు వెల్లడించారు. ఉక్రెయిన్ ఉద్రిక్తత చల్లార్చడం సహా అనేక ముఖ్యమైన అంశాలపై వేర్వేరు వ్యక్తులతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి శాంతియుత పరిష్కాం వైపే భారత్ నిలుస్తోందని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. సంక్షోభాన్ని కొలిక్కి తీసుకువచ్చేందుకు వ్యక్తిగతంగానూ తగినంత కృషి చేసేందుకు సిద్ధమని చెప్పారు. సెమీకండక్టర్లు, శుద్ధ ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారానికి వారు ప్రతిన బూనారు.

**భారత్ చొరవపై ప్రశంసల జల్లు**

ప్రధానంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరిపినా రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో పరిస్థి తులు చైనా ఆధిపత్య యత్నాలు వంటివీ ప్రస్తా వనకు వచ్చాయని ఈ భేటీ అనంతరం విడు దలైన వాస్తవాల పత్రం (ఫ్యాక్ట్‌షీట్) వెల్లడిం చింది. ఈ సందర్భంగా ప్రపంచ వేదికలపై భారత్ చొరవపై బైడెన్ అత్యంత సంతృప్తితో అభినందనలు తెలిపారని పేర్కొంది. జి–20, క్వాడ్ వంటి కూటముల ద్వారా సుసంపన్నమైన ఇండో–పసిఫిక్ ప్రాంతం కోసం ఎలాంటి దాపరికం లేనిరీతిలో భారత్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. పోలండ్, ఉక్రెయిన్‌లలో మోడీ పర్యటించి శాంతి సందేశం ఇవ్వడాన్ని, ఉక్రెయి న్‌కు మానవతా సాయం అందించడాన్ని బైడెన్ పలుమార్లు కొనియాడారని తెలిపింది. మాస్కో, కీవ్‌లలో చేసిన పర్యటనపై అగ్రరాజ్యాధిపతికి మోడీ వివరించినట్లు సమాచారం. ఉక్రెయిన్ విషయంలో భారత్ ఏమైనా శాంతి ప్రతిపాదన చేసిందా అనే ప్రశ్నకు మిస్రీ సమాధానమిస్తూ– అనేక రకాల మధ్యవర్తులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. సెమీకండక్టర్ల తయారీ విభాగం ఏర్పాటు, దేశ భద్రత, తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, హరిత ఇంధన అనువర్తనాలపైనా మోడీ, బైడెన్ చర్చించుకున్నారు. ఫోర్డు మోటార్ కంపెనీకి చెన్నైలో ఉన్న కర్మాగారాన్ని విదేశీ ఎగుమతులకు వినియోగించుకోవడం సహా పలు అంశాలను నేతలిద్దరూ ఆహ్వానించారు. అమెరికా నుంచి 30ఎంక్యూ–9బిడ్రోన్లను భారత్ కొనగోలు చేసే విషయంలోనూ సానుకూల అడుగులు పడుతున్నాయని బైడెన్ తెలిపారు. త్వరలో పదవీకాలం ముగియబోతున్న బైడెన్‌తో ఇదే చివరి సమావేశం కావడంతో కొంత భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. గత నాలుగేళ్లుగా ఇద్దరి మధ్య స్నేహబంధం కొనసాగింది.


ఇండో– పసిఫిక్ ప్రాంతంలో గర్భాశయ ముఖద్వార కేన్సర్‌పై పోరుకు 75 లక్షల డాలర్లు అందజేసేందుకు మోడీ హామీ ఇచ్చారు.

**మన భాగస్వామ్య బంధం బలమైనది**

భారత్‌తో అమెరికా భాగస్వామ్యం ఎంతో బలమైనది, సన్నిహితమైనది. చరిత్రలో ఎన్నడూ లేనంత గతిశీలమైనది కూడా. నేను, మోడీ ఎప్పుడు కలిసి కూర్చొన్నా సరికొత్త రంగాల్లో సహకారానికి ప్రయత్నిస్తుంటాం. ఈరోజు కూడా అదే జరిగిందని బైడెన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**మరింత పరిపుష్టత దిశగా అడుగులు**

పరస్పర ప్రయోజనకర అంశాల్లో భాగస్వామ్యాన్ని పరిపుష్టం చేసుకునే దిశగా చర్చలు ఎంతో ఫలప్రదంగా సాగాయి. నాకు చక్కని ఆతిథ్యం లభించింది. ఇండో–పసిఫిక్ ప్రాంతంతో పాటు ప్రపంచదేశాల సంబంధిత విషయా లపైనా ఇరువురం అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నామని మోడీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.



# అంతరిక్ష కేంద్రం కమాండర్‌గా వ్యోమగామి సునీతా విలియమ్స్ మళ్లీ ఎంపిక

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లో సునీతా విలియమ్స్ చిక్కుకున్న విషయం తెలిసిందే. 8 రోజుల మిషన్ కోసం వెళ్లిన ఆమె బోయింగ్ స్టార్‌లైనర్‌స్పేస్‌క్రాఫ్ట్ సమస్య వల్ల 8 నెలలుగా అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు ఆ స్పేస్ స్టేషన్‌కు కమాండర్‌గా మారింది సునీతా విలియమ్స్. రష్యా కాస్మోనాట్ ఓలెగ్ కోనెనెంకో ఆ కమాండ్‌ను సునీతాకు అప్పగించినట్లు నాసా ప్రకటించింది. కమాండర్ బాధ్యతలు అప్పగింత సమయంలో స్పేస్ స్టేషన్‌లో ఓ సెర్మనీ కూడా జరిగింది. కోనెనెంకో స్పేస్ స్టేషన్‌కు వెళ్లి ఏడాది కావసోనతంది. అతనితో పాటు ట్రేసీ డైసన్, నికోలయి చుబ్‌లు కూడా త్వరలో భూమికి తిరిగిరాను న్నారు. స్పేస్ స్టేషన్‌లోని మైక్రోగ్రావిటీ ల్యాబ్‌లో సునీతా వర్క్ చేస్తున్నది. మానవ, రోబోటిక్ మిషన్స్‌కు చెందిన టెక్నాలజీపై ఆమె సైంటిఫిక్ స్టడీ చేస్తున్నది. స్పేస్ స్టేషన్ కమాండ్‌ను సునీతా స్వీకరించడం ఇది రెండోసారి. 12 ఏళ్ల క్రితం కూడా ఆమె ఆ బాధ్యతలు నిర్వర్తించారు. స్పేస్ స్టేషన్‌లో భద్రతను చూసుకోవడమే ఆమె కీలక బాధ్యత అవుతుంది.

# పని ఒత్తిడిపై నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు వివాదాస్పదం



### ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్, శివసేన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యా సంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. చెన్నైలోని ఓ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతో పాటు వారికి పనిఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సిఎ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచివేస్తుందని పేర్కొన్నారు. అయితే కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకంఉంచితే దేవుడి అనుగ్రహం ఉంటే సహజంగానే క్రమశిక్షణ అలవడుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది అని నిర్మలాసీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మికతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు. క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడకుండా పని ఒత్తిడి జయించడం గురించి మాట్లాడటం పట్ల పలువురు సోషల్ మీడియా యూజర్లు సైతం నిర్మలా సీతారామన్‌ను నిందిస్తున్నారు. కార్పొరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడు మాత్రమే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని, కార్పొరేట్ శ్రమదోపిడీకి గురైన అన్నా సెబాస్టియన్ వంటి బాధలు పట్టవంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధితురాలికి అండగా నిలవాల్సిందిపోయి ఆమెదే తప్పన్నట్లు మాట్లాడటం సరికాదని వ్యాఖ్యనించారు. క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన ఛార్టర్డ్ అకౌంటెన్సీ డిగ్రీని పూర్తి చేసిన అమ్మాయికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం వీలైతే పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి చర్చించండి. లేదంటే సున్నిత అంశాల జోలికెళ్లకుండా ఉండండి అంటూ శివసేన నేత ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# కంగనవి నిరాధార ఆరోపణలంటూ మండిపడిన కాంగ్రెస్

### క్షమాపణ చెప్పాలని డిమాండ్

**సిమ్లా, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని బిజెపి ఎంపి కంగనా చేసిన ఆరోపణలను రుజువు చేయాలని లేదంటే నిరాధార ఆరోపణలు చేసినందుకు సోనియాకు క్షమాపణలు చెప్పాలని అనవసరమైన ఆరోపణలు చేసినందుకు సోనియాగాంధీకి క్షమాపణ చెప్పాలి. లేదంటే కంగనాపై పరువునష్టం దావా వేస్తాం అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ సవాల్ విసిరారు. ఎమర్జెన్సీ సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో బాధలో ఉన్న ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. హిమాచల్‌లోని మండీ ఎంపిగా ఉన్న కంగనారనౌత ఆ రాష్ట్ర ప్రభుత్వంపై ఇటీవల తీవ్రస్థాయిలో విరుచుకు





డిమాండ్ చేసింది. లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించింది. కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె మానసిక స్థితిని తెలియజేస్తున్నాయి. ఆమెకు పెద్దగా జ్ఞానం లేదని ఆమె వ్యాఖ్యల్లోనే తెలుస్తోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని చెప్పడం కంటే తెలివితక్కువ ప్రకటన మరొకటి ఉండదు. కనీసం ఒక్క రూపాయి దారి మళ్లించినట్లు నిరూపించాలి. లేదా ఇటువంటి నిరాధారమైన, పడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని ఆరోపిం చారు. ఆ డబ్బులతోనే ఎన్నికల్లో కాంగ్రెస్ ధారాళంగా ఖర్చుపెడుతోందని ఆక్షేపించారు. ఈ చర్యలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందని వ్యాఖ్యానించారు. ఇలా కంగనా చేసిన వ్యాఖ్య లను ఖండించిన కాంగ్రెస్ వాటిని నిరూపిం చాలని సవాల్ విసిరింది.

# 'కుల గణన' పేరు చెప్పడానికే భయపడుతున్న ప్రధాని

### ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపాటు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపిపై మండిపడ్డారు. బిజెపి బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. కులగణన పేరుచెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక బిజెపి ఎన్నిక అబద్ధాలు వ్యాప్తి చేసినా రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతి వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మహారాష్ట్రలో లోయలో పడిన బస్సు నలుగురు మృతి

**ముంబయి, సెప్టెంబర్ 23:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. అమరావతికి సమీపంలోని మేలేఘాట్ వద్ద ప్రయాణికులతో వెళుతున్న బస్సు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న మేలేఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రయాణికులతో అమరావతి నుంచి ధరణివైపు వెళుతోంది. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో సేమడోహ్ సమీపంలోని భూత్‌ఖోరా ప్రాంతంలో ప్రమాదకరమైన వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి లోయలోకి పడిపోయింది. ప్రమాదసయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూటీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



## స్పీకర్ అయ్యన్నకు హారతులు పట్టిన..

నర్సీపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

మీరు ఏ పార్టీకి చెందిన వారు అయినా నేను మనసులో పెట్టుకోను మీకేం కావాలో అందరూ కలిసి చెప్పండి వెంటనే మంజూరు చేస్తాను అని అభివృద్ధి పనుల మంజూరుపైహామీ ఇచ్చారు. సభాపతి అయ్యన్నపాత్రుడు ఆయన నాతవరం మండలం వెద్దిపాలెం గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడికి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు స్పీకర్ గోడకు అతికించారు. శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం స్టాల్స్ను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతోనే నేను ఈరోజు సభాపతిగా ఉన్నాను. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వందరోజులు పూర్తయ్యాయి అని అన్నారు. ఆయన గత ప్రభుత్వాన్ని అప్పుల్లోకి నెట్టింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వేల కోట్లు అప్పులు తీర్చుకుంటూ ఎవరూ చేయలేని పథకాలను అమలు చేశారు. అని వివరించారు. అదనంగా మెగా డిఎస్సీ ద్వారా 16,437 మందికి ఉద్యోగాలు కల్పించారని 65లక్షల మందికి పింఛన్లు పెంచిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. రైతులు అమ్మిన ధాన్యం బకాయిలను రూ.1,674కోట్లు మంజూరు చేశారని చెప్పారు. వెద్దిపాలెం గ్రామానికి రూ.10లక్షలతో రెండు సిమెంట్ రోడ్లు రూ.6.18కోట్లతో ఊరంతా డ్రైనేజి నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఇవే తన చివరి ఎన్నికలు అని ఇక పోటీ చేయను, తనకు ఓపిక ఉన్నంత వరకు ప్రజల రుణం తీర్చుకుంటా నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం అనకాపల్లి జిల్లా పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కరక సత్యనారాయణ మాజీ సర్పంచ్ లోకవరపు కల్యాణ్య నాయుడు,(బాబులు) నాతవరం మండలం టీడీపీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, జనసేన ఇంచార్జి సూర్యచంద్ర ఇతర ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నను కలిసిన ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ రమేష్

7వ పేజీ తరువాయి..

పరిధిలో రోడ్డు సేఫ్టీ వాహనాల ఇన్సూరెన్స్ సంబంధిత రికార్డులపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ సూచించారు. ప్రత్యేకంగా యువకులలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే దుకు స్థానిక కాలేజీలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. అలాగే రికార్డులు లేని వాహనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధికారిని ఆదేశించారు.

## సమిష్టి కృషితోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ : భీమిలి ఎమ్మెల్యే గంటా

మధురవాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతో ప్రజలను ఆరోగ్యంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులు నిజమైన హీరోలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుల కోసం మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు ఈసందర్భంగా మాట్లాడుతూ విజయవాడ వరదల్లో నీటిలో ఉంటూ ప్రజలు అంటువ్యాధులు బారిన పడకుండా పనిచేసిన జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది సేవలను ప్రశంసించారు. పరిశుభ్రత అనేది జీవన సరళిగా మారి ఆరోగ్యకరమైన సమాజం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్య వైద్యం తమ ప్రభుత్వానికి రెండు కళ్లుగా అభివర్ణించారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, కూటమి నాయకులు, కోరాడ రాజబాబు పిల్లా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా నిల్వలు తయారీ

7వ పేజీ తరువాయి..

బైండోవరు చేయాలని అధికారులను విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టీ ఆదేశించారు. బాణసంచా విక్రయాలు నిల్వలు తయారీ చేపట్టే వ్యాపారులు పాటించాల్సిన ముఖ్యసూచనలు : బాణసంచా నిల్వలు ,తయారీ విక్రయాలు చేసే వారి వద్ద తప్పనిసరిగా అనుమతులు కలిగి ఉండాలి బాణ సంచా గోడౌన్లు షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలి దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి ప్రతీ దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలెండర్లు తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలి మైనర్లు ను బాణసంచా నిల్వ తయారు విక్రయాలు చేసే కేంద్రాలు వద్ద పనుల్లో వినియోగించ కూడదు లైసెన్సు కలిగిన విక్రయదారులు లైసెన్సు లేని వ్యాపారులకు విక్రయించి తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి లైసెన్సు దారులే బాధ్యత వహించాలన్నారు. అనుమతి పొందిన దుకాణాదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలి.నిల్వలు తయారీకి అనుమతులు ఉన్నదీ లేనిదీ పరిశీలించాలని ఇతర రికార్డులను తనిఖీ చేయాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయాలు నిల్వలు తయారీ చేపట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు.

## స్వచ్ఛత హీ సేవాలో భాగంగా..

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

స్వచ్ఛత హీ సేవా 2024కార్యక్రమంలో భాగంగా విశాఖ పోర్ట్ అథారిటీ పరిపాలనా భవనంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్ డా.ఎం అంగముత్తు ఉప చైర్పర్సన్ ప్రధాన విజిలెన్స్ అధికారి విభాగాధిపతులు సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛత హీ సేవా భాగంగా పోర్ట్ పరిపాలనాభవనం దక్షిణ భాగంలో ఉన్న వృక్షాలను తొలగించి వేసి మొక్కల ను నాటడానికి ప్రణాళికలు రూపొందించారు పోర్టు అధికారులు ఇందులో భాగంగా నేడు 350వంద మొక్కలను పోర్టు అధి కారులు నాటారు. ఏ విఎస్ కాలేజీ విద్యార్థులు ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరోవైపు స్వచ్ఛతహీ సేవలో భాగంగా పోర్ట్ మంత్రి త్వ శాఖ పరిధిలోని అన్ని విభాగాలు అధిపతులతో షిప్పింగ్ కార్యదర్శి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పోర్టు అధికారులు వర్చువల్ విధానంలో ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమం స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా శుభ్రత పర్యా వరణ స్థిర త్వాన్ని ప్రోత్సహించడంలో పోర్టు అంకితభావాన్ని చాటిచెబుతుంది. ఈసమాచారాన్ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కార్యదర్శి వేణుగోపాల్ మీడియాకు విడుదల చేశారు.

## వయో వృద్ధుల సంక్షేమానికి కృషి

7వ పేజీ తరువాయి..

జరిగింది. ఈసందర్భంగా సీనియర్ సిటిజన్‌కమిటీ మెంబర్లు వారి యొక్క అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సీనియర్ సిటిజన్ కమిటీ మెంబర్లు వారి యొక్క అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ కు వివరించారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లకు ఆర్టీసీలో రాయితీలు హాస్పిటల్లో ప్రత్యేక రాయితీలు హాస్పిటల్లో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు బ్యాంకులలో వారికి లభించే సౌకర్యాలు ఇతర సంక్షేమాలపై కమిటీలో చర్చించారు. ఈకమిటీ సమావేశంలో పోలీసు వైద్య ఆరోగ్య శాఖ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనకాపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ డిప్యూటీ రూరల్ డెవలప్మెంట్ అధికారులతో పాటు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్లు కె వి గౌరీపతి, కాండ్రేగుల అప్పారావు, ఎస్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ సిస్టంను..

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఈస్టర్‌పవర్ డిస్ట్రిబ్యూషన్ పేరువాతే లిమిటెడ్ అధికారులతో ఎంపీ శ్రీభరత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన అండర్ గ్రౌండ్ సిస్టంను సిటీ మొత్తం పూర్తిచేయాలి అని సూచించారు. ఈసందర్భంగా ఏపిఈపీడిసిఎల్ అధికారులు సమన్వయంతో పని చేయడం వలన మంచి ఫలితాలు వస్తున్నాయి అని ఆయన అధికారులను కొనియాడారు. కేంద్రం నుంచి వస్తున్నారీ వాంప్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం ప్రధానమంత్రి కుసుమ్ సూర్యఘర్ యోజన తదితర కేంద్ర పథకాలు వివరాలు వాటి, స్థితిని తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో సోలార్ ఇతర పునరుత్పాదకాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అని అందుకు ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని కార్యక్రమాలకు చేపడతాం అని ఆయన హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో ప్రభుత్వం ద్వారా సబ్సిడీలు పొందుతున్న వారి వివరాలు గురించి ఆయన తెలుసుకున్నారు. అర్హులైన ప్రజలకు అన్ని సబ్సిడీలు అందాలి అని అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాలి అని ఆయన కోరారు.

## విశాఖ విజన్-2029 ప్రణాళికను రూపొందించాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర విజన్ 2047 యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రానున్న ఐదేళ్లలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధ్రిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖలు లక్ష్యాలను నిర్ధేశించుకుని వాటిని అమలు చేయడానికి నూతన ఆలోచనలతో జిల్లా విజన్‌యాక్షన్ ప్లాన్ కు రూపకల్పన చేయాలని సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర విజన్ 2047విశాఖ విజన్ 2029లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్రవిజన్ 2047లక్ష్యాలను అనుగుణంగా జిల్లా ఆర్థికాభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకొని వాటి లక్ష్యసాధనకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని పేర్కొన్నారు. జిల్లా విజన్ ప్రణాళికలో సర్వీస్ ఎకనామిక్ ప్రైమరీ సెక్టార్లపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యవ వైద్యం వ్యవసాయ అనుబంధ రంగాల్లో పురోగతి ఉండేలా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. రూరల్ డెవలప్మెంట్ నైపుణ్యాభివృద్ధి ప్లానింగ్ తదితర రంగాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. విశాఖ విజన్ రూపకల్పనలో జిల్లా ఆర్థికాభివృద్ధి తోపాటు ప్రతి ఏటా 15శాతం తలసరి ఆదాయం పెంచేలా శాఖలన్ని పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని శాఖల్లో 20నుంచి 25శాతం వరకు మరికొన్ని శాఖల్లో 15కంటే తక్కువ వృద్ధి ఉన్నప్పటికీ సగటున 15శాతం వృద్ధి ఉండేలా ముందస్తు ప్రణాళికలు రచించి గురువారం నాటికి విజన్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు జిల్లా విజన్ తోపాటు మండల విజన్ కూడా రూపొందించాలని ఆ మండలంలో వృద్ధి సాధించేందుకు గల అవకాశాలను పరిగణలోకి తీసుకొని ముందస్తు ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ స్పష్టంగా చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ జిల్లా రెవిన్యూ అధికారి కె మోహన్‌కుమార్, జీవీఎంసీ అడిషనల్ వర్మ, రెవిన్యూ డివిజనల్ అధికారి డి హుస్సేన్ సాహెబ్ జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్‌ల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని కార్మిక వ్యతిరేక విధానాలు ఆపాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. అఖిల భారత కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న బ్లాక్ డే సందర్భంగా సోమవారం జగదాంబ కూడలి బస్ స్టాప్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021 సెప్టెంబర్‌లో 4 లేబర్ కోడ్‌లను ప్రవేశ పెట్టిందని ,కొత్త లేబర్ కోడ్ లు భారతీయ పని రంగాలకు సరికాదన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని స్టీల్ ప్లాంటుకి సొంత గనులు కేటాయించాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం అక్టోబర్ 2,3,4 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే నవంబర్ నెలలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె అచ్చుతరావు, అధ్యక్షుడు ఎం.మన్మధరావు, సహాయ కార్యదిర్శ ఎస్.కె.రహెమాన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్,కార్యవర్గ సభ్యులు, బి.జగన్, ఐఎన్‌టియుసి భోగవిల్లి నాగభూషణం, సిఎఫ్‌టియు ఐ జాతీయ అధ్యక్షుడు ఎన్ కనకరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు , అధిక సంఖ్యలో కార్మికలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

### ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి -ఉక్కులో అఖిలపక్ష యూనియన్ ధర్నా

గాజువాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న దని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు ఆరోపించాయి. ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద సోమవారం కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని అన్నారు కార్మిక చట్టాలను కే ంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు. విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాలకు కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలే అని ఆరోపించారు. ఉక్కు కార్మాగారాన్ని తక్షణమే సెయిల్ లో విలీనం చేయాలని అలాగే పూర్తి సామర్థ్యం తో ఉక్కును నడపాలని డిమాండ్ చేశారు. ఈ థర్నాలో స్టీల్ ఏ ఐ టి యూసి అధ్యక్షులు కెఎస్‌ఎన్‌రావు అధ్యక్షతన జరిగన ఈ ధర్నాలో కార్మిక సంఘాల నేతలు డి ఆదినారాయణ జె అయోధ్యారామ్, మసేన్ రావు, సె రామకృష్ణ నీరుకొండ రామచంద్రరావు కె రాజబాబు, నరేష్ కుమార్, జి ఆనంద్, డి దేముడు, వై టి దాస్, యు రామస్వామి, వరసాల శ్రీనివాస రావు, దొమ్మేటి అప్పారావు మహాలక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాల్తేరు డివిజన్ కమిటీ సమావేశంలో కీలక అంశాలపై చర్చ

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త :

ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ కమిటీ సమావేశం సోమవారం నొవొటెల్ హొటల్‌లో జరిగింది. డివిజనల్ కమిటీ సమావేశం లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, డివిజన్ పరిధిలో ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొని పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విజయనగరం, చీపురుపల్లిలో అమృత్ భారత్ స్టేషన్ల కింద అభివృద్ధి పనుల పురోగతి, చీపురుపల్లి ఆర్.ఓ.బి. జరుగుచున్న పని (చీపురుపల్లి రాజాం రోడ్) పురోగతి. విజయనగరం జిల్లాలో గరివిడి, చీపురుపల్లికి అనుసంధానించే కొండ లక్ష్మీపురం గ్రామం ఎల్.సి.నెం.448 వద్ద లెవెల్ క్రాసింగ్ మూసివేత స్థితి. విజయనగరం జిల్లాలో గరుడుబిల్లి, గజపతినగరం మధ్య బొండపల్లి గ్రామం ఎల్.సి నెం.334 మరియు 335 వద్ద లెవెల్ క్రాసింగ్ల మూసివేత స్థితిపై చర్చించారు. అలాగే మన్యం జిల్లా పార్వతీపురం నుండి అంతర్ రాష్ట్ర రహదారిపై పార్వతీపురం కొమరాడ గ్రామం మధ్య నాలుగు లెవెల్ క్రాసింగ్లు మూసివేత స్థితి, బాతువ అండర్ పాస్ (బాతువ నుండి చీపురుపల్లి కనెక్టింగ్ రోడ్డు) వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంపై చర్చ, ఫుట్ ఓవర్ బ్రిడ్జిని సిగడాం స్టేషన్లోని ప్లాట్ఫాం నెం. 3 నుండి 4 వరకు పొడిగింపు, బాతువ ప్యాసింజర్ హాల్ట్ అభివృద్ధి, బొబ్బిలి స్టేషన్లో గుడ్స్ వ్యాగన్ల లోడింగ్ అన్లోడింగ్ ఇటీవల కోమటిపల్లికి మార్చబడింది, బొబ్బిలి లేదా సీతానగరం స్టేషన్లలో గూడ్స్ వ్యాగన్ల లోడింగ్ అన్లోడింగ్ను పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థించారు. చీపురుపల్లి స్టేషన్ వద్ద కోణార్క్ ఎక్స్ప్రెస్., ఫలుక్ నామా ఎక్స్ప్రెస్., యశ్వంతపూర్ ఎక్స్ప్రెస్., బి.బి.ఎస్-టి.పి.టి. ఎక్స్ప్రెస్ కోసం నిలుపుదల చేసే స్టాపులు అవసరమని చర్చించారు. జి.సిగడమ్ స్టేషన్లో, బ్రహ్మపూర్ ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ను ఆపడంపై చర్చ, తిరుమల, గోదావరి ఎక్స్ప్రెస్ లు విజయనగరం వరకూ పొడిగింపు, చీపురుపల్లి - రాజాం పాలకొండ పలాస ప్రతిపాదిత లైన్ స్టేటస్ ఆఫ్ డి.పి.ఆర్, విశాఖపట్నం నుండి విజయనగరం వరకు ప్రస్తుతం నడుపుతున్న డి.యం. పాసింజరు ట్రైన్ సాలూరు వరకు పొడిగింపుపై చర్చించారు. పలాస-విశాఖపట్నం విశాఖపట్నం స్టేషన్ కు ఉదయం 8:30 గంటలకు చేరే విధంగా టైమింగ్స్ మార్చాలని, ఉద్యోగులు వారి ఉద్యోగాలకి సకాలంలో చేరేందుకు ఈ ట్రైన్ సహాయపడుతుందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వందే భారత్ (విశాఖపట్నం- రాయపూర్) బొబ్బిలి జంక్షన్ లో హాల్ట్ చేయాలని కోరారు. విశాఖపట్నం-రాయపూర్ ట్రైన్ పాత టైమింగ్ పునరుద్ధించాలని కోరారు. పాసెంజర్ ట్రైన్ విజయనగరం నుండి రాయగడ వరకు ఉదయం 6 గంటలకు వేయాలని కోరారు. పొందూరు-దూసి మధ్యలో గల గేట్ ని తొలగించి ఫ్లై ఓవర్ నిర్మించాలని, పలు అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో వాల్తేర్ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

## 26న మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ తేదీలను మింత్రా ప్రకటించింది ఈ 26సెప్టెంబర్ లో ప్రారంభం అవుతున్న బీఎఫ్ఎఫ్ ఎడిషన్‌కు బోట్ టైటిల్ స్పాన్సర్‌గా ఉంది. ఈ ఉత్సవం సుమారు 3.4 మిలియన్ స్టైల్స్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తోందని ప్రముఖ బ్రాండ్‌లు పాల్గొంటాయి కేటగిరిలోని ఉత్పత్తుల శ్రేణితో ఎంపికల కోసం వినియోగదారులుతప్పనిసరిగా ఎక్కువ సమయం కేటాయించవలసి ఉంటుంది. విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందించే వివిధ కేటగిరీల పరిధిలో నమ్మశక్యం కాని డీల్స్‌తో అందుబాటులోకి వస్తున్న ఈ పండుగ సీజన్ కోసం వినియోగదారులు చాలా ఉత్సాహంగా ఆసక్తిగా వేచి చూస్తున్నారు. ఆఫర్లతో వినియోగదారులను ఆహ్లాదపరిచేందుకు మింత్రా గత పండుగ సీజన్ నుంచి 3700కొత్త బ్రాండ్‌లను జోడించింది.

## స్వచ్ఛతా హీ సేవా- శుభ్రత పాటించటమే నిజమైన సేవా

మధురవాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

గవర్నమెంట్ వారి ఉత్తర్వులు మేరకు స్వచ్ఛతాహీ సేవా 2024 శుభ్రత పాటించటమే నిజమైన సేవా కార్యక్రమం విశాఖ జిల్లాలో గల ఏడు ప్రదేశాలలో గాజువాక, పురుషోత్తపురం, మధురవాడ, యుపిహెచ్‌సిలక్ష్మీనగర్, యుపిహెచ్ కొబ్బరితోట, అక్కయ్యపాలెం, ఇసుకతోట, ఆవరణలో సానిటరీ వర్కర్స్ కొరకు వైద్య శిబిరం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటలవరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ విశాఖ వారు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. తదుపరి ఇ వైద్య శిబిరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చీఫ్ మెడికల్ ఆఫీసర్ జిపిఎంసి, జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయం అధికారి , టీచింగ్ అసుపత్రుల సూపరింటెండెంట్ వారిని అనుసంధానించి ఏడుగురు తో కూడిన స్పెషలిస్ట్ వైద్యులను స్టాఫ్ నర్స్‌లు పారామెడికల్ ఇతర సిబ్బంది తో కూడిన మెడికల్ టీమ్స్ నియమించారని ఉచితంగా మందులు ల్యాబ్ టెస్టు చేయదురని, అత్యవసర కేసులను రిఫర్ చేసి కింగ్‌జార్జ్ హాస్పిటల్ నందు గాని డైరెక్టర్ ఆఫ్ సెంకడరీ హెల్త్ ఉచితంగా చేయుదురు. ఏడు అసెంబ్లీ నియోజకవర ంలో జివిఎంసీ పంచాయితీ , అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేయచున్న సానిటరీ వర్కర్స్ ఇయొక్క ఉచిత వైద్య శిబిరం ను వినియోగించుకోవలిసినదిగా జిల్లా కలెక్టర్ , కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ సెంకడరీ హెల్త్ కోరారు.

## 12వ వార్డులో సామాజిక భవనానికి శంకుస్థాపన

### ముఖ్యఅతిథులుగా ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి



ఆరిలోవ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల సంతపాలెంలో సామాజిక భవనం అదనపు అంతస్తుకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి ధులుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం పూజ కార్యక్రమాలతో వారి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి 30 లక్షల జీవీయంసీ నిధులతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్, ఒమ్మి సన్యాసిరావు, జనసేన నాయకులు దూళి రఘు, రాగతి అచ్యుతరావు, గాడి సత్యం, గ్రామ సంఘం సభ్యులు దొక్కరి రాజు, కార్యదర్శి గుడేల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ టాలెంట్ ప్రతిభా పురస్కారాలు



జగదాంబ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

నగరంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీవరసిద్ది వినాయక మహోత్సవాల్లో 24 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి 24 రోజులు ఉత్సవాల సందర్భంగా లోకల్ టాలెంట్ ప్రతిభా పురస్కారాలు-2024 కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్,ఉపకార చారిటబుల్‌ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్లఅచ్యుతరావు ముఖ్యఅతిధిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం కంచర్ల అచ్యుతరావు వికృతచేష్టల వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయరాదన్నారు. హనుమాన్ యూత్ చక్కగా ఉత్సవాలు జరపడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. లోకల టాలెంట్ ప్రతిభా పురష్కారాల్లో భాగంగా 203-24 విద్యాసంవత్సరంలో పదో తరగతి,ఇంటర్‌లో అధికశాతం మార్కులు సాధించిన విద్యార్థులకు కంచర్ల అచ్యుతరావు ప్రతిభా పురస్కారాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఉపకార్‌చారిటబుల్‌ట్రస్ట్ మేనేజర్ సుధీర్, హనుమాన్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్లిప్ కార్ట్‌బిగ్ బిలియన్ నథింగ్ సీఎంఎఫ్ ఉత్పత్తి శ్రేణిపై రాయతీలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

లండన్‌కి చెందిన వినియోగదారు టెక్ బ్రాండ్ నథింగ్ హెచ్ 2024లో 567శాతం వృద్ధితో దేశంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్ ఫోన్ బ్రాండ్‌గా నిలిచింది. రాబోయే ఫ్లిప్ కార్డు బిగ్ బిలియన్ డేస్ కోసం సరికొత్త అత్యంతగా కోరుకునే నథింగ్ సిఎంఎఫ్ ఉత్పత్తులపై గొప్ప డిస్కౌంట్లను ప్రకటించింది. నథింగ్ ఫోన్ దఫోన్ (2ఏ) 45డబ్ల్యూ వేగవంతమబైన ఛార్జింగ్ తో డైమన్సిటి 7200ప్రొ ప్రాసెసర్ 5వేల ఎంఎహెచ్ బ్యాటరీ ఫీచర్స్ ను కలిగి ఉంది. దీనికి ఎమ్సీప్లస్ 50ఎమ్పీ రియర్ కెమేరాలు 32ఎమ్పీ ఫ్రంట్ కెమేరా 1,300నిట్స్ పీక్ బ్రైట్ నెస్‌తో 6.7అమోలెడ్ డిస్ ప్లే, 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్ ఉన్నాయి. ఆండ్రాయిడ్ 14తో నథింగ్ ఓ ఎస్ 2.6పై పనిచేసే ఇది మెరుగైన విడ్జెట్స్ఏఐ ఇల్ ఫీచర్స్ ను అందిస్తుంది. దీంతోపాటు నథింగ్ ఫోన్ (2ఏ) ప్లస్ విభిన్న శ్రేణి ఫీచర్లతో అందుబాటులో ఉంది సిఎంఎఫ్ ఫోన్ 1మీడియా టెక్ డైమన్సిటి 7300 5జీ ప్రో. ను కలిగి ఉంది. సిఎంఎఫ్ వేగం నమ్మకం సామర్థ్యం కోసం నథింగ్ తో సహా ఇంజనీర్డ్ చేయబడిన భారతదేశంలోని మొదటి ఫోన్ సిఎంఎఫ్ వాచ్ ప్రో తదితర ఉత్పత్తులపై భారీ రైతులు ఫ్లిప్కార్ట్ ప్రకటించింది.

## 'ఇది మంచి ప్రభుత్వం' పై ప్రజలకు అవగాహన



జగదాంబ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

'ఇది మంచి ప్రభుత్వం' కార్య క్రమంలో భాగంగా 55వ వార్డు గంగన్ననగర్‌లో రాష్ట్ర తెలుగుమహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ప్రవేశపెట్టిన పథకాల గురించి ఇంటింటికి వెళ్ళి ప్రజలకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జి.వీరుబాబు, జోగారావునగర్ సచివాలయం సెక్రటరీలు చైతన్య, సోభన్ పాల్గొన్నారు.

## భారీ సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వత్రం

అగనంపూడి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

అగనంపూడి బ్రహ్మకుమారిస్ దివ్య జ్యోతిభవన్లో మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరగని రీతిలో 108మంది పుణ్య దంపుతులచే సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉచితంగా బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ ముఖ్య కేంద్రం మౌంట్‌అబూ నుంచి విచ్చేసిన ప్రవచన కర్త రాజయోగి బికే మంజూనాథ్ బాయిజీ శ్రీసత్యనారాయణ స్వామి వ్రత కథా ప్రవచనం కడు నిగుడు రహస్యాలను విడమర్చి వివరించారు. విశాఖ జిల్లా బ్రహ్మకుమారస్ కోఆర్డినేటర్ రాజయోగి బికే సోమేశ్వర అక్కయ్య మాట్లాడుతూ వత్రం తమ ఇంట్లో చేసుకుంటే తమ కుటుంబానికి మేలు జరిగుతుందని ఈ సంకల్పవ్రత కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ ప్రజా శ్రేయస్సుకు లోకకళ్యాణ నిమత్తం పుణ్యవత్రాలు నిర్వహించడం అదృష్టమని అన్నారు. దివ్య జ్యోతి భవనం ఇంచార్జి బికే రామకోటి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు జి పూర్ణానంద శర్మ విందుల రాజు మెట్రో ఫార్మా ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, వసుధా క్వాలిటీ మేనేజర్ శ్రీనివాసరావు, ఫార్మాసిటి కాలనీ గ్రంధాలయ వ్యవస్థాపకులు దాసరి శ్రీనివాస్ అనకాపల్లి బ్రహ్మకుమారి ఇన్చార్జ్ బీకే సత్య గాజువాక బ్రాంచ్ బికే మమత బికే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల మరింత అందాన్నిచ్చే జ్యుయలరీ ప్రదర్శన

జగదాంబ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

వసుంధర డైమండ్ రూఫ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం పార్క్ హోటల్లో డైమండ్ ఆభరణాల ప్రదర్శనను ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ శశిప్రభ జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్‌ప్రెసిడెంట్ శ్రీదేవి తొట్టెంపూడి మాట్లాడుతూ సరికొత్త డిజైన్లు, లేటెస్ట్ మోడల్స్‌తో కూడిన డైమండ్ ఆభరణాలను సరసమైన ధరల్లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు.వధువులకు మరింత అందాన్నిచ్చే ఆభరణాలు, పార్టీలకు ప్రత్యేక డిజైన్‌లతో కూడిన డైమండ్ జ్యువలరీలకు మహిళల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. మహిళలకు ప్రోత్సాహం అందించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు శ్రీదేవి తొట్టెంపూడి వివరించారు. ఈ సందర్భంగా ఇక్కడే సిరి అటెలిర్ పేరిట బొటిక్ ప్రారంభించారు.ఈ ప్రదర్శన మంగళవారం కూడా ఉంటుందని తెలిపారు.


న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

కోటవురట్ల, ఎస్.రాయవరం, పాయకరావుపేట, రావికమతం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 30-09-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం : 9848306312


## జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం పనితీరుపై విచారణ చేపట్టాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి టెండర్ల ప్రక్రియలో పాల్గొనకూడదని , ఆయినప్పటికీ వాళ్ల భార్యల పేరుతో నామమాత్రం గా పనులు చేస్తూ భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇద్దరు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులపై తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ ఆరోపించారు. మరోవైపు వీరికి జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం అధికారుల నుంచి సంపూర్ణ సహకారాలు అందుతున్నాయని మొత్తం అక్రమాల విచారణ చేపట్టాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఎంఎన్‌హరేంద్రప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ పర్మనెంట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు అనే వ్యక్తి లక్ష్మిగాయత్రి ఎంటర్ప్రైజెస్ పేరిట ఆయన భార్య లీలారాణీ పేరుతోనూ విశాఖ నగరంలోని పచ్చదనాన్ని పరిరక్షిస్తామనే కోట్లాది రూపాయలమేర జీవీఎంసీ నుంచి పొందుతున్నారని తీవ్ర ఆరోపణ చేశారు. నగర బ్యూటిఫికేషన్‌సంబంధించి 60 ఫ్యాకేజీలకు గాని లక్ష్మి గాయత్రి ఎంటర్ప్రైజెస్ 19 ప్యాకేజీలు, లీలారాణీ పేరిట 21, ప్యాకేజీలను జీవీఎంసీ అధికారులతో కుమ్మక్కైలబ్ది పొందుతున్నారని ఆరోపించారు. ఒక అధికారి ఒకే చోట ఎక్కువ కాలం పని చేయడం వల్ల సాధారణంగా కాంట్రాక్టర్లు ఉన్నప్పటికీ కేవలం స్టీల్ ప్లాంట్ లో శాశ్వత ఉద్యోగులుగా చేస్తున్న ఆ ఇద్దరు వ్యక్తులకుసంబంధించిన సంస్థలకే కాంట్రాక్టులు దక్కడం అదికూడా అత్యధిక ప్యాకేజీలు దక్కడం అనుమానాలకు తావిస్తోందని ప్రస్తావించారు. ఈ నేపధ్యంలో జీవీఎంసీ ఉద్యానవన విభాగంలో అక్రమాల ఆరోపణల పైపూర్తి స్థాయిలో విచారణ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్ కు విజ్ఞప్తి చేశామన్నారు. అప్పటివరకు తాగా నిర్వహించాల్సి ఉన్న టెండర్ల ప్రక్రియ నిలిపివేయాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్పార్‌నికుంజ్, వి.వెంకటేశ్వరరావు, వి.వంశి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుడికి 'ఎలయన్స్‌క్లబ్' ఆర్థిక సహాయం



జగదాంబ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

గ్రామీణ క్రీడాకారుడికి అంతర్జాతీ తైక్వాండో పోటీల్లో పాల్గొనడానికి ఎలయన్స్‌క్లబ్-150 తరుపున ఎలయన్స్ గవర్నర్ దండెంపోలారావు సమక్షంలో ఎలయన్స అంతర్జాతీయ స్థాయి పూర్వాధ్యక్షులు బి.తిరుపతిరాజు చేతుల మీదుగా రూ60 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని క్రీడాకారుడు ములపర్తి ప్రకాశరావుకు అందచేసారు. ములపర్తిప్రకాశరావు ఈనెల 27వ తేదీన మలేషియాలో అంతర్జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న తైక్వాండో ఛాంపియన్షిప్‌పోటీల్లో పాల్గొననున్నారు. తైక్వాండో క్రీడలో ఛీఫ్ కోచ్ డాక్టర్ పాండ్రంగి రుక్మాకర్‌రావు వద్ద ఉచితంగా శిక్షణ పొంది గతంలో ఎన్నో జాతీయస్థాయి విజయాలు సాధించి రజిత,కాంస్యపతకాలను సాధించాడు.అనంతరం అంతర్జాతీయస్థాయిలో తైక్వాండో పోటీల్లో పాల్గొని ఈసారి స్వర్ణపతకం సాధించి భారతదేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాలని ఆశీస్సులు ఇచ్చారు.తనకు ఆర్థిక సహాయం అందచేసిన ఎలయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ 105 ప్రతినిధులకు క్రీడాకారుడు ప్రకాశరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో ఛీఫ్ కోచ్ రుక్మాకర్రావు, ఎలయన్స్‌క్లబ్‌ప్రతినిధులు మట్టపల్లి విశ్వేశ్వరరావు, డిఆర్‌కె.రావు, కె.చంద్రశేఖరరావు, ఎ.ఉషారాణి,ప్రముఖ ఆధ్యాత్మికేత్త ఎంవి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గెలాక్సీ ఎస్,ఎం,ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై ప్రత్యేక ఆఫర్స్

ఆరిలోవ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, సామ్‌సంగ్ తమ ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్,ఎం,ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై ఎన్నడూ చూడని ధరలను ప్రకటించింది. ప్రత్యేక ధర కస్టమర్‌లు గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేసినప్పటి నుండి అందుబాటులో ఉన్న అత్యుత్తమ ధరలకు సొంతం చేసుకోవడానికి అనుమతిస్తుంది. గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఈ, ఎస్ 23, ఎస్ 23 ఎఫ్ఈ అసలు ధర రూ.54999 కాగా కేవలం రూ.27999 వద్ద అందుబాటులో ఉంటుంది. అదే విధంగా గెలాక్సీ ఎస్ 23 అసలు ధర రూ.74999 నుండి ఇప్పుడు కేవలం రూ. 37999కి అందుబాటులోకి వచ్చింది. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, గెలాక్సీ ఎస్ 23ఎఫ్ఈ భారతదేశంలో రూ. 30000 కంటే ఎక్కువ ధరలో అమ్ముడవుతున్న ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లలో మొదటి స్థానంలో ఉంది.



వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ 2 BHK (940 sft) Flat in 4th Floor, West Facing, Sector 9, MVP Colony for Sale. 5 year old. Genuine Buyers only. Contact: 6309119453. Brokers Excuse.
(Ro.No.24646)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 24 సెప్టెంబర్ 2024

## స్పీకర్ అయ్యన్నను కలిసిన ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ రమేష్



నర్సీపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఎన్.రమేష్, అధికారిగా బాద్యతలు చేపట్టిన అనంతరం ఆయన సోమవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసమావేశంలో నర్సీపట్నం మిగతా 6లో

## స్వచ్ఛత హీ సేవాలో భాగంగా పోర్ట్‌లో మొక్కలు నాటడం, ప్రతిజ్ఞ



6లో

### స్పీకర్ అయ్యన్నకు హారతులు పట్టిన
## చెర్లోపాలెం మహిళలు



6లో

## వాల్తేరు డివిజన్ కమిటీ సమావేశంలో కీలక అంశాలపై చర్చ




6లో

విజయనగరం, చీపురుపల్లిలో అమృత్ భారత్ స్టేషన్ల కింద అభివృద్ధి పనుల పురోగతి

### బాణసంచా నిల్వలు తయారీ
## విక్రయాలకు అనుమతులు తప్పనిసరి




విశాఖపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి విజయనగరం శ్రీకాకుళం, పార్వతీపురం, మన్యం అల్లూరి సీతరామారాజు జిల్లాల ఎస్పీలను సోమవారం విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ ఆదేశించారు.ఈ సందర్భంగా విశాఖ రేజంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది విశాఖ రేంజ్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. బాణసంచా నిల్వలు తయారీ విక్రయాలు జరిపే వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని నిఘా ఏర్పాటుచేయాలన్నారు. బాణసంచా నిల్వలు విక్రమాలు, తయారీ చేసే అనుమతులు ఉన్న గోడౌన్లు షాపులు వద్ద భద్రత ప్రమాణాలు లేనిది రక్షన చర్యలు చేపడుతున్నది లేనిది పరిశీలించాలని అధికారులతో జాయింట్ తనిఖీలు నిర్వహించాలని బాణసంచా విక్రయాలు నిల్వలు తయారీకి అనుమతులు ఉన్నది లేనిది పరిశీలించాలని ఇతర రికార్డు లను తనిఖీ చేయాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయాలు నిల్వలు తయారీ చేపట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అనధికారికంగా బాణసంచా తయారీ విక్రయాలు నిల్వలు చేపట్టే వారిని ముందుగా గుర్తించి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు వద్ద మిగతా 6లో

విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి

### అండర్ గ్రౌండ్ సిస్టంను
## త్వరితగతిన సిటీ మొత్తం పూర్తి చేయాలి: ఎంపీ శ్రీభరత్



6లో

ఏపిఈపీడీసిఎల్ అధికారులతో సమీక్ష నిర్వహణ -ప్రధానమంత్రి సూర్యగర్ యోజనలో మరింత మందిలబ్దిదారులను చేర్చాలని సూచన

## సమిష్టి కృషితోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ : భీమిలి ఎమ్మెల్యే గంటా



6లో

## సింహాచలం ప్రసాదానికి విశాఖ డెయిరీ నెయ్యి



సింహాచలం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

సింహాచలం సింహాద్రి అప్పన్న ఆలయంలో లడ్డూల తయారీ, దీపారాధన, ఇతర అవసరాలకు వినియోగించేందుకు తాత్కాలికంగా విశాఖ డెయిరీ నెయ్యి కొనుగోలు చేయాలని దేవాదాయ అధికారులు నిర్ణయించారు. దేవస్థానం స్టోర్లో ఈనెల 21న ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి నెయ్యిని సీజ్ చేశారు. ప్రస్తుతం రోజుకు 25వేల నుంచి 30వేల లడ్డూలు విక్రయిస్తారు సోమవారం వంద డబ్బాల విశాఖ డెయిరీ నెయ్యి 1500కేజీలు దేవస్థానానికి రానుంది.

## విశాఖ విజన్-2029 ప్రణాళికను రూపొందించాలి

టీడీపీలో ప్రతి ఏటా 15శాతం వృద్ధి సాధించాలి -సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



6లో

## నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

బ్లాక్ డే కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతల డిమాండ్ 6లో

## వయో వృద్ధుల సంక్షేమానికి కృషి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి



అనకాపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

జిల్లాలో వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో వయో వృద్ధులు తల్లిదండ్రుల సంక్షేమం మెయింటినెన్స్ కమిటీ సమావేశం విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన మిగతా 6లో

## జీవీఎంసీ రెవెన్యూలో ఏడేళ్లుగా తిష్ట వేసిన అవినీతి అధికారి



9లో



కోర్టు కేసులను నీరు గార్చడంలో దిట్ట

-గాజువాక నుంచి ప్రారంభం అయిన దందా

-శాఖోపశాఖలుగా విస్తరిస్తున్న వైనం

## రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..



9లో

ఈ అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డుకట్ట వేసేవారు లేరా...!

అధికారులకు తలనొప్పిగా మారిన ఇసుక రవాణా

## కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి -ఉక్కులో అఖిలపక్ష యూనియన్ ధర్నా



6లో

### జీవీఎంసీ టౌన్ ప్లానింగ్‌లో
## భారీ దోపిడి

కాసుల్లో మునిగి తేలుతున్న జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారులు

-కనీసం దృష్టి సారించని ఉన్నతాధికారులు




9లో

## రామవరంలో పేదలకు బియ్యం పంపిణీ



ఆనందపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
రామవరం గ్రామంలో మేము సైతం సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు బియ్యం పంపిణి చేశారు. సొసైటీ సభ్యుడు గనిశెట్టి రాము ఇటీవల మృతి చెందారు. అతని జ్ఞాపకార్థం మేము సైతం సొసైటీ సభ్యులు 10 మంది పేదలకు బియ్యం అందజేశారు. మేము సైతం సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకట అప్పారావు, కార్యదర్శి అప్పారావు మాట్లాడుతూ రాము గారి మరణం సొసైటీ కి తీరని లోటని సొసైటీ నిర్వహించే అన్ని సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్య క్రమం లో మేము సైతం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కిరెడ్డి దేముడుబాబు, ఉపాధ్యక్షుడు అక్కిరెడ్డి పెంటయ్య సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు గుడిలోవ విద్యార్థులు



ఆనందపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :
మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహార్ విద్యాలయం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యా భారతి ఆధ్వర్యంలో ఈనెల 22 న కర్ణాటకలో జోనల్ స్థాయి అండర్ 17 హ్యాండ్ బాల్ పోటీలలో బాలుర జట్టు విజయం సాధించింది. జట్టు సభ్యులు నవంబర్ 10 నుండి 13 వరకు రాజస్థాన్‌లోని ఖుర్జ్‌లో జరగనున్న జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొననున్నారని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## అన్ని రంగాలకు ఏఐ సాంకేతికత ఆవశ్యం



ఆనందపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :
మారుతున్న కాలానుగుణంగా అన్ని రంగాలకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్( ఏఐ) సాంకేతికత అవశ్యమని పూణే కు చెందిన ఎంఐటి నిపుణుడు పి. సాయి ప్రసాద్ చెప్పారు. మండలంలోని సొంట్యాంలో ఉన్న ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో వారం రోజుల పాటు జరిగే ఏఐ సిటీ, ఆటల్ ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ కార్యక్రమాన్ని ఆయన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత ప్రస్తుత రోజుల్లో ఎంతో పరిణితి సాధించిందని , అన్ని రంగాలలోనూ ఆ సాంకేతికత అవసర మవుతోందని చెప్పారు. ఏఐను సమర్థవంతంగా వినియోగించుకొని కొత్త ఆవిష్కరణలు ఎలా చేయాలి అన్న అంశంతో పాటు ఇతర అప్లికేషన్లు వినియోగం పై విద్యార్థులకు వివరించారు. కళాశాల కార్యదర్శి డా. ఎన్ ప్రసాద రాజు, ప్రిన్సిపాల్ డా. ఎస్. శంభు ప్రసాద్, కో-ఆర్డినేటర్ డా.ఎస్. శిరీష, డా.రాంకుమార్ పాల్గొన్నారు.

## గొడిచెర్లలో అంతర్జాతీయ సంజ్ఞాభాష దినోత్సవం



నక్కపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:
ప్రార్థనా సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొడిచెర్ల విద్యార్థులకు ప్రపంచ సంజ్ఞా భాష దినోత్సవం కోసం ప్రత్యేక ఉపాధ్యాయు రాలు షేక్ యాస్మిన్ సోమవారం పూర్తిస్థాయిలో వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి కోసం తప్పుగా మాట్లాడితే పుట్టగతులుండవు

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి, ప్రభాతవార్త:
అతి పవిత్రంగా ప్రపంచవ్యాప్తంగా కొలిచే తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి విషయంలో తప్పుడుగా మాట్లాడే వారు ఎవరికైనా పుట్టగతులు ఉండవని లడ్డు విషయంలో కూడా కల్తీ చేశారంటే ఒక్కసారి ప్రతి ఒక్కరు ఆలోచించాలని తిరుపతి ప్రసాదానికి ఎంతో ప్రాధాన్యత ఉందని దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో వంద రోజులు పరిపాలన ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఇది మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, అందులో భాగంగా మీ ముందుకు వచ్చానని వంగలపూడి అనిత అన్నారు. ఎస్. రాయవరం మండలం ధర్మవరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సోమవారం అనితమ్మ శ్రీకారం చుట్టారు ముందుగా పొలం పిలుస్తుంది గోడపత్రికను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విడుదల చేశారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కొద్దిరోజుల్లోనే నిరుద్యోగ సమస్య తీరబోతుందని మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో గంజాయి, సారా, మద్యం, ఇసుక విషయంలో ఏ ఒక్కరు తప్పు చేసిన ఎటువంటి వారు తప్పు చేసిన నాయకులు ఫోన్ చేసిన పోలీసులు స్పందించొద్దు అని ఘాటుగా చెప్పారు చిన్నపిల్లలు గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారని, తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి ఎండిఓ సత్యనారాయణ, ఎమ్మార్వో విజయకుమార్, జనసేన నాయకులు తోట నగేష్, గెడ్డం బుజ్జి ,నాయకులు మండల పార్టీ అధ్యక్షులు అమలుకంటి అబద్ధం, రాష్ట్ర కార్యనిర్వాణ నాయకులు గుర్రం రామకృష్ణ ,టిడిపి మాజీ అధ్యక్షులు వెంకటరాజు, నవీన్ రాజు ,అల్లు నరసింహమూర్తి, వ మ్మవరం బుజ్జి, మాజీ ఎంపీపీ కందులు వెంకటేశ్వరరావు, పి నపోతుల గణేష్, కూటమి నాయకులు, తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ సంజ్ఞా భాషా దినోత్సవం



గొలుగొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:
అంతర్జాతీయ సంజ్ఞా భాషా దినోత్సవం హైస్కూల్లో సోమవారం నిర్వహించారు. ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిరాల మాణిక్యం ఆధ్వర్యంలో సంజ్ఞా (సైన్ భాష)ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం తోటి ఉపాధ్యాయులు మాణిక్యాన్ని ప్రశంసించారు. ఇటువంటి పిల్లలకు సంజ్ఞా భాష ద్వారా తెలియజేయడం అభినందనీయమని అన్నారు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అభినందించారు.

## కాలుష్య సమస్యపై జీవీఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు



అనందపురం సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
గ్రేటర్ విశాఖపట్నం పరిధిలో ఉన్న పరిశ్రమల కాలుష్యం వల్ల మన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆనందపురం మండలం బోయిపాలెం గ్రామస్తులు సోమవారం కమిషనర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ 5 వ వార్డు పరిధిలో ఉన్న ఎస్ కే బిగ్ స్టార్ కంపెనీ వల్ల కాలుష్యానికి గురవుతున్నామని వివరించారు. రొయ్యలు ప్రాసెసింగ్ తర్వాత ఏర్పడే వ్యర్థాలను గ్రామ సమీపంలో పారబోయడం వలన దుర్గంధం వెదజల్లుతోందని అలాగే నురగతో కూడిన మురుగు నీటిని విచ్చల విడిగా విడిచిపెట్టడంతో భూగర్భ జలాలు కలుషితమై అనారోగ్యాలకు గురవుతున్నామని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కంపెనీ జీవీఎంసీ పరిధిలో ఉండడం వలన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జాతీయ రహదారి నుంచి గంభీరం రిజర్వాయర్ వరకు గల 80 అడుగుల రోడ్డులో సిమెంట్ కాంక్రీట్ వ్యర్థాలు, భవనాలలో తొలగించిన వ్యర్థాలను ఇతర చెత్తాచెదారాలను ఇష్టానుసారంగా చేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతోందని చెప్పారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో గ్రామస్తులు కోరారు.

## చోద్యంలో నేడు కోటకొండమ్మ పండగ జాతర



గొలుగొండ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:
మండలంలో చోద్యం పంచాయతీలో మంగళవారం కోటకొండమ్మ పండగ జాతర మహోత్సవం జరుపుతున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామం ఇలవేల్పుగా కొలిచే కోటకొండమ్మ అమ్మవారి పండగ ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామన్నారు. పండగ సందర్భంగా గ్రామంలో విద్యుత్ అలంకరణ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న గ్రామానికి చెందిన వారంతా వస్తారని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని అన్నారు.

## స్పీకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసివేత



నర్సీపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :
నర్సీపట్నం ఆర్టీవో కార్యాలయంలో రీజినల్ ట్రాన్స్పోర్ట్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రమేష్, గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో నర్సీపట్నం పరిధిలో రోడ్ సేఫ్టీ, వాహనాల ఇన్సూరెన్స్ సంబంధిత రికార్డులపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ సూచించారు. ప్రత్యేకంగా యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు స్థానిక కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. అలాగే రికార్డులు లేని వాహనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ అధికారిని ఆదేశించారు.

## కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



(విశాఖపట్నం - ప్రభాత వార్త):
కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వల్ల విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ, సంక్షేమమే ధ్యేయం



(విశాఖపట్నం - ప్రభాత వార్త):
విశాఖ నగరాన్ని అందంగా, పరిశుభ్రంగా నిత్యం తీర్చిదిద్దడంలో ముఖ్య భూమికను పోషిస్తున్న జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా సఫాయిమిత్ర సురక్షా శిబిరాలను జీవీఎంసీ నిర్వహిస్తోందని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జోన్ 3లో గల ఇసుకతోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో స్వచ్ఛత హీ సేవ-2024 కార్యక్రమాలలో భాగంగా "సఫాయిమిత్ర సురక్షా శివిర్స్" పేరున నిర్వహిస్తున్న సఫాయిమిత్ర ఆరోగ్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలువురు డాక్టర్లు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


## సఫాయిమిత్ర సురక్షా శిబిరాన్ని ప్రారంభించిన వంశీకృష్ణ



(విశాఖపట్నం - ప్రభాత వార్త):
విశాఖ నగరాన్ని పరిశుభ్ర నగరంగా నిత్యం తీర్చిదిద్దడంలో ముఖ్య భూమికను పోషిస్తున్న జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా సఫాయిమిత్ర సురక్షా శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సి.హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం జోన్ 4 లో గల కొబ్బరి తోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో స్వచ్ఛత హీ సేవా -2024 కార్యక్ర మాలలో భాగంగా "సఫాయి మిత్ర సురక్షా శివిర్స్" పేరున నిర్వహిస్తున్న సఫాయిమిత్ర ఆరోగ్య శిబిరాన్ని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, 4వ జోనల్ కమీషనరు మల్లయ్యనాయుడు, ఎ.ఎం.ఒ.హెచ్. క్రిష్ణం రాజు, ఎన్.యు.హెచ్.ఎం. కన్సల్టెంట్ శశిభూషణ్, సీతం రాజు సుధాకర్, శానిటరీ సూపర్‌వైజర్ కిషోర్ కుమార్, యు.పి.హెచ్.సి డాక్టర్లు పి.వి.ఎస్. నాయుడు, బి.ప్రత్యూష, మాధురి చైతన్య, తదితర పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల సత్వరమే పరిష్కారం చేయండి

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్



పాడేరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించి బాధితులకు తగిన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ సూచించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా విజిలెన్స్ మరియు మోనటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు పరిహారం అందించడంలో జాప్యం చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. పాడేరు, చింతపల్లి, పాడేరు సబ్ డివిజన్ల పరిధిలో కేసులు పరిష్కారంపై అధికారులతో చర్చించారు. 2022 నుండి 2024 వరకు పాడేరు డివిజన్ పరిధిలో 12, చింతపల్లి 12, రంపచోడవరం 19, చింతూరు డివిజన్ పరిధిలో 9 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 11 కేసులకు రూ.11 లక్షల 35 వేలు పరిహారం అందించారని చెప్పారు. చార్జిషీటు వేసిన 4 కేసులకు రూ.2 లక్షల 50 వేలు చెల్లించారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, చింతూరు పి. ఓ. అపూర్వ భరత్ (వర్చువల్ ) డి. ఆర్. ఓ. బి. పద్మావతి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. జనార్ధన రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డి. డి. ఎల్.రజని, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎ. ఓ. నాగ రాజు, కమిటీ సభ్యులు, బాలు అవేసా, చెండా లోహితాస్, ఎస్.రాజారావు, సీతారామ్, సూపరిండెంటే ఎం. అప్పారావు , తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్థులపై నిర్లక్ష్యం తగదు

జిల్లా ఆస్పత్రిలో సిటి స్కానింగ్ లేక రోగుల అవస్థలు



పాడేరు,సెప్టెంబర్23, ప్రభాతవార్త:
గిరిజన సంక్షేమ ఆశ్రమ విద్యార్థుల రోజురోజు అనారోగ్య బారినపడి జిల్లా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నరు. విద్యార్థుల అనారోగ్య బారిన పడితే స్కూల్ యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు ఆస్పత్రిలో ఎడ్మిట్ చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు అప్పజెప్పి చేతులు దులుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయాలపై గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ అధికారులకు కూడా వాటిపై పర్యవేక్షణ పూర్తి లోపం అని వారన్నారు. పెదబయలు మండలం కిముడు పల్లి, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న కిలో రోహిత్ తండ్రి సూరిబాబు పదోవ తరగతి అనారోగ్య సమస్యతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో విద్యార్థి 18వ తారీఖు తేదీన పీఈటి వచ్చి అడ్మిట్ చేశారు. వారం రోజుల తర్వాత హెచ్ఎం వచ్చి కనిపించుకుని వెళ్లారని వారన్నారు. పెదబయలు జెడ్పిటిసి కూడ బొంజు బాబు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ, పెదబయలు మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు ఎస్. కొండబాబు, విశ్వనాథం యువరాజు, ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జాతీయ కన్వెన్షన్ -2024కి మేయర్, డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం



(విశాఖపట్నం - ప్రభాత వార్త):
నగరాల ఆర్థిక ప్రగతి, ప్రజల జీవన విధానంపై ప్రజా జాతీయ అర్బన్ కన్వెన్షన్-2024 సదస్సుకు విశాఖ నగరం నుండి మేయర్ డిప్యూటీ మేయర్ లకు ఆహ్వానం అందిందని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.నగరాల్లో జీవన నాణ్యతను మెరుగుపరచడానికి , వాటిని మరింత స్థిరంగా మార్చడానికి, నగరాల పాలన ,పనిని మెరుగుపరచడం లాంటి లక్ష్యాలకు సంబంధించి 2024 సెప్టెంబరు 26వ తేదీన డిల్లీలో జరుగబోయే ప్రజా నేషనల్ అర్బన్ కన్వెన్షన్ కార్యక్రమం లో పట్టణ మంత్రులు, పట్టణ కార్యదర్శులు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంఓహెచ్యుఏ, ఎన్ఐటిఐ, ఎన్ఐయుఐ వంటి ఏజెన్సీలకు చెందిన ముఖ్య ప్రభుత్వ అధికారులు, ఎన్నికైన ప్రతినిధులు, పట్టణ నిపుణులు, ప్రముఖ ఎన్జిఓ లు, విద్యాసంస్థలు పాల్గొంటారని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తెలిపారు.

## మార్టూరులో వందరోజుల పాలనపై ఇంటింటా ప్రచారం

అనకాపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త :
మండలంలోని మార్టూరు గ్రామంలో సోమవారం జనసేన పార్టీ నాయకులు పోల్నాటి అప్పారావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇది కూటమి ప్రభుత్వం...మంచి ప్రభుత్వము... 100 రోజులు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం అంటూ ప్రచారం నిర్వహించారు. మాజీ జెడ్పిటీసీ సభ్యురాలు పోల్నాటి లక్ష్మి, మాజీ మండల ఉపాధ్యక్షురాలు సలాది చంద్రావతి, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది పేద ప్రజల ప్రభుత్వం : ఎమ్మెల్సీ



డుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త :
పేద ప్రజల గొంతుకతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి అన్నారు. కురిడి పంచాయతీ జంగిడివలసలో ఎంపీడీవో ఉషారాణి అధ్యక్షత ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజా వేదికను నిర్వహించారు. ప్రజా వేదికలో పాల్గొన్న మాట్లాడ్లారు. 100 రోజుల కూటమి ప్రభుత్వం పేద ప్రజల గొంతుకతో మన్నలను పొందుతోందన్నారు. ప్రజల కొరకే ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అరకు నియోజకవర్గ ఇన్చార్జి దొన్నుదొర మాట్లాడుతూ ప్రజల కోసం బాధ్యతగా పని చేసే ఎకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచి లచ్చన్న, ఎంపీటీసీ సభ్యురాలు సోభ, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, జనసేన ఇన్చార్జి చిరంజీవి, జనసేన మండల అధ్యక్షుడు దన్నేశ్వరరావు, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ సర్పంచి బీమన్న, నాయకులు దన్నెరావు, రాందాసు, దేవదాసు, భాస్కరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో ప్రణాళిక రూపొందించాలి



అనకాపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త :
— స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో కూడిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా అధికారులకు స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి రూపొందించాలని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. జిల్లా విజన్ ప్రణాళికలో నైపుణ్యాభివృద్ధి, రూరల్ డెవలప్మెంట్, ప్లానింగ్, అగ్రికల్చర్, సర్వీస్ సెక్టార్ వంటి రంగాలలో అనుభవం ఉన్న వారిని భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర 2047 గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రారంభించారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌నకు అధికారులు తప్పక హాజరు కావాలి

అనకాపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త :
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

కసింకోట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:
ట్రాక్టర్ పైనుంచి తోయబడిన వ్యక్తి విశాఖపట్నం కెజిహెచ్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. ఈ నెల 15న మండలంలోని కొత్తపల్లిబుచ్చి పేటలో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన తిర్రి శ్రీను, తిర్రి ప్రకాస్ ల మధ్య మాట మాట పెరిగి వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో గిరి శ్రీను, తిర్రి ప్రకాష్ ను ట్రాక్టర్ పైనుంచి బలంగా నెట్టడంతో తీర్రి ప్రకాష్ ట్రాక్టర్ పైనుంచి కింద పడిపోవడంతో వెన్నుపూస విరిగిపోయింది. స్థానికులు, అతను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు సిఐ స్వామినాయుడు తెలిపారు. మృతుడు తిర్రి ప్రకాష్ భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ స్వామి నాయుడు తెలిపారు.

## కొయ్యూరు ఎంపీడీవో మేరీరోజ్ బదిలీ?

కొయ్యూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :
కొయ్యూరు ఎంపీడీవో మేరీ రోజ్ తాజాగా జరిగిన బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండల పరిషత్ కు బదిలీ అయినట్టు విశ్వసనీయంగా తెలియ వస్తుంది. ఈ సార్వత్రికలకు ముందు కొయ్యూరు ఎంపీడీవో గా సుమారు ఏడాదిన్నర పాటు పని చేసిన మేరీ రోజ్, ఎన్నికల బదిలీల్లో భాగంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు బదిలీ అయ్యారు. ఎన్నికల అనంతరం మరలా సుమారు నెల రోజుల క్రితం కొయ్యూరు ఎంపీడీవోగా వచ్చారు. అయితే తాజా బదిలీల్లో భాగంగా గొలుగొండ వెళ్తున్నట్టు సమాచారం. అయితే కొయ్యూరు ఎంపీడీవో గా ఎవరు నియమితులయ్యారనేది ఇంకా తెలియ రాలేదు.

## హామీలు అమలు చేయని మంచి ప్రభుత్వం...!

పాడేరు అసెంబ్లీ జేసిఎస్ బూత్ ఇన్చార్జ్ పొట్టిక పోతురాజు ఎద్దేవా

కొయ్యూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని మంచి ప్రభుత్వం అంటూ వైసిపి పాడేరు అసెంబ్లీ జేసిఎస్ బూత్ ఇన్చార్జ్ పొట్టిక పోతురాజు ఎద్దేవా చేశారు.సూపర్ సిక్స్ అంటూ ప్రజలకు బంపర్ ఆఫర్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ ఏడాది తల్లికి వందనం ఏమైందన్నారు.రైతు భరోసా గాలికి పోయిందన్నారు.ప్రతి మహిళలకు రూ.1500 ఊసే లేదన్నారు. ఇక ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు మాటే ఎత్తలేదని ఆరోపించారు. అలాగే ఉద్యోగం లేదని, నిరుద్యోగ భృతి లేదని దుయ్యబట్టారు. ఫ్రీ బస్ మాటే మరిచారని, ఇన్ని హామీలను నెరవేర్చని ప్రభుత్వం మంచిది ఎలా అయిందో కూటమినేతలకే తెలుసన్నారు.విజయవాడ తుఫాను బాధితులను ఆదుకోవడంలో ఈ మంచి ప్రభుత్వం బాగా విఫలమైందన్నారు. వాలంటీర్లను మోసం చేసి, దుర్భాషలాడిన ప్రభుత్వం ఎలా? మంచిదవుతుందన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని ఎందుకు గెలిపించుకున్నామా? అని ప్రజలు బాధపడుతున్నారని ఆయన అన్నారు.

## రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

ఈ.. అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డుకట్ట వేసేవారు లేరా..!

అధికారులకు తలనొప్పిగా మారిన ఇసుక రవాణా..

( నక్కపల్లి: ప్రభాతవార్త):

హద్దు అదుపు లేకుండా ఎన్ని కేసులు నమోదైన తీర ప్రాంతంలో నుంచి ప్రధానంగా డిఎల్ పురం, అమలాపురం ప్రాంతాల నుంచి సి ఆర్ జెడ్ పరిధిలో ఉన్న సముద్రం ఆనుకొని జరుగుతున్న అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డుకట్టు వేసేవారు లేరా..! ప్రతిరోజు నక్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఆ ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక వ్యాపారానికి సంబంధించి ట్రాక్టర్లతో పట్టు పడడం.. జరిమానా కట్టడం... మళ్ళీ మామూలుగానే రాత్రి సమయంలో ఇసుక అక్రమంగా తరలించకపోవడం జరుగుతూ వస్తున్న వైనం..! నక్కపల్లి మండలం డిఎల్ పురం, అమలాపురం ప్రాంతాల్లో జెసిబిలు సహకారంతో లారీలు, ట్రాక్టర్లు, ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించకపోతున్న విషయంపై ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆందోళన గురవుతున్నారు. సముద్ర తీరంలో ఇసుక దెబ్బలను వేస్తుంటే భవిష్యత్తులో సముద్రంలో అలలు ఎక్కువైతే గ్రామాలపైకి ఆ నీరు వచ్చే అవకాశం ఉందని మత్స్యకారులు భావిస్తున్నట్లు తెలిసింది. ఇటువంటి పరిస్థితుల్లో అక్రమ ఇసుక వ్యాపారం పెద్ద ఎత్తున కొనసాగుతుంది. నక్కపల్లి పోలీస్ స్టేషన్లో ప్రతిరోజు ట్రాక్టర్లు, లారీలు పట్టుబడటం పోలీసులు జరిమానా విధించడం విధించిన మరుక్షణం దులుపుకొని మళ్లీ ఇసుక దిబ్బల పైన దృష్టి పెట్టి తరలించకపోవడమే పనిగా ఈ అక్రమ ఇసుక వ్యాపారులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ముందడుగులేస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న ఆ రెండు గ్రామాల నుంచి ఇసుక తరలించకపోతున్న అపరాధ రుసుముతో వదిలేయడం వలన పరవాలేదులే అనుకుంటూ మళ్లీ యధావిధిగా ఆ ప్రాంతాల నుంచి అనకాపల్లి జిల్లాలోని ప్రైవేట్ కంపెనీలకు ఇసుకను తరలించుకుపోతున్నట్లు తెలిసింది ఇంత ధైర్యంగా ఈ ఇసుక అక్రమ వ్యాపారులు వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారంటే దీని వెనక ఉన్న బడా నాయకులు ఎవరు అనేది మనలో పెద్ద ఎత్తున చర్చనీయాంశం అవుతుంది. రోజు ఇదే తంతుగా ఈ ఇసుక అక్రమ వ్యాపారులు వ్యవహరిస్తున్న తీరు అటు రెవెన్యూ అధికారులకు ఇటు పోలీసులకు తలనొప్పిగా మారింది. ఆ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు మరి ఎందుకు దృష్టి పెట్టడం లేదో అర్థం కావడం లేదు వారం రోజుల క్రితం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆ గ్రామాల్లో వీఆర్వోలను ఏర్పాటు చేయమని, ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారి ఆదేశాలను కూడా పట్టించుకోకుండా వ్యవహరించడం వలన అనంతరం నాలుగు సార్లు పలు వాహనాలు ఇసుక తరలిస్తుండగా పట్టుబడిన పరిస్థితి .!ఇంత అక్రమ వ్యాపారం జరుగుతున్న ఎందుకు మరి పూర్తిస్థాయిలో కట్టడి వేయలేకపోతున్నారో చర్చనీయాంశం అవుతుంది. మరి అధికారులు పూర్తిస్థాయిలో కట్టడ వేస్తారో లేక ఈ వ్యాపారం వెనక ఉన్న బడా నాయకులు బాటలో నడుస్తారో వేచి చూడాల్సిందే..!

## బోగస్ వికలాంగ పింఛన్లపై విచారణ జరిపించాలి



మాకవరపాలెం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : కొంతమంది వైద్యులు చేతివాటంతో వికలాంగ ధ్రువపత్రాలు జారీ చేయడం వల్ల భోగస పింఛన్లు వచ్చాయని, నిజమైన వికలాంగులకు న్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ మేరకు మాకవరపాలెం మండలంలోని లచ్చన్న పాలెం గ్రామంలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం సీనియర్ నాయకులు పోతల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు బోగస్ వికలాంగ పెన్షన్ పట్ల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గ్రామాల్లో కొంతమంది దళారీలు తయారయ్యి దాక్టర్లకు రూ. 10,000 లంచం ఇచ్చి దొంగ వికలాంగ ధ్రువీకరణ పత్రాలు సృష్టించారనియ్యన్న ఆరోపించారు. ముందుగా లచ్చన్న పాలెం గ్రామన్ని చేరుకున్న అయ్యన్నపాత్రుడికి ప్రజలు హారతులతో ఘన స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ పోతల రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోతలఅప్పలనాయుడు మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు రుత్తల శేషుకుమార్ గ్రామ పెద్దలు పోతల రామ్మూర్తి మాస్టారు బూత్ కన్వీనర్ రాధాకృష్ణ తహసిల్దార్ ప్రసాదరావు ఎంపీడీవో మహాలక్ష్మి ఐసిడిఎస్ సిడిపిఓ మేరీ సువార్త ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## 50వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ



మాధవధార , సెప్టెంబర్ 23: ప్రజల ఆశలు,ఆకాంక్షలకు తగ్గట్టు పనిచేసే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 50వ వార్డు మాధవధార,రామాలయం వీధిలో కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో సనపల రామచంద్ర రావు,ఎన్ టివిస్ కుమార్,బొండా మదన్ మోహన్ రాజు,నంబాళ్ళ సత్యనారాయణ,సనపల సత్తిబాబు,నంబాళ్ళ నాగరాజు,అంపోలు వాసు,సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

## అన్న సమారాధన ప్రారంభించిన భరత్



కసింకోట, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త): మండలంలోని జమాదులపాలెం గ్రామం కాలనీలో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక స్వామి వారిని అనకాపల్లి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త శ్రీ మలసాల భరత్ కుమార్ సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం అన్నసమారాధన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ కలగ లక్ష్మీ గున్నయ్యనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, వైయస్సార్ పార్టీ యువ నాయకులు మలసాల కుమార్ రాజు, గ్రామ సర్పంచ్ కరక రాజలక్ష్మి శేషు, మాజీ ఉపసర్పంచ్ ఒమ్మి గంగు నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## జీవిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "లో 148 వినతులు

– నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



(విశాఖపట్నం – ప్రభాత వార్త) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్) కు 148 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి కమిషనరు డా.పి.సంపత్ కుమార్‌తో కలిసి ఆమె నిర్వహించారు. అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ %ఎ ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు శాంసన్ రాజు, రామమోహనరావు, పి.వి.వి.ఎస్.ఎన్.రాజు, క్రిష్టారావు, గోవిందరావు,యుసిడి పి.ఓ డి.లక్ష్మీ, ఎసిపి-5 వెంకటరావు, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు , తదితరులు పాల్గొన్నారు.

## పీసా గ్రామసభల గురించి అందరికీ తెలపండి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త : ఈనెల 24 తేదీ నుండి వచ్చే నెల మూడో తేదీ వరకూ నిర్వహించే పీసా గ్రామసభలపై ఆగ్రామాల్లో అందరికీ తెలియజేయాలని పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు రాజవొమ్మంగి ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పీసా గ్రామసభలపై సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు మల్లేశ్వరరావు, కోటేశ్వరరావు, వంశీకృష్ణ రెడ్డి, నాగూర్ వల్లీ, సూరిబాబు, కృష్ణమూర్తి, కిషోర్, పావని, శ్రీనివాస సుబ్రమణ్యం, రాంబాబు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సఫాయి మిత్ర ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్యశిబిరం



–టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

గాజువాక,సెప్టెంబర్ 23,(ప్రభాతవార్త) : ఆయుష్మాన్ భారత్ పథకం పేదల పాలిట వరం అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు. గాజువాక చినగంట్యాడ మండలం పిహెచ్.సి వద్ద సోమవారం గాజువాక బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన సఫాయి మిత్రా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పాల్గొని పారిశుధ్యం కార్మికులకు ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్య సదుపాయం గల ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేసారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో జనరల్ ,కంటి ,దంత,చేవి,ముక్కు సంబందిత డాక్టర్లు పారిశుధ్య కార్మికులు అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసారు. ఈ సందర్భంగ పల్లా మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆయుష్మాన్ భారత్ పథకం ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగ కూటమి ప్రభుత్వంకి అభినందనలు తెలిపారు. దేశంలో యాభై కోట్ల మంది ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా తమ వివరాలు నమోదు చేసుకుని కార్డులు పొందారని అన్నారు. ఎనిమి కోట్ల మంది ఇప్పటికే ఉచితంగా వైద్య సదుపాయం పొందారని అన్నారు. గాజువాక బీజేపీ కన్వీనర్ కర్రం రెడ్డి నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు కోట్ల పన్నెండు లక్షల మంది ఆయుష్మాన్ భారత్ కార్డులు తీసుకున్నారని అన్నారు. ఇటీవల కేంద్రంలో కూటమి ప్రభుత్వం డబ్బై యేళ్లు పైబడిన వయోవృద్ధులకు కూడ ఎటువంటి సరతులు లేకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లో కూడా ఉచితంగా ఐదు లక్షల రూపాయల వైద్యం చేసుకొనే అవకాశం కల్పించినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జివిఎంసి జోన్ -6 జెడ్సీ శేషాద్రి, తహశీల్దార్ శ్రీవల్లి, నోడల్ ఆఫీసర్ పద్మావతి, డాక్టర్ కిరణ్ కార్పొరేటర్లు,ప్రభుత్వ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కిడారి సర్వేశ్వరరావుకు పలువురు ఘన నివాళులు



పాడేరు,సెప్టెంబర్23, (ప్రభాతవార్త): అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం లో కే.ఎస్.ఆర్ ఘాట్ వద్ద అరకు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ కీ.శే కిడారి సర్వేశ్వరరావు 6వ వర్థంతి సందర్బంగా టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,ప్రజాప్రతినిధులు ఘాట్ వద్ద పూల దండలు వేసినివాళులర్పించారు. మాజీ మంత్రి,తనయుడు శ్రావణ్ కుమార్,తన తల్లి పరమేశ్వరి,కుటుంబ సభ్యులతో కె ఎస్.ఆర్ ఘాట్ వద్దకు వెళ్లి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జోహార్ సర్వేశ్వరరావు అమర్ రహే సర్వేశ్వరరావు సాధిస్తాం సర్వేశ్వరరావు ఆశయాలు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కిడారి క్యాంప్ కార్యాలయంలో కీ.శే..కిడారి సర్వేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు , మాజీ ఎమ్మెల్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ వి.వి.ఎన్.ఎం. రాజా మృతి



–శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

గాజువాక,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త : గాజువాక మాజీ మున్సిపల్ చైర్మన్ వి.వి.ఎన్.ఎం. రాజా (57)మృతి చెందారు. రాజా మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. గత కొంత కాలం నుంచి హృదయ సంబంధిత రోగంతో బాధపడుతున్న రాజాకు సోమవారం సాయంత్రం గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు వైద్యం కోసం ఏ ప్రైవేట్ హాస్పటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించడంతో అగనంపూడి టోల్ ప్లాజా వద్దనున్న శివాజీనగర్ లోని నివాసానికి మృత దేహాన్ని తరలించారు. వి.వి.ఎన్.ఎం. రాజా మృతి పట్ల పలు అనుమానాలు చక్కర్లు కొడుతున్నాయి. గత కొంతకాలంగా ఆస్తుల పంపకం విషయంలో కుటుంబంలో వివాదాలు నడుస్తున్నాయని ఈ నేపథ్యంలో ఆయన మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్టు ఆరోపణలు వినబడుతున్నాయి. దీనిపై ఎటువంటి సమాచారం లేదని దువ్వాడ పోలీసులు తెలిపారు.

## వెలుగులో బదిలీలు..

రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : రాజవొమ్మంగి వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న ఏ. పి.యం., సీసీ లు విలీన మండలాలకు బదిలీలు అయ్యారు. రాజవొమ్మంగి ఏ. పి.యం ఆదినారాయణ చింతూరు కు బదిలీ కాగా, దేవీపట్నం నుండి ఎస్.రామానుజేయులు రాజవొమ్మంగి ఏ. పి.యం గా రానున్నారు.సీసీ లో నిర్మల నెల్లిపాక, నానిబాబు నెల్లిపాక, పూర్ణిమ అడ్డతీగల, సింహాచలం కూనవరం, సూర్యనారాయణ చింతూరు, గౌరమ్మ చింతూరు మండలాలకు వెళ్తున్నారు. రాజవొమ్మంగి కి హెచ్.డి సీసీ గా లింగమ్మ, రాజవొమ్మంగి సీసీ గా ఉండా రామకృష్ణ, ఎఫ్ పి.ఓ సీసీ గా కూనవరంనుండి యం.సుధాకర్, జడ్డంగి సీసీ గా సి.హెచ్.వి.వి సత్యనారాయణ, కూనవరం, లబ్బర్తి సీసీ గా నెల్లిపాక నుండి కె.లక్ష్మీ నారాయణ బదిలీలపై రానున్నారు. కొమరాపురం క్లస్టర్ కు సీసీ కేటాయింపు లేనట్టు తెలుస్తోంది.

## జీవీఎంసీ 60వ వార్డులో "మంచి ప్రభుత్వం "

గాజువాక, సెప్టెంబర్ 23,(ప్రభాతవార్త) : జీవీఎంసీ 60 వ వార్డ్ ఇందిరా కాలనీ సాయిబాబా గుడి వద్ద తెదేపా ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికలవేళ ప్రజలకుఇచ్చినప్రతిహామీ కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మంచి విజన్ ఉన్న నాయకుడని అతని నాయకత్వంలో ఏపీ అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్–5 జెడ్సీ రాము, ఏపీడీ ఓ , జీవీఎంసీ సిబ్బంది, వార్డు సచివాలయం సిబ్బంది, వార్డు అధ్యక్షులు మాత శ్రీను ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి స్ఫూర్తితో పనిచేయాలి



వి.ఆర్.పురం,సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) దేశంలో మతోన్మాద శక్తుల కుయుక్తులను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, లౌకిక వాద ప్రజాస్వామ్యం కోసం చివరి శ్వాస వరకు కృషిచేసిన, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్ఫూర్తితో సిపిఎం శ్రేణులు పనిచేయాలని, ఆ పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు పిలుపునిచ్చారు. సోమవారం చొప్పల్లి గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందుగా,ఎంపిపి కారం లక్ష్మి ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పించి, సిపిఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం శాఖ మహాసభలు జరిగాయి. మహాసభలో గత మూడేళ్లుగా పార్టీ చేపట్టిన కార్యక్రమాలను, చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించారు.

## మహిళా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అదృశ్యం

– పీఎంపాలెం పీఎస్‌లో కేసు నమోదు

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త): విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అదృశ్యం అయ్యాడు .. దీంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసారు . పీఎంపాలెం పోలీసుల సమాచారం మేరకు పాత డైరీఫారం,రవీంద్ర నగర్ చివరి బస్ స్టాప్, డి.నెం. 6–246/బి ప్రాంతంలో కనకాల వెంకట నరసింహ మూర్తి(29) కుటుంబంతో నివసిస్తున్నాడు .. ఈయన మహిళా పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు .. ఈ నేపథ్యంలో ఈ నెల 22న విధులకు వెళ్ళాడు .. ఆ రోజు సాయంత్రం 7. 30 గంటల సమయంలో అతని భార్య కనకాల కోమలికి ఫోన్ చేసి పనుల కోసం వెళ్తున్నాడు .. తర్వాత రాత్రి 9.30 గంటలకు ఆమె తన భర్తతో మాట్లాడానికి ప్రయత్నించగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది.. దీంతో మహిళా పోలీస్ స్టేషన్ కు వెళ్లి సంప్రదించగా రాత్రి 9. 30 గంటలకే పోలీస్ స్టేషన్ నుండి వెళ్ళిపోయినట్టు అక్కడి సిబ్బంది చెప్పారు.. అనంతరం బంధువులను, స్నేహితులను కూడా ఆరా తీసినప్పటికీ భర్త ఆచూకీ తెలియరాలేదు .. దీంతో సోమవారం పీఎంపాలెం పోలీసులకు ఆమె తాంబర్త కనపడటం లేదని ఫిర్యాదు చేసింది .. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీవీఎంసీ రెవెన్యూలో ఏడేళ్లగా తిష్ట వేసిన అవినీతి అధికారి

(విశాఖపట్నం – ప్రభాత వార్త) : గ్రేటర్ విశాఖపట్నం ప్రధాన కార్యాలయం రెవెన్యూ విభాగంలో ఓ అవినీతి అధికారి రాజ్యం ఏలుతున్నారు. ఏ కమిషనర్ వచ్చినా అతను చెప్పిందే వేదవాక్కు.. అన్నట్టు ఉంటుంది. ఏడే %శ్రీ%ళ్లుగా ఇక్కడే అన్ని పోస్టులు వెలగబెట్టారు కూడా.. మరో విషయం ఏమిటంటే తాను రిటైర్ అయ్యేంత వరకు ఇక్కడే ఈ కుర్చీలోనే కూర్చుంటానని. తనని ఎవ్వరూ ఏమీ కదప లేరు అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రెవెన్యూలో తమ్మిని బిమ్మిని చేయగల సత్తా తనకే ఒక్కడికే ఉందని, తనని కాదని ఎక్కడికి వెళ్లినా ఆ పని జరగదు అన్నట్టు అందరిని నమ్మిస్తున్నాడీ అవినీతి చక్రవర్తి... ఇతడు ఎంత దిట్ట అంటే ప్రధాన కమిషనర్ ఆదేశాలు కూడా పక్కదోవ పట్టించే స్థాయికి ఎదిగి పోయాడు ఈ అవినీతి భోషాణం. ఇతడు ఏ స్థాయికి ఎదిగిపోయాండే జీవీఎంసీ నిబంధనలు తుంగలో తొక్కుతూ తానే జీవీఎంసీ జ్ఞానని అన్నట్టు ప్రచారం చేసుకుంటున్నాడు..! ఆ విభాగంలో జోన్లలో ఆర్ ఐ, ఆర్వో వారి అవినీతి భాగస్వాములు పై ఎవ్వరిపైన అయినా ఫిర్యాదులు.. ఆర్థిక లావాదీ ఏమి వచ్చినా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా సర్దుం తానే శాసిస్తుంటాడని తెలుస్తుంది.. అన్నికలాల డీలింగ్స్‌ను ఈయన కుర్చీ చుట్టే తిరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు, సమాచారం ఇస్తూ తాను చెప్పిందే వేదం..రాసిందే శాశనం అన్నట్టు భ్రమింప చేస్తున్న ఘనుడు ఇతడు. దీంతో రెవెన్యూ కుర్చీని వదను బొమ్మాళి అంటూ పట్టు వదలని విక్రమార్కునిలా చక్రం తిప్పుతున్నారు. సర్వం తన గుప్పెట్లో ఉంచుకున్నారంటూ వార్డలు గుప్పుమంటున్నా ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం పట్ల పలు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆ అవినీతి అధికారి దందాలు అన్నీ గాజువాక జోనల్ నుంచే ప్రారంభం అయ్యాయని సంబంధిత శాఖలోనే చర్చించుకుంటున్నారు..

### ఈయన అవినీతి లీలలు ఇలా..

అసలు జీవీఎంసీకి ఆదాయం తెచ్చి పెట్టేది రెవెన్యూ శాఖనే అన్నది జగమెరిగిన సత్యం అందులోనూ జీవీఎంసీ ఆస్తులు ముఖ్యంగా పార్కులు, స్థలాలు, దుకాణాలు, తదితర ఆస్తుల లీజులకు ఇవ్వడం.. పాట దక్కించు కాంట్రాక్టర్ల వద్ద నుంచి జీవీఎంసీ రాబట్టల్సిన ఆదాయం పక్కదోవ పట్టించి అనుచర గణం ద్వారా తన ఖాతాలోకి మల్లించుకోవడంలో దిట్ట.ముఖ్యంగా కోర్టుల కేసులు విషయంలో..ప్రత్యర్థులతో కుమ్మక్కు అయ్యి నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నాడు. అంతే కాదు కోర్టు కేసులు కుప్పలు తెప్పలుగా పేరుకు పోవడానికి, తద్వారా ఖర్చును కూడా పెంచేలా వ్యవహరిస్తున్నాడీ ఘనుడు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో ఈ అవినీతి అధికారి ఎన్ని వేషాలు వేస్తున్నా ఎవ్వరూ పట్టించుకో పోవడం పట్ల ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.ఇప్పటికైనా కమిషనర్ సంపత్ కుమార్ రెవెన్యూ విభాగంలో పాతుకుపోయిన సదరు అవినీతి తిమింగాలన్ని తరిమికొట్టాలని జీవీఎంసీ ఉద్యోగులు,కార్మిక సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కోరుకుంటున్నారు..

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్‌లో భారీ దోపిడీ

(విశాఖపట్నం– ప్రభాత వార్త ): జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ లో భారీ దోపిడి జరుగుతుంది. జీవీఎంసీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని పట్టించుకోకపోవడంతో జోన్–2 ఏసీపీ, సాయిక ఎనిమిదో వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ భానోజీ కాసుల్లో మునిగి తేలుతున్నారు. జీవీఎంసీ జోన్ –2, 8వ వార్డులో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణం జరుగుతుంది. ప్లాన్ లేకుండా కమర్షియల్ భవనం కడుతున్న విషయం ప్లానింగ్ సెక్రటరీ, టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసినా పట్టించు కోకపోవడంపై కాసుల కక్కుర్తి ప్రధాన కారణమని సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎనిమిదవ వార్డులోని గొల్లల ఎండాడలో ఎస్ఎస్ఎస్ స్కూల్ భవన నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇది ప్రైవేటు స్కూల్ నిర్మాణం అని, జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం నుండి రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని నిర్మాణదారుడు మూడంతస్తుల కమర్షియల్ భవన నిర్మాణం చేపడుతున్న విషయాన్ని వార్త బయట పెట్టిన విషయం తెలిసింది. అయితే ఈ నిర్మాణాన్ని ప్రాథమిక స్థాయిలో ఆపవలసిన బాధ్యత సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ బానోజీ, జోన్–2 టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాస్త్రి ,టిపివో వరప్రసాద్‌తో కలిసిపోయి భారీగా ముడుపులు తీసుకుని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా పన్నుల రూపంలో జీవీఎంసీకి రావలసిన లక్షలాది రూపాయలను వీరంతా గండి కొడుతున్నారు. జీవీఎం సీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుంది కాబట్టి రేపు పొద్దున్న ఏమైనా భారీగా ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది. పైగా చుట్టూ ఎటువంటి సెట్ బ్యాక్ వదలకుండా నిర్మాణం చేస్తుండడం విశేషం.

జీవీఎంసీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అవినీతిపై దృష్టి సారించాలి...

ఇటీవల బాధ్యతలు చేపట్టిన జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని పట్టించుకోకపోవడంతో ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ అధికారులు మామూలు మత్తులో ఊగిపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చిన, పేపర్లలో కథనాలు వచ్చిన కమిషనర్ పట్టించుకోవడంలేదని సాక్షాత్తు జీవీఎంసీలోని సిబ్బంది వ్యాఖ్యానిస్తున్నారు..

# నిరుద్యోగులపై రాజకీయ కక్ష సాధింపు తగదు

## మాజీ ఎమ్మెల్యే అలజంగి



**పార్వతీపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నియోజక వర్గంలోని గ్రామాలలో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ విఓఎలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, అంగన్వాడీ కార్యకర్తలను వేదిస్తూ వారిని అక్రమంగా తొలగించేందుకు చర్యలు జరుగుతున్నాయని ఈ అక్రమ తొలగింపు చర్యలను ఆపాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాలు అదజేయడం జరిగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం వెలుపల మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంతో మన్యం జిల్లాలో రెడ్‌బుక్ పాలన కొనసాగుతుందని అందుకు జిల్లా యంత్రాంగం కూడా పచ్చ చొక్కాలుఎ వేసుకుని వారికి వత్తాసు పలకడం నిజంగా దౌర్భగ్యం అని అన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి చిరు ఉద్యోగులపై వేదింపులు తీవ్ర కావడంతో పాటు వివిధ గ్రామాల్లో గల వివోఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లను, అంగన్వాడీ కార్యకర్తలను రాజకీయంగా వేదించడమే కాకుండా వారిని అక్రమంగా తొలగించేందుకు చేయయం వాటికి అధికారి యంత్రాంగం కూడా వత్తాసు పలకడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఈ చర్యలు ఇక్కడతో ఆపకుంటే భవిష్యత్‌లో పోరాటాలు ఉదృతం చేయడానికి వెనుకంజ వేయబోమని ఈ సందర్భంగా మీడిఆ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విఓఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా రహదారి ఆక్రమణ



**చీపురుపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రం లోని ప్రదాన రహదారి రోజురోజుకి యథేచ్ఛగా అక్రమణకి గురవుతన్నప్పటికీ సంబందిత అధికారులుగాని, పాలకులు గాని, పట్టించుకోవడం లేదంటూ పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు అక్రమణకు గురి కావడంతో రోజు రోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల కారణంగా చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. చీపురుపల్లి పట్టణం లో శివారు నంఉచి ఆంజనేయపురం ప్రాంతం సరిహద్దు నుంచి చీపురుపల్లి నుంచి రాజాం పోయే ప్రధాన రహదారి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వరకు యథేచ్ఛగా అక్రమణలకు గురి కావటం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు యాభై అడుగుల వెడల్పు మేర రహదారికి ఉన్నప్పటికీ రోడ్డునకు ఇరువైపులా ప్రదాన కాలువలు నిర్మాణం జరిగినప్పటికీ కాలువల పైన సిమెంటు కప్పులు వేసి మరి రోడ్డును ఆక్రమించుకుని పలువురు వ్యాపారస్తులు యథేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కాలువలపైన పలకలు వేయడంతో పాటు రహదారిని కూడా ఆక్రమించుకుని వ్యాపారాలు కొనసాగిస్తుండ టంతో యాభై అడుగుల రహదారి మద్యలో డివైడర్ కూడా కలిగే ఉండటంతో 30 అడుగులకే పరిమితం కావడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారస్తులు తమ వ్యాపార సౌలభ్యం కోసం రోడ్డును అక్రమించుకుని షాపులలో ఉంచాల్సిన సామాగ్రిని రోడ్డుపైనే ఉంచి వ్యాపారాలు కొనసాగిస్తుండ టంతో ఈ ప్రదాన రహదారి ట్రాఫిక్ సమస్య కూడా అధికమవుతుందంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రదానంగా చీపురుపల్లి వంశి విష్ణు థియేటర్ జంక్షన్ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు రోడ్డు పక్కల ప్రదాన కాలువులు కనిపించకుండా సిమెంటు పలకలతో కప్పేయడంఓ రోడ్డు కూడా అక్రమణకి గురి కావడంతో వాహన చోదకులు8 ఇబ్బందులు గురవుతున్నారు. రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల నివారణ పట్ల పోలీసు అధకిఆరులు కూడా దృష్టి సారించాలని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పట్ల దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# జనసేన నేత శరత్‌కు కన్నీటి వీడ్కోలు




**గజపతినగరం, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యు రాలు పడాల అరుణ కుమారుడు , ఆ పార్టీ నాయకుడు పడాల శరత్‌చంద్రకు పలువురు రాజకీయ ప్రముఖులు, వైకాపా, టిడిపి, జనసేన, బిజెపి, సిపిఎం నాయకులు కార్యకర్తలు సోమవారం కన్నీటి వీడ్కోలు పలికారు. ఆదివారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందిన పడాల శరత్‌చంద్ర అంత్యక్రియలు సోమవారం జరిగాయి. అంతకు ముందు ఆయన పార్థివ దేహాన్ని ప్రజలు , నాయకులు, కార్యకర్తల సందర్శనార్థం వారి స్వగృహం వద్ద ఉంచారు. కుమారుడి మృతదేహం వద్ద మాజీ మంత్రి పడాల అరుణ భోరున విలపించడం కలిచివేసింది. వైకాపా శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం మాధవి, చీపురుపల్లి ఎంఎల్ఏ కిమిడి కళావెంకటరావు, మాజీ ఎంఎల్ఏలు బొత్స అప్పలనర్సయ్య, డాక్టర్ కెఎ నాయుడు, శోభ హైమావతి,ఆర్‌పి భంజదేవ్, మాజీ ఎంపీపీలు కొండపల్లి కొండలరావు, మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, కంది తిరుపతినాయుడు, జెడ్‌పిటిసిలు గార తవుడు, వర్రి నరసింహమూర్తి, టిడిపి రాష్ట్ర నాయకులు కరణం శివరామకృష్ణ, పివివి గోపాలరాజు,జనసేన నాయకుడు చనమల్లు వెంకటరమణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, పలువురు నాయకులు శరత్‌చంద్రకు నివాళులు అర్పించారు. పడాల అరుణను పరామర్శ చేసి ఓదార్చారు. అనంతరం కన్నీటి వీడ్కోలు నడుమ అంతిమ యాత్రగా స్మశాన వాటికకు తరలించారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రాబివృద్ధి సాధ్యమని ఎమెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు. సోమవారం మండలం లోని శివరామరాజుపేటలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారని ఎలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి వంద రోజులు ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరించి స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు, మండల టిడిపి అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, సర్పంచ్ కొట్యాన ఝాన్సీ పాల్గొన్నారు.

# ఘన సన్మానం



**కొత్తవలస, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** కొత్తవలసలో సోమవారం జరిగిన ఎఫ్‌బిసి క్లబ్ మెంబర్స్ ఆధ్వర్యంలో మలేషియా దేశంలో ఈ నెల 27,28,29 తేదీల్లో జరుగు మలేషియా ఇంటర్నేషనల్ తైక్వాండో చాంపియన్‌షిప్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇండియాను రిప్రజెంట్ చేస్తున్నటు వంటి ములపర్తి ప్రకాష్‌ను ఘనంగా సన్మానించి ఎఫ్‌బిసి క్లబ్ వారు పది వేల రూపాలు తన వ్యక్తిగత ఖర్చులు నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఎఫ్.బి.సి క్లబ్ వారికి ప్రకాష్‌రావు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిసి పెద్దలు, కార్యవర్గ సభ్యులు గొడుగుల మహేంద్ర, సూరిబాబు, క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి సర్కార్ ధ్యేయం



**గరివిడి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమమే కూటమి సర్కార్ ధ్యేయమని కోనూరు మాజీ సర్పంచ్, జిల్లా టీడీపీ బిసి సెల్ ఉపాధ్యక్షుడు వెంపడాపు రమణమూర్తి అన్నారు. కోనూరులో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రమణమూర్తి మాట్లాడుతూ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు ఒక్కక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. గాడి తప్పిన రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సరైన గాడిలో పెడుతూ ఆగిపోయిన పోలవరం, అమరావతి రాజధానిని, పున: ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్ రాంబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

## ఎమ్మెల్యే లోకం నాగమాధవి



**నెల్లిమర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకదృష్టి సారించాయని ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా నగర పంచాయితీ పారిశుధ్య కార్మికులకు స్థానిక బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరంజరిగింది. ఈ శిబిరాన్ని ఎంఎల్ఎ నాగమాధవి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేసుకోవాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యానికి ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులతో ఆమె ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, రవ్వా నాని, జనా ప్రసాద్, ఎం.ఎం.నాయుడు, పతివాడ గోవిందరావు, సంచాన శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, మజ్జి ఆదినారాయణ, లక్ష్మణరావు, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, నగర పంచాయితీ కమీషనర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, శానిటరీ ఇనస్పెక్టర్ ఉమాభాస్కర్, ఆర్‌ఐ పాపయ్యరాజు, సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ వినోద్‌కుమార్ లాల్వాణి, యుపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వి.దక్షయ్‌రామునాయుడు, సిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మండలంలోని జోగిరాజుపేట జంక్షన్ నుంచి మధుపాడ, జోగిరాజుపేట, అలుగోలు గ్రామాల మీదుగా గుర్ల మండలం రాగోలు వరకు 2.90 కోట్ల రూపాయిలతో నిర్మించనున్న తారురోడ్డుకు ఎంఎల్ఎ లోకం నాగమాధవి సోమవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) తో పాటు ఎంపీపీ అంబళ్ల సుధారాణి, చనమల్లు వెంకటరమణ, మత్స సత్యనారాయణ, నల్లం అప్పారావు, శ్రీను, మత్స శ్రీదేవి, శ్రీనివాస గోవిందనాయుడు, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకి వినతి



**లక్కవరపుకోట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఎల్.కోట తహశీల్దార్ ప్రసాద్‌రావుకి రైతు కూలి జిల్లా నాయకులు గాడి అప్పారావు ఆధ్వర్యంలో రైతులు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతకు పెట్టుబడి పెట్టుబడి సాయం 20 వేల ఇవ్వాలని గత ఏడాది ఖరీఫ్ రబీ సమయంలో తుఫాన్‌లు కరువు కారణంగా నష్టపోయిన రైతులకు పంటల బీమా పరిహారం అందించాలని రెండు లక్షలు రైతులు బ్యాంకు రుణాలు రద్దు చేయాలని వ్యవసాయ మోటార్లకు మీటర్లు వద్దని తదితర సమస్యలను ఆదుకోవాలని కోరారు. రైతులు ఇచ్చిన వినతిని ఉన్నత ఆధికారుల దృష్టికి తీసుకెళతానని ఎమ్మార్వో అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి రాజేశ్వరరావు, రైతు నాయకులు ట్రాక్టర్ చిన్నారావు, మండల సిఐటియు అధ్యక్షులు తరిని వెంకటరమణ పాల్గొన్నారు.

## పైడితల్లమ్మవారి పండుగ

# అక్టోబర్ 14, 15 తేదీల్లో భక్తులకు ఉచిత దర్శనం

**విజయనగరం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి :** ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల ఇలవేల్పు, శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం రాష్ట్ర పడుగుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో అక్టోబర్ 14,15 తేదీల్లో జరిగే తొలేళ్ళ ఉత్సవం, సిరిమానో త్సవం పూర్తయ్యే వరకు భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సిరిమానోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మవారి చదురుగుడి, వనంగుడి దేవాలయాలకు భక్తులు తాకిడి అధికంగా ఉండే దృష్ట్యా భక్తులందరికీ ఫ్రీగా సర్వ దర్శనం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో తొలేళ్ళు, సిరిమానోత్సవం రోజు వంద, 300, యాభై వంతున టిక్కెట్లను విక్రయించి దర్శనం చేఇంచేవారు ఈ టిక్కెట్ల అమ్మకం ద్వారా దేవాల యానికి సుమారు రూ.15 లక్షలు ఆదాం వచ్చేది. ర్షాంలో ప్రజలకు అమ్మవారి దర్శనం ఫ్రీగా జరిపించానలి తద్వారా లక్షలాది మంది భక్తులు ఈ ఉత్సవాన్ని ఉచితంగా తిలకించే బాగ్యాన్ని కలఇపంచాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతించి లక్షలాది మంది భక్తులు శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించకుని తరలించాలని మంత్రి పేర్కొన్నారు.

# సచివాలయం ప్రారంభించిన గిరిజన శాఖామంత్రి



**పాచిపెంట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలో గల పాంచాలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం 35 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని గిరిజన సంక్షేమశాఖ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకరి తరువాత ఒకరు నెరవేరుసూ ప్రజలు మన్ననలు పొందిన ఏకైన సీఎం చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఈమె వెంట డిఆర్‌డిఈ చిన్నంనాయుడు, సర్పంచ్ జి.యుగంధర్, టిడిపి మండల అ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

# భూ అక్రమాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి



**రామభద్రపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ స్కూల్ ప్రహరీ గోడ ఆనుకుని ఉన్న స్థలాన్ని కొంతమంది అక్రమాలు చేయడానికి ప్రయత్ని స్తున్నారని ఈ చర్యలు నిలుపుదల చేయాలని బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చారిర్జ గిరిడి అప్పలస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆ స్థలాన్ని ఆయన పరిశీలించారు. గతంలో ముడడ్ల సత్యనారా యణ జిల్లా పరషత్ హైస్కూల్‌కు కొంత భూమిని ఆన దానం చేశారు. అయితే అప్పుడు మిగిలి ఉన్న భూమిని కొంతమంది అక్రమాలకు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అలాకాకుండా అక్రమ దారులకు వత్తాసు పలికిన వారిపై జనసేన ఆందోళన చేస్తుందని తెలిపారు. ఇప్పటికి రెవెన్యూ అధికారులు స్పందించకపోతే హైకోర్టుకు వెళ్తామని ఆ కుటుంబానికి ఆ భూమి దక్కే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి మహంతి నంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ దిగుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట



**బాడంగి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని గజరాయునివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంటి తులసి, ఎల్ఎస్ రవాణా ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌హెచ్‌జి సభ్యులతో పలుపత్ర ద్రవణం తయారు చేయడం జరిగింది. పలు పత్ర ద్రావణంతో తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడి సాధించవచ్చునని రైతులకు అవగాహన కల్పించారు. వేపాకులు రెండు కేజీలు జామ ఆకుల రెండు కేజీలు సీతాఫలం రెండు కేజీలు మునగాకు రెండు కేజీలు, చింతాకు రెండు కేజీలు, బొప్పాయి రెండు కేజీల ఇలా పది రకాలు ఆకులు ఒక నాలుగు రోజులు మురగబట్టి స్ప్రేర్‌కి ఒక లీటర్ ద్రావణం వేసి పిచికారి చేయాలని వరిలో వచ్చే పురుగులు తెగుళ్ళు నివారణఖు అన్నింటికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిటి హైమ, నల్ల సత్యనారాయణ, ఎం.భారతి, ఉష, రైతులు పాల్గొన్నారు.

# నీళ్ల కుండిలోకి దోమలు చేరి విష జ్వరాలు



**దత్తిరాజేరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ఆవులు గేదెలు నీరు తాగే కడుగు గోలాం ఇంటి ముందు ఉండటం వల్ల కుండీలోకి దోమలు చేరి రాత్రి సమయంలో ఇళ్లల్లోకి వచ్చి పిల్లలకు వృద్దులకు దోమలు కరిచి నిద్ర లేక అవస్థలు పడుతున్నామన్నారు. ఇంటి ముందు గోలాం ఇంటి వెనుక్కి పెంట కుప్పలు దుర్వాసన పారిశుద్యం లేక అల్లాడుతున్న ప్రజలు ఇంటి చుట్టూ పరిశుభ్రం లేక దోమలు కరిచి మలేరియా డెంగ్యూ వైరస్ వంటి విషజ్వరాలు సంభవిస్తాయని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంటి ముందు నీళ్ల కుండీ మారిచ చుట్ట పెంటలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం

## - మంత్రి సంధ్యారాణి



**పాచిపెంట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా పయనించడమే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి అన్నారు. ప్రజా దర్బార్ ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం పాంచాలి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆవరణలో సర్పంచ్ జి.యుగందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దోచుకో పంచుకో దాచుకో పాలన మాత్రమే సాగిందన్నారు. అలాగే నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయ్య తొమ్మిది డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కిందన్నారు. అలాగే పాంచాలి గ్రామ సర్పంచ్ గ్రామంలో గల ప్రదాన సమస్య తాగునీటి కోసం ఇంటింటి కొళాయిలు నిర్మాణం గ్రామంలో ప్రధాన కాలువ గ్రాం చివర్లోకి మళ్ళింపునకు అలాగే చెరువు పనులకు నిధులు మంజూరు చేస్తామని సభలో ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఇటీవల విపత్తు విజయవాడ వరద బాదితులకు ఆయన చేసిన ఆన పగలనక రాత్రి అనక బస్సులో నిద్రించే వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణ చర్యలు చేపట్టే వరద బాధితుల మండలం పొందిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పి.ప్రసాదరావు, రాష్ట్ర టిడిపి కార్యవర్గ సభ్యుడు ముఖి సూర్యనారాయణ, తహశీల్దార్ రవి, ఎంపిడివో పాత్రో, స్థానిక సర్పంచ్ జి.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరికి వెంకటేశ్వరుడిని వదల్లేదు : ఎమ్మెల్యే



**చీపురుపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** కోట్లాది మంది భక్తులకు ఇలవేల్పు అయిన తిరుమల వెంకటన్న స్వామిని కూడా చివరికి జగన్మోహన్‌రెడ్డి విడిచి పెట్టలేదని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు అన్నారు. సర్వ మతాల్ని ఏకదృష్టితో చూడాల్సిన గత సీఎం జగన్మోహన్‌రెడ్డి దానికి తూట్లు పొడిచారని ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పేరిపిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విలేకర్లతో మాట్లాడారు. జగన్ హాయంలో హిందూ దేవాలయాల్లో జరిగిన దాడుల్ని ఏ మాత్రం పట్టించుకోలేదని రామతీర్థం ఘటనలో తనపైన చంద్రబాబుపైన హత్యాత్నం కేసు నమోదు చేశారన్నారు. టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చిన భక్తులు మనోభావాలకు తగ్గట్టుగా తిరుమల ప్రతిష్టను ఇనుమడింప జేసేలా పనిచేశాయని తెఇపారు. ఇంకోవైపు టీటీడీ చైర్మన్‌గా పని చేసిన సుబ్బారెడ్డి నెయ్యి కల్తీపై వివరణ ఇవ్వాల్సిందిపోఇ తనపైన విజిలెన్స్ విచారణ ఆపాలంటూ కోర్టులో పిటిషనం వేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తుందన్న అభిప్రాయం భక్తుల్లో వ్యక్తమవుతుందన్నారు. సమావేశంలో చీపురుపల్లి టీడీపీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కె.త్రిమూర్తులరాజు, మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసనిగిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# 'భారత్ టెక్ లీగ్' పోటీల్లో ప్రతిభ చాటిన పోర్ట్ సిటీ విద్యార్థులు



**విజయనగరం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఉన్న స్కూళ్లకు టెకిబాట్ వారు నిర్వహించిన భారత్‌టెక్‌లీగ్ పోటీలు నాలుగు అంశాల్లో మూడు స్థాయిలో నిర్వహించారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు సంబందించిన 150 పాఠశాలల నుంచి సుమారు 600 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఆదివారం నాడు ఆంధ్ర యూనివర్సిటీ కళాశాల 'ఏ'హబ్‌లో మూడవస్థాయి పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయస్థాయిల్లో ప్రతిభ కనబరిచిన పోర్ట్‌సిటీ పాఠశాలల్లో తొమ్మిదోతరగతి చదువుతున్న విద్యార్థులు శ్యామ్‌మనోహర్, డి.సాయిపార్థసారథి, మెహర్ శ్రీతరణ్ 'రోబోటిక్స్' అంశంలో తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా డ్రోన్ టెక్నాలజీ విభాగంలో ఎం.డి రెహన్, బి.ఉదయ్‌కుమార్, ఎం.తేజ ద్వితీయస్థానం సాధించారు. ఈ విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ఈ విధంగా తమ పాఠశాల విద్యార్థులు మూడుస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి విజయం సాదించడం చాలా గర్వకారణమన్నారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనల్లో మిగిలిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, విద్యార్థులకు విజయం సాధిచేందుకు కృషి చేసి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

# అందరి ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సంధ్యారాణి



**సాలూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉదయం స్వచతాహ్ సేవ కార్యక్రమంలో నిర్వహించగా మహిళ శిశు గిరిజన శాఖమంత్రి గుమ్మిడి సంద్యారాణి పాల్గొన్నారు .అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే ఆమె వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే టిడిపి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అందరికి వైద్యం అదించాలన్నది లక్ష్యమన్నారు. అలాగే కార్మికులకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వైద్య అధికారి రత్నకుమారి, డాక్టర్లు సిబ్బంది టిడిపి టౌన ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, గుళ్ళా వేణు, కేతిరెడ్డి చంద్ర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం: ఎమ్మెల్యే తోయక



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని గొట్టివలస గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. దీనిలో భాగంగా ముందుగా ఇంటింటికి వెళ్ళి స్టిక్కర్లు అంటించుకోవడంతో పాటు కార్యక్రమానికి సంబందించి కరపత్రాలను అందజేసి ప్రభుత్వం గత వంద రోజులుగా ఎన్డీఏ ప్రభుఎత్వం చేపట్టిన కార్యక్రమాలను ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి ఎంపడిఒ పైడితల్లి, మండల పార్టీ ఆ్యక్షుడు అక్కేన మధుసూధనరావు, నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, టీడీపీ సీనియర్ నాయకుడు బి.నారయణస్వామి, కోట సుమన్, పూర్ణచంద్రావు, సత్యనారాయణ, విజయకుశం, అంబటి రాంబాబు, సింహాచలం పాల్గొన్నారు.

# ఇంటింటికి మన మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ



**మక్కువ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడపటంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మక్కువ మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు గడపగడపకు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేసిన అభివృద్ధి పనులు, అవ్వతాతలకు అన్న మాట ప్రకారం పెంచిన పింఛన్ వికలాంగులకు పెంచిన పింఛన్ వివిధ రకాల పథకాలపై వివరంగా ప్రజలకు వివరించారు. గడపగడపకు కరపత్రాలను పంచడానికి వెళ్ళిన ప్రసాద్ నాయకుడు గ్రామంలో పలు సమస్యలపై ప్రజలు వాటిని పరిష్కరించే విధంగా చేయాలని ఆయనకు తెలియజేశారు.

## పది కిలోలు గంజాయితో వ్యక్తి అరెస్టు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో రత్తకన్న ఎల్‌సి గేట్ వద్ద 10.47 కిలోల గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. గంజాం జిల్లా కొరస బ్లాక్ పందూరు గ్రామానికి చెందిన శంకర్‌సాహు అనే వ్యక్తి గంజాయి తరలిస్తూ పట్టుబడినట్లు చెప్పారు. గుంటూరు జిల్లా శ్రీరాంనగర్‌లో నివాసం ఉంటూ టైల్ ఫ్లోరింగ్ పనులు చేసుకుంటూ గంజాయి సరఫరా చేసే వ్యక్తులతో పరిచయం చేసుకుని కిలోకు 8వేలు రూపాయల చొప్పున గంజాయి రవాణాకు తీసుకుని ఖండమాన్ జిల్లా నుంచి గంజాయి రవాణా చేస్తున్నారని చెప్పారు. వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టు హాజరు పర్చినట్లు చెప్పారు. సమావేశంలో టౌన్ ఎస్సై చిన్నంనాయుడు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌కు దారేది..?

### దమ్ము, మడిని తలపిస్తున్న వీరఘట్టం పెట్రోల్ బంక్



వీరఘట్టం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పార్వతీపురం రోడ్డులో నడుకూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీఆదిత్య ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంకు దమ్ము మడిని తలపిస్తోంది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో పెట్రోల్ కోసం బంకుకు వెళ్లాలంటే వినియోగదారులు నరకయాతన పడాల్సిందే. అడుగడుగునా పెద్ద గోతులు, దాంట్లో పెద్ద ఎత్తున నీరు చేరుకోవడంతో ఆ గుంతల లోతును తెలుసుకోలేక వాహనదారులు పలుమార్లు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా లేకపోలేదు. వర్షం వచ్చిందంటే బంకు చుట్టూ వరదనీరు చేరి వాహనదారులు నానా అవస్థలు పడవల్సిన పరిస్థితి దాపురిస్తోంది. అలాగే ఈ బంకులో కనీస సౌకర్యాలు కూడా లేవు. అందులో పని చేస్తున్న సిబ్బంది కూడా బంకుపైన ఎటువంటి టాప్ లేకపోవడంతో వర్షం వచ్చినా తడవాల్సిందే. ఎండ వచ్చినా ఎండిపోవల్సిందే. ఇంది బంకులో పనిచేస్తున్న సిబ్బంది పరిస్థితి. వాహనదారులకైతే నరకమే మరి. ఆయిల్ పోయించుకునేటప్పుడు వర్షం వస్తే తడవాల్సిందే. ఎండ అయితే ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవ్వాల్సిందే. ఇది అక్కడ పెట్రోల్ బంకు పరిస్థితి. అయితే ఈ విషయంలో సంబంధిత అధికారులు గానీ, పెట్రోల్ సంబంధిత అధికారులు గాని ఏవిధంగాను పట్టించుకోకపోవడంతో ఈ బంకు పరిస్థితి ఇలానే కొనసాగుతుండడం పట్ల వినియోగదారులు నానా అవస్థలు పడుతూ పలు ఆగచాట్లుకు గురవుతున్న పరిస్థితి. ఇప్పటికైనా ఈ పెట్రోల్ బంక్‌లో కనీస సదుపాయాలు కల్పించాలని వినియోగదారులు కోరుతున్నారు.

## వైకాపా తుడుచుపెట్టుకుపోయింది : మాదిన



కంచిలి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : రానున్న రోజుల్లో వైఎస్సార్ పార్టీ తుడిచి పెట్టుకుపోతుందని శ్రీరాంపురం మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకుడు మాదిన రామారావు అన్నారు. సోమవారం కంచిలి మండలం మండపల్లి, కొక్కిలిపుట్టుగ పంచాయతీల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందజేసిన స్టిక్కర్లు కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ ఐదు సంవత్సరాల్లో అవినీతి పేరుకుపోయిందని, చివరకు దేవుళ్ళు, దేవాలయం కూడా అవినీతి చేస్తూ వదల్లేదని అన్నారు. సాక్షాత్తు కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామిని కూడా వదల్లేదని అన్నారు. త్వరలో వారికి వెంకటేశ్వరస్వామి తగిన శిక్ష విధిస్తారని అన్నారు. కార్యక్రమంలో బొడ్డ హరిబాబు, మద్దిల భాస్కరరావు, దుబ్బ రామయ్య, పైల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ ఉచిత వైద్య శిబిరం



కొత్తూరు/పాతపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సూచనల మేరకు స్థానిక బిజెపి నేత సిరిపురం తేజేశ్వరరావు సోమవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు వైద్యశిబిరంలో అనేక రకాల వ్యాధులకు వైద్యపరీక్షలు చేపట్టి ఆయన ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పెద్దఎత్తున వృద్ధులు పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త, పారి శ్రామికవేత్త, పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కీలకనేత సిరిపురం తేజేశ్వరరావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తాడేల భూపతి, బాబూరావు, వెంకటరమణ, సోమేశ్వరరావులతో పాటు ఐదు మండలాల భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పలువురు వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తా



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : వివిధ సమస్యలు, పనులు కోసం తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, మత్స్యకార శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ గ్రామాల్లో సమస్యలు విడతల వారీగా పరిష్కరిస్తానని కార్యకర్తలకు, అభిమానులకు ఆయన సూచించారు. ఇక నుంచి నేను ఉదయం పూట కార్యకర్తలు, ప్రజల సమస్యలు వినతులు తీసుకుంటానని రెండవ పూట గ్రామాల్లో పర్యటించి గ్రామ పరిస్థితులను తెలుసుకుని పరిష్కరిస్తానని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ భూమిపూజ చేశారు. 16వ వార్డు ఫకీరుపేటలో 17లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణం మరియు 22వ వార్డు అప్పన్నపేటలో 10లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం రత్తకన్నలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండ పోలమ్మ కాలనీ వాసులు ఎమ్మెల్యే అశోక్‌ను కాలనీకి తీసుకు వెళ్లారు. కొళాయి నీరు రావడం లేదని, రోడ్డు సదుపాయం లేదని, రాత్రి వేళలో వీధిలైట్లు వెలగడం లేదని ఎమ్మెల్యేకు నినదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కమిషనర్ రమేష్, కాళ్ల దిలీప్‌యాదవ్, కొండ శంకర్‌రెడ్డి, ఆశి లీలారాణి, సాలిన ఢిల్లీ, కాళ్ల ధర్మారావు, నందికి జాని తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



ఎచ్చెర్ల, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త : అన్నదానం మహాదానం అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తోటపాలెంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జనం అనంతరం సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తులతో జరుపుకుంటూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాల్లోని యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. అందుకే గత కొన్నేళ్లుగా ఎచ్చెర్ల, శ్రీకాకుళం నగరంలోని అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం తనకు ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదని భావిస్తారని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000మంది గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## సూపర్ సిక్స్ అమలు చేయలేక లడ్డు నాటకం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వ హయాంలో సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయలేక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లడ్డు నాటకంకు తెర లేపారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు భంగం వాటిల్లేలా హిందువుల మనోభావాలతో ఆటలాడుతున్నారని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కోసం కుమారుడు లోకేష్ రాజకీయ భవిష్యత్తు కోసం వెంకటేశ్వరస్వామిని వాడుకుంటున్నారని జగన్మోహన్‌రెడ్డిని చూసి భయపడుతున్నారని, రాజకీయంగా వైఎస్సార్ పార్టీని ఎదుర్కోలేక ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఈ వెంకటేశ్వరస్వామి చంద్రబాబును క్షమించరని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, పట్టణ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, చల్ల దేవరాజు పిలక సంతు, పిట్ట మామయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలం సబ్ రిజిస్ట్రార్‌గా తులసీ దాస్



రణస్థలం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : రణస్థలం సబ్ రిజిస్ట్రార్‌గా వి.తులసీదాస్ నియమితులయ్యారు. ఈయన భీమిలి సబ్ రిజిస్ట్రార్‌గా చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈయన మంగళవారం బాధ్యతలు స్వీకరించను న్నారు. ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ కె వేణు రాజాం సబ్ రిజిస్ట్రార్‌గా బదిలి అయ్యారు.

## పురందరేశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఇఆర్



రణస్థలం, సెప్టెంబరు 23ప్రభాతవార్త : కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్మపర్సన్‌గా ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి వ్యవహరిస్తారని స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వుల ద్వారా పెర్కొనడం పట్ల ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

### వరద బాధితుల సహాయార్థం

## తాలాడ గ్రామస్థులు రూ.35 వేలు అందజేత



సంతకవిటి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మండలంలో తాలాడ గ్రామస్తులు విజయవాడ వరద బాధితులకు సహాయార్థం 35 వేల రూపాయలు కోల అప్పలనాయుడుకు అందజేయడం జరిగింది. గ్రామస్తులు మాసాడ గోవిందరావు 10వేలు, డొంక సత్యనారాయణ 10వేలు, మగ్గ రామారావు 10వేలు, యాదవ సంఘం వారు 5వేలు అందించడం జరిగింది. ప్రతి పంచాయతీ నుంచి వరద బాధితులకు సహాయం అందించడంతో మా గ్రామం వంతు కూడా సహాయం అందించాలని ముందుకు రావడం జరిగింది.

## పూడికను తొలగించారు

### - వార్త ప్రభావం



ఆమదాలవలస, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో పూడికతీత పనులు చేపట్టి ఎక్కడబడితే అక్కడ మురికిని రోడ్డు మీద వేసేయడంతో సోమవారం వార్తలో కంపు కొడుతున్న ఆమదాలవలస పట్టణం కథనం ప్రచురించడంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ సిబ్బంది కాలువలో తీసిన చెత్తను ట్రాక్టర్ల మీద ఎక్కించి సుదూర ప్రాంతాలకు తరలించారు. పట్టణ ప్రజలు అపారిశుధ్యాన్ని తరలించడంతో హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు వార్తలో ప్రచురించడం వల్ల ఈ సమస్య తీరిందని వార్త పేపర్‌కు పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## పౌష్టికాహార మాసోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి





కొత్తూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : పౌష్టికాహారం వాడకంతోనే గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. సోమవారం మండలం కుంచాలపేటలోని శ్రీసత్యసాయి కళ్యాణ మండపంలో జరిగిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆయన కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, సెక్టార్‌కి సంబంధించిన అంగన్వాడీ కేంద్రాల గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేసి సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ కార్యకర్తలు ఇంటి వద్ద తయారు చేసి తీసుకొచ్చిన వివిధ రకాల పిండి వంటకాల స్టాళ్లను ఎమ్మెల్యేపరిశీలించడంతో పాటు పిండి వంటకాలను తిని వాటి రుచులను చూశారు. అలాగే పిండి వంటకాలను గర్భిణీలకు, బాలింతలకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో కొత్తూరు సీడీపీఓ ఉప్పాడ విమలకుమారి, బాలల హక్కులపరిరక్షణ సంఘం డైరెక్టర్ కొత్తకోట శ్రీనివాసరావు, డాక్టర్ న్యూరాల జిస్ట్ సునీత, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, సూపర్‌వైజర్లు శాంతిశ్రీ, సుధారాణి, సరస్వతి, సీనియర్ అసిస్టెంట్ జగన్నాథ్‌లతో పాటు సెక్టార్ పరిధిలో వున్న అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేక వృద్ధురాలు మృతి



బూర్జ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన ఈపి పార్వతి (58) అనే వృద్ధురాలు మతిస్థిమితం లేక ఆదివారం రాత్రి మృతి చెందింది. కుమారుడు పి.గణేష్ కథనం ప్రకారం తన తల్లి పార్వతికి గత కొంతకాలంగా మతి స్థిమితం లేక గ్రామాల్లో పలు చోట్ల సంచరిస్తోందని ఆదివారం ఎవరి పనులపై వారు మేరు బయటికి వెళ్లిపోయాము. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చేసరికి మా అమ్మ కనిపించకపోవడంతో గ్రామ సమీపంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో గాలించగా గ్రామ పొలిమేరల్లో ఉన్న మంచినీటి బావికి దగ్గరలో సిఎస్పీ రోడ్డు ప్రక్కన తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో పడి ఉండడం వల్ల వెంటనే ప్రైవేటు వాహనంలో శ్రీకాకుళం ఆసుపత్రికి తరలిస్తుండగా బూర్జ జంక్షన్ వద్ద ఆమె మరణించింది. వెంటనే మృత దేహాన్ని ఇంటికి తీసుకు వచ్చారు. తన తల్లి పార్వతి తలకి, శరీరంపైన తీవ్రంగా గాయపడడం వలన రోడ్డు ప్రమాదానికి గురి కావడం లేదా మతిస్థిమితం లేక పడిపోవడం వలన గాయపడి ఉంటుందని పోలీసులకు కుమారుడు గణేష్ ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎం.ప్రవల్లిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు పలువురు పరామర్శ



కంచిలి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : కంచిలి మండలం కొక్కిలిపుట్టుగ గ్రామ సచివాలయ పరిధిలో గల ఎంపీటీసీ ప్రతినిధి ఖేత్రో సాహు పద్దె అన్నయ్య జాదవ్ సాహు (52) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. అలాగే అదే గ్రామ సచివాలయం పరిధిలో గల నాతపుట్టుగ గ్రామానికి చెందిన డాలి దొలాయి (59) ఇటీవల మృతి చెందారు. ఎంఎస్‌పల్లి గ్రామ సచివాలయం పరిధిలో నారాయణబట్టి గ్రామానికి చెందిన కీలుగు ఎల్లమ్మ (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పైన తెలిపిన కుటుంబాలకు సోమవారం ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దుర్గాశి ధర్మారావు, ముఖ్య నాయకులు లడ్డుకేశ పాత్రో, కోఆప్షన్ సభ్యులు అనాది దొళాయి, సర్పంచ్ గంగాధర్ సాహు, వైస్ సర్పంచ్ బుడ్డెపు ఆనంద్, తదితర గ్రామాల పెద్దలు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## చినుకు పడితే చిత్తడే..!

### అలికాం -బత్తిలి ప్రధాన రహదారి దుస్థితి



సరుబుజ్జిలి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మండల కేంద్రం గుండా పోయే అలికాం-బత్తిలి ప్రధాన రహదారిపై గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి రోడ్డుపై నీరు చేరి ప్రయాణీకులకు చినుకు పడితే చిత్తడే అనిపిస్తుంది. వాహన చోదకులకు ప్రయాణం చేసేందుకు అంతరాయం కలుగుతుంది. గుంతల్లో నీరుచేరి గుంతలు కనిపించక అదుపు తప్పి వాహనాలు బోల్తా పడడం కాక వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణీకులు తన ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణీకులు మరియు స్థానికులు ఎంత మొర పెట్టుకున్నా సంబంధిత అధికారులు మరమ్మతులకు తావు చూపించట్లేదు. మండలంలో సరుబుజ్జిలి పోలీస్‌స్టేషన్ నుంచి బొర్రంపేట వరకు ప్రధాన రహదారిపై ప్రయాణం చేసేందుకు తన ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. రాత్రి వేళలో చాలా మందికి రోడ్డు ప్రమాదాలు జరగడమే కాక రోడ్డు మధ్యలో భారీ వాహనాలు ఆగిపోయి ప్రయాణీకులకు ప్రయాణం చేసేందుకు అంతరాయం కలుగుతుంది. అధికారులు రోడ్డు మరమ్మతులు చేసి వర్షపు నీరును రహదారిపైకి రాకుండా వాగుల గుండా పోయేందుక చర్యలు చేపట్టాలని స్థానికులు మరియు ప్రయాణీకులు కోరుతున్నారు. దాని మూలంగా ప్రయాణీకులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు గమ్యం చేరుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. సరైన సమయానికి గ్యం చేరుకోలేక లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణీకులకు అంతరాయం లేకుండా రహదారి మరమ్మతు పనులు చేపడతారని స్థానికులు కోరుతున్నారు.

### చీపురుపల్లి డీఎస్పీగా

## రాఘవులు బాధ్యతలు స్వీకరణ



రాజాం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : చీపురుపల్లి సబ్ డివిజన్ డిఎస్పీగా ఎస్.రాఘవులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాఘవులు మాట్లాడుతూ గంజాయి అక్రమంగా నిల్వ ఉంచినా, సేవించిన వారిపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. అలాగే నేరాలను అదుపు చేసే దిశలో ప్రయత్నం చేస్తామని తెలిపారు. సామాన్య ప్రజలకు, పోలీసులకు మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం పరుస్తామని సూచించారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా గత ప్రభుత్వ పాలన

### పేడా రామ్మోహన్



ఆమదాలవలస, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ 11 రోజులు ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు జిల్లా నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ జనసేన శ్రేణులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సంఘీభావ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఎంతో పవిత్రమైన శ్రీవారి లడ్డును సైతం జంతువుల కొవ్వుతో తయారైన నాశిరకమైన కల్తీ నెయ్యితో లడ్డును తయారు చేస్తూ దేశవ్యాప్తంగా శ్రీవారి భక్తులకు ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి గల కారకులను ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి దోషులను శిక్షించి టీటీడీను ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ ఘటన నేపథ్యంలో పవన్‌కళ్యాణ్ చేపడుతున్న ఈ దీక్షకు మద్దతుగా రాష్ట్రంలోని నలుమూలల ప్రజలందరూ పార్టీలకతీతంగా స్థానిక దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూపతి అర్జున్, మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, ఎలకల రమణ, నాయకులు, యుపీరాజు, కీర్తి సుశీల తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ భూమి ఆక్రమణపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ జాయింట్ కార్యదర్శి చింతాడ చిన్నారావు సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన గుడ్ల వైకుంఠరావు, గుడ్ల రాజేష్, గుడ్ల నర్సింహమూర్తి 40 సెంట్లు ప్రభుత్వ భూమి దౌర్జన్యంగా కబ్జా చేసి అనుభవిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఇదే కాకుండా గుడ్ల వైకుంఠరావు బంజరు చెరువులో 90 సెంట్లు ఆక్రమించి అనుభవిస్తున్నారన్నారు. గ్రామానికి చెందిన బడా వర్తకులపై ముగ్గురు కబ్జాదారులు ఆక్రమించిన స్థలాలలో రైస్‌మిల్, పెట్రోల్ బంక్, ఎరువుల దుకాణం నడుపుతున్నారన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆక్రమణలపై గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం దక్కలేదన్నారు. గతంలో నిరుపేదల ఉండే ఈ స్థలంలో మళ్లీ రీసర్వే జరిపి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని ఆ స్థలాలను పేదలకు పంచి పెట్టాలని చిన్నారావు ఫిర్యాదులో కోరారు.

## భక్తులకు తీవ్ర మనస్తాపం

- లడ్డూ ప్రసాదం కల్తీ ద్వారా తిరుపతి ప్రసాదం అపవిత్రం
- దోషులను కఠినంగా శిక్షించాలి
- ప్రముఖ వైద్యులు,జనసేన నాయకులు దానేటి శ్రీధర్
- నారాయణ తిరుమలలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రాయశ్చిత్తం



శ్రీకాకుళం, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త : పవిత్రమైన తిరుమల క్షేత్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో లడ్డూ ప్రసాదం కల్తీ ద్వారా అపవిత్రం అయిన నేపథ్యంలో భక్తులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా నగరంలోని పీఎన్ కాలనీలో ఉన్న నారాయణతిరుమల దేవస్థానంలో జనసేన పార్టీ నాయకులు ప్రాయశ్చిత్తం చేసుకున్నారు. ముందుగా వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం- గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైందన్నారు. జంతు అవశేషాలతో మాలిన్యమైందని, విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అనే వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం, కనిపెట్టినా నోరు మెదపకపోవడం నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోందని తెలిపారు. వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించిందని వివరించారు. ఇక లడ్డు ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసిందని, ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఆమదాలవలస జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షులు, మండలాధ్యక్షులు, జనసేన పార్టీ నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

24-9pg10.qxd OK:24-9pg10.qxd 1/1/02 7:39 AM Page 1



# అందనంత ఎత్తులో భారత్



## వరల్డ్ టెస్టు టేబుల్లో టాప్ ప్లేస్

### 71.67 పాయింట్ల పర్సంటేజీతో నంబర్ వన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025 పాయింట్ల పట్టికలో భారత్ ఎవరికీ అందనంత ఎత్తుకు చేరింది. తాజాగా బంగ్లాదేశ్‌పై విజయంతో పాయింట్ శాతంలో టీమిండియా అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రస్తుతం భారత్ 71.67 పాయింట్ల పర్సంటేజీతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా 62.50 పర్సంటేజ్‌తో రెండో ప్లేస్‌లో కొనసాగు తోంది. దీంతో తొలి రెండో స్థానాల్లో ఉన్న భారత్-ఆస్ట్రేలియా మధ్య దాదాపు 10 పర్సంటేజ్ తేడా ఉంది. ఈ లెక్కన ఆస్ట్రేలియా కంటే భారత్ చాలా దూరంలోఉంది. ఇక తాజామ్యాచ్‌లో ఘోర ఓటమి మూటగట్టుకున్న బంగ్లాదేశ్ 39.29 పాయింట్ల పర్సంటేజ్ 6వ స్థానంలో ఉంది. 2023-25 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో టీమిండియా ఇప్పటి వరకూ 10 మ్యాచ్‌లు ఆడగా, అందులో 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మరో రెండు మ్యాచ్‌లు ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రా చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు నమోదు చేయగా, 3 మ్యాచ్‌ల్లో ఓడి, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. ఇక న్యూజిలాండ్ 50 పాయింట్ శాతంతో మూడో ప్లేస్‌లో ఉంది. అలాగే వరుసగా శ్రీలంక 42.86 పాయింట్ పర్సంటేజ్, ఇంగ్లాండ్ 42.19 పర్సంటేజ్, బంగ్లాదేశ్ 39.29 పర్సంటేజ్, దక్షిణాఫ్రికా 38.89 పాయింట్ల పర్సంటేజ్‌తో ఉన్నాయి.

ఇక ప్రస్తుత సిరీస్‌లో బంగ్లాదేశ్‌తో భారతన మరో టెస్టు మ్యాచ్‌ను ఆడాల్సి ఉంది. దీని తర్వాత న్యూజిలాండ్‌జట్టు భారత్ పర్యటనకురానుంది. ఈ పర్యట నలో కివీస్‌తో టీమిండియా స్వదేశంలోనే మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత బోర్డర్ గవస్కర్ ట్రోఫీలో విదేశీ గడ్డపై టీమిండియా 5 మ్యాచ్‌లు ఆడనుంది. ఇలా 2025 జనవరి వరకూ టీమిండియా వరుసగా టెస్టు మ్యాచ్‌లుఆడనుంది. డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో టాప్-2గా నిలిచిన రెండు జట్ల మధ్య వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు జరగనుంది.



## తొలి టెస్టులో శ్రీలంక విజయం

### న్యూజిలాండ్ 63 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను శ్రీలంక చిత్తుగా ఓడించింది. గాలే వేదికగా చివరి రోజు న్యూజిలాండ్ గెలవాలంటే 68 పరుగులు అవసరం కాగా, శ్రీలంక గెలుపునకు కేవలం 2 వికెట్లు మాత్రమే కావాల్సి ఉంది. ఈ దశలో ఐదో రోజు ఆటను ప్రారంభించిన న్యూజిలాండ్ ఓవర్ నైట్ స్కోర్ 8 వికెట్ల నష్టానికి 207 పరుగులకు మరో 4 పరుగులు మాత్రమే జోడించి మిగిలిన రెండు వికెట్లు కోల్పోయింది. ఆఖరి రోజు తొలి నాలుగు ఓవర్లలో న్యూజిలాండ్ చేతులెత్తేయడం నిరాశ కలిగించింది. ఓవర్ నైట్ బ్యాటర్ రచిన్ రవీంద్ర 91 పరుగులో పోరాడతాడని అందరూ అనుకున్నా అది జరగ లేదు. అతను ఓవర్ నైట్ స్కోరుకు మరో ఒకే పరుగు జోడించి 9వ వికెట్‌గా వెనుదిరిగాడు. ప్రభాత జయసూర్య రచిన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. చివరి వికెట్ విలియమ్ ఓరూర్న్‌ను కూడా జయసూర్యనే క్లీన్ బౌల్డ్ చేశాడు. 344 పరుగుల లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 211 పరుగుల వద్ద ముగిసింది. జయసూర్య 5 వికెట్లు తీసి న్యూజిలాండ్ పతనాన్ని శాసించాడు. రమేశ్ మెండిస్ 3 వికెట్లు, అశిత ఫెర్నాండో, ధనంజయ డిసిల్వ తలో వికెట్ పడగొట్టారు న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో రచిన్‌తో పాటు, టామ్ లాథమ్ 28 పరుగులు, కేన్ విలియమ్సన్ 30 పరుగులు, టామ్ బ్లండెల్ 30 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతకు ముందు శ్రీలంక సెకెండ్ ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. కరుణ రత్నే 83 పరుగులు, చండీమల్ 61 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 50 పరుగులు చేసి అర్థ సెంచరీతో రాణించారు. అజాజ్ పటేల్ 6 వికెట్లు తీసి లంక ఇన్నింగ్స్‌ను దెబ్బ కొట్టాడు. విలియమ్ ఓరూర్కీ 3 వికెట్లు, సాంట్నర్ ఒక వికెట్ పడగొట్టారు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ లాథమ్ 70 పరుగులు, కేన్ విలియమ్సన్ 55 పరుగులు, డారిల్ మిచెల్ 57 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. ఫలితంగా ఆ జట్టు 340 పరుగులకు ఆలౌట్ అయింది.. గ్లెన్ ఫిలిప్స్ 49 పరుగులతో నాటౌట్‌గా, రచిన్ రవీంద్ర 39 పరుగులు, టామ్ బ్లండెల్ 25 పరులుగు చేసి ఓ మోస్తరు స్కోర్లు చేశారు. లంక బౌలర్లలో జయసూర్య 4 వికెట్లు, రమేశ్ మెండిస్ 3 వికెట్లు, దనంజయ 2 వికెట్లు పడగొట్టారు. కాగా ఈ మ్యాచ్ తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కమిందు మెండిస్ 114 పరుగలతో సెంచరీ, కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్థ సెంచరీ చేసి లంకకు గౌరవ ప్రదమైన స్కోర్ అందించారు.

## పరువు నిలుపుకొన్న దక్షిణాఫ్రికా

### అఫ్గాన్‌పై 7 వికెట్ల తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆఫ్ఘనిస్థాన్ చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి ఎట్టకేలకు దక్షిణాఫ్రికా తప్పించుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-2 తేడాతో కోల్పోయింది. షార్జా వేదికగా జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. తద్వారా ఆఫ్ఘన్ల చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి తప్పించుకుని పరువు నిలుపుకొంది. రెండో వన్డేలో సెంచరీ హీరో ఈ మ్యాచ్‌లో కూడా రాణించినప్పటికీ, అఫ్గాన్‌కు పరాజయం తప్పలేదు. తొలుత బౌలర్లు, ఆ తర్వాత మార్క్రమ్ నిలకడగా ఆడి దక్షిణాఫ్రికాకు ఎట్టకేలకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 34 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయింది. రహ్మనుల్లా గుర్బాజ్ మరో మంచి ఇన్నింగ్స్‌తో 89 పరుగులు చేసి ఆఫ్ఘనిస్థాన్‌కు చెప్పుకోదగ్గ స్కోరు అదించాడు. గురార్బజ్ మినహా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఏ ఒక్కరూ రాణించ లేదు. అల్లా ఘజన్‌ఫర్ 31 పరుగులు, షాహిది 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడి, నకాబా పీటర్, ఫ్లెహుక్వాయో తలో 3 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 33 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.



## పోలిష్ ఇంటర్నేషనల్ టైటిల్ సాధించిన అన్మోల్ ఖర్బ్

**న్యూఢిల్లీ:** భారత్ బ్యాడ్మింటన్ యువ సంచలన అమ్మాయి అన్మోల్ ఖర్బ్ మరోసారి సత్తా చాటింది. కొద్ది రోజుల క్రితమే బెల్జియం ఇంటర్నేషనల్‌ను గెలుచుకున్న ఈ 17 ఏండ్ల అమ్మాయి తాజాగా నేడు పోలండ్‌లోని లుబ్లిన్ వేదికగా ముగిన పోలిష్ ఇంటర్నేషనల్-2024 మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో అన్మోల్ 21-12, 21-8తో స్విట్జర్లాండ్‌కు చెందిన మిలెనాను ఓడించి వరుసగా రెండో టైటిల్‌ను నెగ్గింది.

## ఇంగ్లండ్‌పై ఆసిస్ హిస్టారికల్ విక్టరీ

### వన్డేల్లో వరుసగా 14వ విజయం



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. లీడ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 44.3 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేజింగ్‌లో ఇంగ్లండ్ జట్టు 40.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఫిల్ సాల్ట్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. తొలుత ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్‌కు 46 పరుగులు జోడించారు. హెడ్ 29 పరుగులు చేసి ఔటైన తర్వాత మంచి ఫామ్‌లో ఉన్న కెప్టెన్ మిచెల్ మార్ష్ బ్యాటింగ్‌కు దిగాడు. 59 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. కాగా స్టీవ్ స్మిత్ 4 పరుగులు, మార్నస్ లాబుషాగ్నే 19 పరులతో నిరాశపరిచారు. ఒకానొక సమయంలో 155 పరుగుల స్కోరు వద్ద కంగారూ జట్టులోని ఐదుగురు కీలక బ్యాట్స్‌మెన్లు పెవిలియన్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో అతని బ్యాట్ నుండి 8 ఫోర్లు, 3 సిక్సర్లు వచ్చిన తదుపరి ఓలీ స్టోన్ చేతిలో ఔటయ్యాడు. ఇక ఆరోన్ హార్డీ 23 పరుగులు అందించాడు. పూర్తి ఓవర్లు ఆడడంలో ఆస్ట్రేలియా విఫలమై 44.4 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్‌అయింది. ఇంగ్లండ్ తరపున బ్రేడన్ క్రాస్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. రిప్లై ఇన్నింగ్స్‌లో ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్స్ పేలవ ప్రదర్శన కనపరిచారు. ఆతిథ్య జట్టులోని ఏ బ్యాట్స్‌మెన్ కూడా 50 పరుగుల మార్క్‌ను దాటలేకపోయాడు. ఇంగ్లండ్ జట్టు ఆరంభంలోనే దారుణంగా విఫలమైంది. ఫిల్ సాల్ట్ 12 పరుగులు, బెన్ డకెట్ 32 పరుగులు, హ్యారీ బ్రూక్ 4 పరుగులతో చెత్త ప్రదర్శన చేయగా, విల్ జాక్సెన్, లియామ్ లివింగ్‌స్టోన్‌లు అసలు ఒక్క పరుగు కూడా చేయకుండా వెనుదిరగడంతో స్కోరు 65 వద్ద పెవిలియన్‌కు చేరుకున్నారు. ఇక్కడి నుండే ఆస్ట్రేలియా విజయం దాదాపు ఖాయమైంది. ఇంగ్లండ్ తరపున వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ జేవీ స్మిత్ 49 అత్యధిక పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ బౌలింగ్ ధాటికి ఇంగ్లండ్ జట్టు మొత్తం 40.2 ఓవర్లలో 202 పరుగులకే కుప్పకూలడంతో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో సులువుగా గెలిచింది. స్టార్క్ 3 వికెట్లు తీయడంలో సఫలమయ్యాడు. కాగా వన్డేల్లో అక్టోబరు, 2023 నుండి ఇప్పటి వరకూ ఆస్ట్రేలియాకు ఇది వరుసగా 14వ విజయం కావడం గమనార్హం. వన్డే క్రికెట్‌న చరిత్రలో వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో గెలిచిన ఆస్ట్రేలియా రెండో స్థానానికి చేరుకుంది.

## నిమిషాల్లోనే మన్బా ఫైనాన్స్ సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 23:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ మన్బా ఫైనాన్స్ ఐపిఒ క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సోమవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపిఒలో భాగంగా రూ.151 కోట్లు సమీకరించేందుకు 1.26 కోట్ల షేర్లను కంపెనీ విక్రయానికి ఉంచింది. ధరల శ్రేణిని రూ.114-120గా నిర్ణయించింది. కనీసం 125 ఈక్విటీ షేర్లకు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా వచ్చిన మొత్తాలను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలకు వినియోగించనుంది. మన్బా ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. రిటైల్ పోర్షన్ కూడా క్షణాల్లో పూర్తయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ఎన్ఐఐ కోటా 20 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 13.41 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది.




క్యూఐబీ కోటా 1.16 రెట్లు బిడ్లు అందుకుంది. 25వ తేదీ వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. మన్బా సహా ఈ వారం మొత్తం 11 సంస్థలు ఐపిఒకు రానుండగా, 14 సంస్థలు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కానున్నాయి. ఐపిఒకు వస్తున్న వాటిలో రెండు మెయిన్ బోర్డు, మిగిలినవి ఎస్ఎంఇ సెగ్మెంట్‌కు చెందినవి ఉన్నాయి.

## పెట్టుబడులకు కేంద్రంగా భారత్: పీయూష్ గోయల్

**ముంబై, సెప్టెంబర్ 23:** వికసిత భారత్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తూ ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను ఏర్పరచుకుంటోంది. ఈ తరుణంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సిడ్నీలో పారిశ్రామిక ప్రముఖులు అండ్ ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఇందులో భారత్, ఆస్ట్రేలియా మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాలను గురించి ప్రస్తావించారు. భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్య ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, ఇరు పక్షాల మధ్య సహకారం, భవిష్యత్ అవకాశాల గురించి చర్చించడం ఆనందంగా ఉందని గోయల్ అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధలను బలోపేతం చేయడానికి కొత్త మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. గోయల్ తన పర్యటనలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని ప్రముఖ డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సిఇఒ 'రాబిన్ ఖుదా'తో కూడా



సమావేశమ య్యారు. ఈ సమావేశంలో ఇండియాలో డిజిటలైజేషన్ వృద్ధి గురించి మాత్రమే కాకుండా భారత్-ఆస్ట్రేలియా మధ్య డేటా మౌలిక సదుపాయాల రంగంఒ సహకారం కోసం గణనీయమైన సంభావ్యత గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. భారత్ డిజిటలైజేషన్‌లో వేగంగా పురోగమిస్తోంది. కాబట్టి డేటా సెంటర్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, టెక్నాలజీతో నడిచే మౌలిక సదుపాయాల వంటి వాటి పెట్టుబడులకు దేశం కేంద్రంగా మారింది. ఇండియా గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మారాలంటే, టెక్ రంగంలో జాయింట్ వెంచర్లు, భాగస్వామ్యాల సంభావ్యత చాలా అవసరమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.




## ప్రియారిటీ రంగాలకు బ్యాంకులు రుణాలివ్వాలి: ఆర్థికవేత్తలు

**ముంబై, సెప్టెంబరు 23:** దేశీయంగా బ్యాంకులు అవసరమైన, ప్రయారిటీ రంగాలకు రుణాలు ఇవ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకి చెందిన ఆర్థికవేత్తలు సూచించారు. దీనివల్ల బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడేందుకు సహాయపడుతుందని స్పష్టం చేశారు. 2006, మార్చి నుంచి 2023 మార్చి మధ్య బ్యాంకుల డేటాను అధ్యయనం చేసిన తర్వాత ఈ విషయం స్పష్టమైందని, ముఖ్యంగా స్థూల నిరర్థక ఆస్తుల (ఎన్‌పిఎ) ఆధారంగానే బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా ఉందని ఆర్థిక వేత్తలు వివరించారు. బ్యాంకుల మొత్తంరుణ పోర్ట్ ఫోలియోలో ప్రయారిటీ రంగాల రుణ వాటా ఆస్తుల నాణ్యతపై ఆధారపడి ఉంటుందని గుర్తించినట్లు ఆర్‌బిఐఆర్థిక, విధాన పరిశోధనా విభాగానికి చెందిన శాంభవి ధింగ్రా, అర్పితా అగర్వాల్, స్నేహాల్ హెర్వాడ్కర్ ముగ్గురూ ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చారిత్రాత్మకంగా ప్రాధాన్యేతర రంగాల కంటే ప్రాధాన్యత రంగాలు ఎక్కువ ఎన్‌పిఎలను కలిగి ఉన్నాయి. అయితే 2015 తర్వాత అసెట్ క్వాలిటీ రివ్యూ తర్వాత ట్రెండ్ రివర్స్ అయ్యిందని అధ్యయనం స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా కొనసాగేందుకు ప్రాధాన్యత రంగాలకు రుణాలివ్వడం ముఖ్యమని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

## 16వ సారి డిఫెన్స్ స్టాక్ డివిడెండ్..

**ముంబై, సెప్టెంబర్ 23:** స్టాక్‌మార్కెట్లో దిర్ఘకాలిక ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ డివిడెండ్‌ఆఫర్ చేసే కంపెనీల కోసం వెతుకుతూ ఉంటాయి. క్రమం తప్పకుండా రాబడులు అందించే కంపెనీలకు మార్కెట్లలో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంటుంది. అలాగే ఇటీవలి కాలంలో డిఫెన్స్ కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్న వేళ ఒక కంపెనీ మాత్రం మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించిన డిఫెన్స్ కంపెనీల్లో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒకటిగా దూసుకుపోతోంది. కంపెనీ తన



పెట్టుబడిదారులకు డివిడెంట్ అందించడంలో పెద్ద రికార్డును కలిగి ఉంది. అయితే ఇప్పుడు కూడా కంపెనీఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వబోతోందని ప్రకటించడంతో చాలామంది పెట్టుబడిదారులు తమదృష్టిసారిస్తున్నారు. ఈక్రమంలో కంపెనీ దాదాపు 16వ సారి తన ఇన్వెస్టర్లకు డివిడెండ్ అందిస్తోంది. ఈ క్రమంలో ఒక్కో షేరుపై రూ.2.25 డివిడెండ్ ఇవ్వబోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు అందించిన సమావేశంలో వెల్లడించింది.

## ఉల్లి బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం ఓకే..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే సేకరించి ముంద స్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను హోల్‌సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. ఢిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లోక బఫర్ స్టాక్‌ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం పేర్కొ న్నారు. దేశవ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్‌గా విక్రయించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పా రు. ఇటీవల ఎగుమతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో ఉల్లి ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్ విడుదలకు నిర్ణయించాం. దీంతో పాటు ఖరీఫ్‌లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో ఉల్లి ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఉల్లి ఎగుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ కేంద్రం పది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను తొల గించింది. దేశీయంగా ఉల్లి రైతులకు మెరుగైన ధర దక్కా లన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ముడి పామాయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని పెంచింది. ఈ క్రమంలోనే



దేశీయంగా ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో రూ.55 పలుకుతోంది. ముంబైలో రూ.58, చెన్నైలో రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉల్లిపై ఆంక్షలు ఎత్తివేసినప్పటి నుంచి ఎన్‌సిసిఎఫ్, నాఫెడ్ ద్వారా ఢిల్లీ సహా ఇతర రాష్ట్ర రాజధానుల్లో రూ.35కే కిలో చొప్పున మొబైల్ వ్యాన్ల ద్వారా కేజీ ఉల్లిని కేంద్రం విక్రయిస్తోంది. జాతీయ సగటు కంటే ఉల్లి ధర ఎక్కువగా ఉన్న నగరాల్లో రాయితీ ఉల్లి విక్రయాలు చేపట్టనున్నట్లు చెప్పారు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. గరిష్టాల వద్ద సూచీలకు కాస్త అమ్మకాల ఒత్తిడి ఎదురైనప్పటికీ, రికార్డు గరిష్టాల వద్ద ముగియడం విశేషం. సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 339.19 పాయింట్ల లాభంతో 84,883.50 పాయింట్ల




వద్ద నిలిచింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,939 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.55గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.62 డాలర్లు, బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. 4జి-5జి నెట్‌వర్క్ పరికరాల కోసం నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ కంపెనీలకు రూ.30వేల కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇచ్చిన నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు సోమవారం రాణించాయి.ఇంట్రాడేలో 14శాతం మేర లాభపడ్డ షేరు చివరికి 3.72 శాతం పెరిగి 10.86 రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.